

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం

fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

20-12-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 322 పేజీలు: 12 వెల: 6.50


రెండు బస్సు ప్రమాదాల్లో 53 మంది మృతి 5లో

అమెరికాకు మళ్లీ షట్‌డౌన్ గండం

## సోషల్ మీడియాలో మహిళలను వేధిస్తే ఐదేళ్లు జైలు

**విజయవాడ డిసెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజిక మాధ్యమాల్లో మహిళలను వేధించి బెదిరించేవారికి భారతీయ న్యాయ సంహిత 2023 కింద ఐదేళ్ల వరకు జైలు శిక్ష జరిమానా విధించ డానికి వీలుందని కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీశాఖ సహాయమంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. ఈ అంశంపై లోక్‌సభలో ఏలూరు టిడిపి ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. మహిళలపై నేరాలకు పాల్పడేవారికి భారతీయ న్యాయ సంహిత చట్టం కింద విధించే శిక్షతో పాటు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ -2000 కింద అదనంగా శిక్ష విధించడానికి వీలుందని తెలిపారు. మహిళలు శారీరక గోప్యతను ఉల్లంఘించినప్పుడు అసభ్య లైంగిక సంబంధ విషయాలను ఎలక్ట్రానిక్ పద్ధతిలో ప్రసారం చేసినప్పుడు శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. సామాజిక మాధ్య >>2



## రాజ్యసభ ఛైర్మన్‌పై అభిశంసన డిస్మిస్

### ఆ నోటీసు దుస్సాహసం, పార్లమెంటు ప్రతిష్టకే అవమానకరం: వైస్ ఛైర్మన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ థన్‌ఖడ్‌ను తొలగించాలంటూ రాజ్య సభలో విపక్షం ఇచ్చిన నోటీసును ఉపసభాపతి హరివంశ్ గురువారం డిస్మిస్‌చేసారు. ఇది ఎంత మాత్రం సరికాదని, తీవ్రస్థాయిలో తప్పుపట్టదగిన దని, ఒక విద్వేషపూరిత ధోరణిలో వచ్చిందని, రాజ్య సభ ఛైర్మన్‌ప్రతిష్టను దిగజార్చేదిగా ఉందని వ్యాఖ్యానించినట్లు రాజ్యసభ వర్గాలు వెల్లడిం >>2



# ఇక వేగంగా అమరావతి

### తొలుత రూ. 24,276 కోట్ల పనులకు పాలనా అనుమతులు

### సిఆర్‌డిఎ 42, 43 సమావేశాల్లో నిర్ణయాలకు ఆమోదం

### కేబినెట్ భేటీలో 21 కీలక అంశాలకు గ్రీన్ సిగ్నల్

### ప్రజలకిచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేస్తామన్న సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 19, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో 21 అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి నిర్మాణానికి సంబం ధించి సీఆర్డీఏ 42, 43 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయా లకు ఆమోదముద్ర వేసింది. అమరావతిలో 24 వేల 276 కోట్లు విలువైన పనులకు పాలనపరమైన అనుమతులిచ్చింది. రాజధాని నిర్మాణానికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రుణం, రీనీజూ ఆర్థిక సంస్థ ద్వారా 5 వేల కోట్ల రుణం పొందడానికి ఆమోదం తెలిపింది. గతప్రభుత్వం చాతగానితనం, అనుభవ రాహిత్యం మూలంగా రాష్ట్రం ఏవిధంగా నష్టపోయిందో ఈ జలజీవన్ మిషన్ పనులు ఒక ఉదాహరణకేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.26,824 కోట్ల విలువైన 77,917 పనులను రాష్ట్రానికి మంజూరుచేసింది. ఈపథకంక్రింద కొన్ని రాష్ట్రాలు రూ. లక్ష నుండి రూ.1.50 కోట్ల ను తీసుకున్నాయి మన కంటే చిన్న రాష్ట్ర మైన కేరళా రాష్ట్రం రూ.70 వేల కోట్ల వరకు తీసుకోవడం జరిగింది. మరి మన రాష్ట్ర ప్రభుత్వం రూ.26 వేల కోట్లుకు మాత్రమే ప్రతిపాదనలు పంపిస్తే, రూ.26,824 కోట్లను కేంద్రం కేటాయించగా, అందులో కూడా రూ.4,000 కోట్లను మాత్రమే మన ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.

ఇప్పటి వరకూ కూడా పనులు ప్రారంభించని 25 శాతం కంటే తక్కువైన పనులు రూ.11,400.80 కోట్ల విలువైన 44,195 పనుల ఉన్నాయి వాటి టెండర్లను రద్దు చేసి మళ్లీ నూతనంగా టెండర్లను పిలుచేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అదే విధంగా 33,717 ప్రాజక్టులు వివిధ దశల్లో ఉన్నాయి, వాటన్నింటినీ నిర్థిష్ట సమయంలో మంజూరు చేయడానికి అనుమతి మంజూరు చేయడం జరి గింది. వీటిలో ముఖ్యంగా మూడు ప్రాజెక్టులు పులివెందుల, ద్రోణాచలం మరియు ఉద్దానంలో తీవ్ర నీటి ఎద్దడి ఉన్న నేపథ్యంలో ఈ మూడు ప్రాజెక్టులను కొనసాగించి, పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. అస్తవ్యస్తంగా ప్లాన్ చేయబడ్డ జలజీవన్ పనులను అన్నింటినీ కూడా పున: సమీక్షించి అక్కడి ప్రజల అవసరాల కోసం, సస్టైనబుల్ నీటి వనరుల ఆధారంగా ఈ ప్రాజక్టులను అన్నింటినీ రీడిజైన్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం ఎంతో బాధ్యత రహితంగా సస్టైనబుల్ నీటి వనరుల ఆధా రంగా ఈ ప్రాజక్టులను డిజైన్ చేయకుండా బోర్ల ద్వారా ఈ ప్రాజక్టులను రూపొందించేందుకు చర్యలు చేప ట్టడంజరిగింది. ఇది గతప్రభుత్వం యొక్క బాధ్యతా >>2





గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంటు వద్ద కాంగ్రెస్ నేతలు ఆందోళన చేస్తున్న దృశ్యాలు

## పార్లమెంటు వద్ద బాహాబాహీ

### ఘర్షణలకు దిగిన కాంగ్రెస్, బిజెపి ఎంపీలు

### అంబేద్కర్‌ను అవమానించారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు

### ఇద్దరు ఎంపిలకు గాయాలు, ఆస్పత్రికి తరలింపు

### తనను తోసేస్తే గాయాలయ్యాయని స్పీకర్‌కు బిజెపి నాయకులపై ఫిర్యాదు చేసిన ఖర్గే

### రాహుల్ వల్ల తమ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముఖేష్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారని బిజెపి ఫిర్యాదు

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంట్‌సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించారని విపక్ష ఇండియాకూటమి సభ్యులు పెద్ద ఎత్తున నిరసనకు దిగడంతోప్రతిగా కాంగ్రెస్ అంబేద్కర్‌ను అవమానించిందంటూ బిజెపి ఎంపిలు పోటాపోటీ నిరసనలకు దిగడంతో ఉద్రిక్తంగా మారింది. ఈ నిరసనల్లో బిజెపి ఎంపి ప్రతాప్‌సారంగి తలకు గాయం కావడంతో రాహుల్ గాంధీయే ఆయన్ను తోసివేసారని ఎంపిలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. రాహుల్‌ను కుట్రపూరితంగా ఇరికిస్తున్నారంటూ విపక్ష ఎంపిలు మరింత దూకుడు ప్రదర్శించారు. తనను కూడా తోసివేసారని తన కాలికి గాయం అయిందని దీనిపై చర్యలు తీసుకోవాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదులుచేస్తామన్నారు. రాహుల్‌గాంధీ తోసివేయడంవల్లనే ఇద్దరు బిజెపి ఎంపిలుప్రతాప్ సారంగి, ముకేష్ రాజ్‌పుత్‌లు తీవ్రంగా గాయపడ్డారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఆరోపించారు. ఏచట్టం కింద ఆయనకు మా ఎంపిలపై దాడిచేసే అధికారం ఉందని రాహుల్‌పై కిరెన్ రిజిజు ఎగతాళి ప్రశ్నలువేసారు. ఎంపిలను కొట్టేందుకు మీరు ఏమైనా కరాటే, కుంగ్‌ఫూలు నేర్చుకున్నారా అని ఎద్దేవాచేసారు. పార్లమెంటు అనేది ప్రజాస్వామ్య దేవాలయమని రెజ్లింగ్‌రింగ్ కాదని మాపార్టీ ఇద్దరు సహచరు లను తీవ్రంగా గాయపరిచారని, వారిని ఆసుపత్రికి తరలించామన్నారు. >>2

### చలానాలు కట్టని వాహనాలను

## సీజ్ చేయాలి

### హెల్మెట్‌ను తప్పనిసరి చేయండి: హైకోర్టు



**విజయవాడ డిసెంబరు 19 ప్రభాత వార్త ప్రతినిధి:** మోటాకె వాహన చట్ట నిబంధనల ఉల్లంఘిస్తే పోలీసులు కఠినంగా వ్యవహరిస్తా రన్న సందేశాన్ని ప్రజలకు పంపా ల్సిన అవసరముందని హైకోర్టు స్పష్టం చేసింది. రహదారులపై ముమ్మర తనిఖీలు చేసి, నిబంధనలు పాటించని వారికి అక్కడికక్కడే జరిమానాలు విధించాలని అప్పుడే వాహనదారుల్లో భయం ఉంటుందని వ్యాఖ్యానించింది. పోలీసులు రోడ్డుపై ఉంటే నేరం చేయడానికి సిద్ధపడ్డ వారు కూడా వెనక్కితగ్గడమో, వాయిదా వేయడమో చేస్తారని పేర్కొంది. మోటారు వాహన చట్టనిబంధనలను అమలు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగి భారీగా మరణాలు సంభవిస్తున్నాయంటూ న్యాయవాది తాండవ యోగేశ్ గతంలో హైకోర్టులో పిల్ వేశారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ జస్టిస్ చీమలపాటి రవితో కూడిన దర్మాసనం ట్రాఫిక్ ఐజీని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిం చింది. బుధవారం జరిగిన విచారణకు డిజిపి కార్యలయం నుంచి ఐజీ ఆకే రవికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మాసనం, పోలీసులు క్రియాశీల కంగా వ్యవహరించాలని గుర్తుచేస్తూ పలు విషయాలు ప్రస్తావించింది. పోలీసులు సిసి కెమెరాలపై ఆధారపడి చలానాలు వేసే విధానాన్ని తగ్గించా లని హైకోర్టు సూచించింది. జరిమానా సొమ్మును 90 రోజుల్లో చెల్లించకుంటే వాహనాన్ని జప్తు చేయొచ్చన్న నిబంధనను ఎందుకు >>2

# పోరుకు సిద్ధం కండి



### 27న కరెంటు చార్జీల పెంపుపై నిరసనలు

### జనవరి 2న ఫీజు రీయింబర్స్‌మెంటుపై ఆందోళన

### అనంతపురం జిల్లా నేతల సమావేశంలో మాజీ సిఎం జగన్

**అనంతపురం, డిసెంబరు19 ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై కేవలం ఆరు నెలలకే మనం పోరాటం చేయాల్సి వస్తోంది. నేను కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఆందోళనలకు సిద్ధం కావాలని ఈ నెల 27వ తేదిన పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించాలని, రాష్ట్రంలో నియోజకవర్గ స్థాయిలో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని పెరిగిన విద్యుత్ బిల్లులను చూపిస్తూ వాటిని కాల్చి వేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మళ్లీ జనవరిన 2వ తేదిన ఫీజ్ రీయెంబర్స్‌మెంట్, వసతి దీవెన మీద నిరసన కార్యక్రమాలు ప్లాన్ చేస్తున్నట్లు వైసీపీ నేతలకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నేతలతో తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం వైఎస్ జగన్‌బేటి అయ్యారు. ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి వైఎస్.జగన్ మాట్లాడుతూ.. ఆంధ్రలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోం దని, కుంభకోణాల మీద కుంభ కోణాలు జరుగుతున్నా యని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా చంద్రముఖిగా మారిపోయారని ఆయన ధ్వజమెత్తారు. ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా ఇలా మాఫియాలు చేస్తున్నారని, ఇలాంటి సమయంలో మనం గొంతు విప్పా లని వైసీపీ పార్టీ నేతలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. నాయకులుగా ఎదగడానికి ఇదొక అవకాశం అని ఆరు నెలలు తిరక్కముందే చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకం వచ్చిందని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును రైతులకు ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని, వైసీపీ ప్రభుత్వంలో చేసిన మేలును జనం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు :**

ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కష్టాలు, నష్టాలు ఉంటాయని కేసులు కూడా పెడతారని, జైల్లో కూడా పెడతారని, ప్రతి కష్టానికి ఫలితం ఉంటుందని, చీకటి తర్వాత వ ఎలుగు ఉ ంటుందని, ఎవరికి ఏ కష్టం వచ్చినా నా వైపు చూడండని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైసీపీ నేతలకు విజ్ఞప్తి చేశారు. 14 నెలలు నన్ను జైలులో పెట్టారు. నా భార్య బెయిల్ ఫిటీషన్ కనీసం 20 సార్లు పెట్టి ఉంటుంది. కింద >>2

## బలపడిన అల్ప పీడనం

### 3 రోజులు వర్షాలే..

**విజయవాడ డిసెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతలో ఏర్పడిన కోస్తా తీరం పైపు దూసుకొస్తోంది. ఇది బుధవారం తీవ్ర అల్పపీడ నంగా రూపాంతరం చెందింది. రానున్న 24 గంటల్లో తమిళనాడు, ఏపీ తీరంవైపు వెళ్లే అవ కాశం ఉంది. దీని ప్రభావంతో ఎపి, తమిళనాడు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 3 రోజుల్లో కోస్తా జిల్లాలకు భారీనుంచి అతి భారీ వర్ష సూచన ఉన్నట్లు ఐఎండీ పేర్కొంది.

తీరం వెంబడి 30-35 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. డిసెంబర్ 19 న శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామ రాజు, విశాఖపట్నం జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో భారీ నుండి అతిభారీ వర్షాలకు కురిసే అవకాశం ఉంది. తూర్పుగోదావరి పశ్చిమ గోదావరి ఏలూరు, కృష్ణా జిల్ల ఎన్టీఆర్, గుంటూరు బాపట్ల ప్రకాశం నెల్లూరు, అన్నమయ్య చిత్తూరు తిరుపతి జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

### ఇమాంలు, మోజన్లకు

## గౌరవ వేతనం కొనసాగింపు

### -రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఫరూక్

**అమరావతి డిసెంబరు 19.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని రూ. 5000 ఆదాయం లేని మస్జీద్‌ల ఇమాములు, మోజన్‌లకు గౌరవ వేతనాన్ని కొనసా గిస్తూ జీవో నెంబర్. 131 ను గురువారం జారీ చేసిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఇమామ్‌ల గౌరవ వేతనాన్ని రూ. 10000, మోజన్ల గౌరవ వేతనాన్ని రూ. 5000 ప్రకారం కొనసాగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. రాష్ట్రంలోని 5 వేల మస్జీద్ లకు ప్రభుత్వం కల్పించే గౌరవ వేతనం కొనసాగింపు అందు తుందని మంత్రి తెలిపారు. గౌరవ వేతనం కొనసాగింపు ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వర్తిస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 5000 ఆదాయం లేని మస్జిద్‌ల ఇమాములు మోజన్‌లకు గౌరవవేతనం కొనసాగించడానికి సంవత్సరానికి రూ.90కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతతో ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమంకు అడుగడుగునా విఘాతం కల్పించి, మైనారిటీ సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. వక్ఫ్ బోర్డు ఏర్పాటులోకూడా గత ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలతో ఏర్పడిన గందరగోళాన్ని, పరిపాలన శూన్యతపై >>2

# తిరుమల విజన్-2047

- మౌలిక సదుపాయాల కల్పన, వారసత్వ పరిరక్షణకు కృషి
- ప్రణాళికాబద్ధ అభివృద్ధిపై దృష్టి

**తిరుమల, డిసెంబరు 19ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతి గాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను 'మోడల్‌టౌన్'గా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వ పరిరక్షణపై దృష్టి సారించేం దుకు 'తిరుమల విజన్ -2047' టిటిడి అమలుచేయనుంది. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రఖ్యాత ఏజెన్సీలను ఆహ్వా నిస్తూ ప్రతిపాదనల కోసం ఆర్ఎఫ్‌పిని విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్‌లో 'స్వర్ణాంధ్ర విజన్-2047'కి అనుగుణంగా పుణ్యక్షేత్రం తిరుమలను అన్ని విధాలా మరింత ఆధ్యాత్మికత ఉట్టిపడేలా తీర్చి దిద్దేందుకు వ్యూహాత్మక ప్రణాళికలు అమలు చేయనున్నారు. రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవుని దర్శనం కోసం వచ్చే భక్తులకు కొండపై గోవిందనామ స్మరణ తప్ప మరొకటి వినిపించకూడదని ఆదేశాలిచ్చారు. అంతేగాక రాజకీయనాయకులకు ప్రత్యేక ప్రోటోకాల్, హంగు ఆర్భాటం ఉండకూడదని, తిరుమలలో రాజకీయ వ్యాఖ్యలు చేయరాదని ఇప్పటికే స్పష్టంగా తెలిపారు. తిరుమల అభివృద్ధిలో సాంప్రదాయాన్ని, ఆధునికతతో సమతుల్యం చేసుకోవాల్సిన అవసరాన్ని చంద్రబాబు తెలియ జేశారు. ఇదే లక్ష్యాలను అమలుచేయడానికి గతనెలలో కొలువైన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు ఆధ్వర్యంలోని పాలకమండలి తిరుమలలో జరిగిన సమావేశంలో ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి, పర్యావరణ నిర్వహణ, వారసత్వపరిరక్షణకు టిటిడి ధర్మకర్తలమండలి తీర్మానించిన విషయం తెలిసిందే.



**విజన్‌డాక్యుమెంట్ -2047 లక్ష్యాలు :**

ఆధునిక పట్టణప్రణాళిక నిబంధనలను అనుసరించి తిరుమల పవిత్రతను పెంపొం దించేందుకు శాశ్వతమైన వ్యూహాలను అమలుచేయడం, ఉత్తమమైన ప్రణాళికలు, వారసత్వ పరిరక్షణ, పర్యావరణ బాధ్య తలకు ప్రాధాన్యత నివ్వడం, ప్రపంచ వ్యాప్తంగా తిరుమలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దేందుకు టిటిడి ప్రయత్నిస్తోంది.

**ప్రణాళిక లక్ష్యాలు:**

తిరుమల విజన్ -2047 ప్రణాళిక లక్ష్యాలను మోడల్ టౌన్‌తో మిళితం చేసి ఒక బృహత్తరమైనభవిష్య ప్రణాళికలను రూపొం దించడం,తిరుమలలో రాబోవు తరాల్లో మరింత ఆధ్యాత్మిక, సాంస్కృతిక పవిత్రతను కాపాడటమే ప్రణాళిక లక్ష్యంగా నిర్దేశించారు.

**సలహాదారుల నుండి ప్రతిపాదనలకు ఆహ్వానం:**

తిరుమల విజన్ 2047 లక్ష్యాలను చేరుకునేందుకు >>2



### టిడిపి తలుపులు తెరిస్తే

## వైఎస్సార్సీ ఖాళీ

### చంద్రబాబు, లోకేష్‌తో టచ్‌లో ఉన్న పలువురు ఎమ్మెల్యేలు

### క్రీడా యాప్‌ను ఆవిష్కరించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టిడిపి తలుపులు తెరిస్తే వైసీపీ ఎమ్మెల్యేలందరూ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. త్వరలోనే వైసీపీ ఖాళీ కావడం ఖాయమన్నారు. ఆ పార్టీలో కొనసాగితే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోవడం తప్పదని ఎమ్మెల్యేలు ఈ నిర్ణయానికి వచ్చారని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలా మంది వైసీపీ ఎమ్మెల్యేలు సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఇంకా పలువురు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, పలువురు వైసీపీ కీలక నేతలు టిడిపిలో చేరనున్నా రని మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధిసాధ్యమని అన్నారు. అలాగే జమిలి ఎన్నికలకు ఎన్‌డిఎ కూటమి భయపడటం లేదన్నారు. ఒకవేళ ఎన్నికలు త్వరగా వచ్చినా వైసీపీనుంచి పోటీచేసే అభ్యర్థులే ఉండరని చురకలంటించారు. వైసీపీ అధినేత జగన్ బీఫాంలు ఇస్తామని బతిమాలినా కూడా ఎవరూ తీసుకోవడా నికి ముందుకు రారని మంత్రి మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పుకొచ్చారు.

అంతకు ముందు విజయవాడలో క్రీడ యాప్ ఆవిష్కరించిన మంత్రి సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటే ఈ రాష్ట్రంలో రాబోయే కాలంలో క్రీడాకారుల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా కార్యక్ర మాలు చేపడుతున్నాం. ఏ రాష్ట్రానికి లేని విధంగా మన ముఖ్యమంత్రి ఆలోచనతో ఎన్నో విషయా లను పొందుపరిచి రాబోయే తరానికి ఒక దిక్సూ చిగా ఉండే విధంగా క్రీడాపాలసీ తయారు చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రోత్సాహకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను వంటి అన్ని అంశాలు క్రీడా విధానంలో ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో జాతీయ స్థాయిలో క్రీడలను ఎలా ప్రోత్సహించాలి, >>2



పార్లమెంటువద్ద ఘర్షణల్లో గాయపడిన బిజెపి ఎంపి ప్రతాప్ చంద్ర సారంగిని ఢిల్లీలోని ఆసుపత్రిలో పరామర్శిస్తున్న ఎంపి అపరాజిత సారంగి

# అడవిపంది ఉచ్చులో చిక్కుకుని చిరుత మృతి

**గన్నవరం, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రైతులు తమ పంటలను రక్షించుకునేందుకు అడవి పందులకు ఏర్పాటు చేసిన ఉచ్చులోచిక్కుకుని చిరుత పులి మృతి చెందిన ఘటన కృష్ణాజిల్లాలో కలకలం సృష్టించింది. గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామశివారు మామిడి తోటలో రైతులు తోటచుట్టూ కంచెను నిర్మించారు. బుధవారంరాత్రి కంచెకు అడవిపందుల పట్టుకునే ఉచ్చులను ఏర్పాటు చేసారు. బుధవారం అర్ధరాత్రి ఈతుప్పలు చిక్కుకున్న చిరుతపులి ఉచ్చునుండి బయటపడేందుకు విశ్వప్రయత్నాలు చేసి చివరకు మృత్యువాత పడింది. గురువారం ఉదయం రైతులు పులి మృతిచెందిన విషయం గమనించి అటవీసిబ్బందికి పోలీసులకు సమాచారం అందించారు. రైతుల సమాచారం మేరకు జిల్లా అటవీశాఖ అధికారి సురేష్ సంఘటన స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. గన్నవరం ఎన్టీఆర్ పశువైద్యశాల ప్రొఫెసర్లు చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కళేబరాన్ని అక్కడే దహనం చేసారు. కాగా మృతి చెందిన చిరుత రెండున్నర సంవత్సరాల వయసు ఉంటుందని అధికారులు అంచనా వేసారు.

ఒక్క సారిగా చిరుతపులి మృతిచెందిన కనిపించటంతో స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గత రెండు నెలలుగా పులి కాలి ముద్రలు కనిపిస్తున్నప్పటికీ ఇంతవరకు ఎవరికి పులి మాత్రం కనపడలేదని స్థానికులు తెలిపారు. పులి ఎక్కడి నుండి వచ్చింది, ఎప్పుడు వచ్చింది, ఇంకా ఈప్రాంతంలో పులుల సంచారం ఉందా అనే విషయాలు పై అధికారులు దృష్టిసారించారు. ఈప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తగా అధికారులు హెచ్చరికలు జారీ చేసారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పులి మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అటవీశాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈప్రాంతంలో పులుల సంచారం లేదని ప్రజలు భయాందోళనలకు గురికావద్దని, అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమాత్రం అనుమానం ఉన్నా వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



మెట్లపల్లిలో ఉచ్చులో చిక్కుకుని మృతి చెందిన చిరుతపులి

# ఇక వేగంగా అమరావతి

>> రాహిత్యానికి ఇది నిదర్శనం గత ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసింది. అయితే ఈ కూటమి ప్రభుత్వం తెలుగు వారు అంతా గర్వపడే విధంగా రాష్ట్ర రాజధాని అయిన అమరావతిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పర్చాలనే నిర్ణయాన్ని తీసుకుంది. అందులో బాగంగా ఇప్పటికే ప్రపంచ బ్యాంకు, ఎడిబి ఋణాలు మంజూరు చేయడం జరిగింది. హడ్కో నుండి రూ.11,000 కోట్లు మరియు జర్మనీ ఫైనాన్సు కంపెనీ అయిన కేఫ్‌డబ్ల్యు నుండి రూ. 5,000 కోట్లు (మొత్తం రూ. 16,000 కోట్లు) అమరావతి రాజధాని నగర అభివృద్ధికి కావలసిన ఇతర నిధులను సమీకరించడానికి కమిషనర్, ఏపీసీఆర్డీఏ అనుమతివ్వాలని చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిధులతో ఐఎఎస్, గజిటెడ్, క్లాస్ ఫోర్ క్వాటర్ల నిర్మాణానికి మరియు వరద మిటిగేషన్ పనులకు, రహదారులు, మౌలిక వసతుల కల్పనకై 45 ఇంజనీరింగ్ పనులను రూ.33137.98 కోట్లతో చేపట్టడానికి ప్రభుత్వం సిఆర్డిఎకు అనుమతి మంజూరు చేయడం జరిగింది. ఎపి రియల్ ఎస్టేట్ అపిలేట్ ట్రిబ్యునల్‌కు 14 పోస్టుల మంజూరుకు చేసిన ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. గ్రామకంఠం భూముల సర్వే మరియు రికార్డింగ్ కోసం గత ప్రభుత్వం 6,688 గ్రామాల్లో రీసర్వే చేయిస్తే, దాదాపు 1.95 లక్షల గ్రీవెన్సులు ప్రభుత్వానికి అందాయి. అందులో 48,899 జాయింట్ ల్యాండ్ పార్సిల్ మ్యాపింగ్ స్లిట్టింగ్ కోసం అంటే సబ్ డివిజన్ చేసేందుకు అర్జీలు వచ్చాయి. వాటిని నిర్దిష్ట సమయంలో సబ్ డివిజన్ చేసేందుకు మరియు రూ.550/ ల ఫీజును కూడా చెల్లించ కుండా చేసేందుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. చిత్తూరు జిల్లా శాంతిపురం (మండలం) తమ్మిగానిపల్లె (గ్రామం)లో ఎల్‌పిఎం నెం. 436 కింద నూతన కృషి విజ్ఞాన కేంద్రాన్ని స్థాపించడానికి 50.21 ఎకరాల ప్రభుత్వ భూమిని రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయానికి జిఒఎంఎస్. నెం.571, తేదీ: 14.09.2012 ప్రకారం సాధారణ షరతులకు లోబడి, ఉచితంగా బదిలీ చేసే ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.కర్నూలు జిల్లా రూరల్ మండలం బి.తాండ్రపాడు గ్రామంలోని ఎల్పీఎం నెం.465 క్రింద ఉన్న 5 ఎకరాల భూమిని జీవో ఎంస్ నెం.571, రెవెన్యూ (అసైన్డ్.1) అనుసరించి మరియు బీఎస్వో 24 నిబంధనలను అనుసరించి మార్కెట్ ధర ఎకరానికి రూ.61,23,516 / ల చెల్లింపుపై ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఇఎస్ఐసి)కు బదలాయించేందుకు చేసిన ప్రతిపాదనలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.. విజయనగరం, ఏ.ఎస్.ఆర్, కాకినాడ, ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పలనాడు, ఎన్.టి.ఆర్. జిల్లాల్లో తే.30.08.2024 దీనికి తదుపరి వరద ముంపుకు గురైన ప్రాంతాల రైతులకు ఋణాలు రీషెడ్యూలు చేస్తూ రూ.50 వేల లోపు మంజూరు చేయబడిన ఋణాలపై ఇండియన్ స్టాంప్ చట్టం, 1899 సెక్షన్ 9(1)ప్రకారం స్టాంప్ డ్యూటీ చెల్లింపు మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 లోని సెక్షన్ 78 కింద యూజర్ చార్జీల మినహాయించడానికి మరియు ఋణాల రీషెడ్యూలుకు మరియు కొత్త రుణాల మంజూరు ఇప్పటికే ప్రభుత్వంచే జారిచేయబడిన ఉత్తరువులు జిఒఎంఎస్ నం. 235, రెవెన్యూ డిపార్ట్‌మెంట్, 22.10.2024 ని ర్యాటిఫై చేస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ ఉత్తరవులు తే.31-3-2025 దీ వరకు అమల్లో ఉండే విధంగా చేసిన ప్రతి పాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

**మంత్రులపై సిఎం చంద్రబాబు అసహనం**

కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా చర్చించిన సిఎం ప్రజల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కొనసాగించాలని సూచించారు. శాఖల్లో దస్త్రాలు పేరుకుపోవడం, మంత్రులు సక్రమంగా సాంకేతికత వినియోగించకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంత్రి వద్దకు వచ్చిన దస్త్రం ఎంత సేపు పెండింగ్‌లో ఉంటుందో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. ఇంచార్జ్ మంత్రులు కొందరు జిల్లాలకు వెళ్లకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అభిశంసన డిస్మిస్

>> చాయి. రాజ్యసభ సెక్రటరీ జనరల్ పిసి మోడీ సభలో ఉంచిన ఈ నోటీసుపై డిప్యూటి ఛైర్మన్ సంచలన వ్యాఖ్యలుచేసారు. ఈ పదవీచ్యుతి నోటీసు రాజ్యాంగబద్ధమైన సంస్థలను అప్రతిష్టపాలుచేయడంతోపాటు ప్రస్తుత ఉపరాష్ట్రపతి ప్రతిష్టను మంటగలిపే విధంగా ఉందని అన్నారు. కనీసం 60 మందికిపైగా విపక్ష సభ్యులు నోటీసుపై సంతకంచేసారు. ధన్‌ఖడ్‌ను వెంటనే ఆయన పదవినుంచి తొలగించాలంటూ ఈనెల 10వ తేదీ నోటీసు ఇచ్చారు. ఆయన కేవలం అధికారపక్షపాతిగా మాత్రమే వ్యవహరిస్తున్నారని అన్నారు. డిప్యూటీ ఛైర్మన్ ఈ నోటీసుపై స్పందిస్తూ కేవలం వ్యక్తిగతంగా ఛైర్మన్‌ను టార్గెట్‌చేసి ఈ నోటీసు ఇచ్చినట్లుగా ఉందని, పబ్లిసిటీకోసం ఇచ్చినట్లు మాత్రమే ఉందని చెపుతూ నోటీసును తిరస్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నోటీసు జారీ అనేది దుస్సాహసమని అర్థరహితమని అత్యంత ఉన్నతమైన రాజ్యాంగ సంస్థను, ఉపరాష్ట్రపతిని అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో అవమానించడమేనని హరివంశ్ అన్నారు. ఛైర్మన్ ఈ నోటీసుపై చర్చించే సమయంలో తనకుతానుగా వైదొలగి వైస్‌ఛైర్మన్ హరివంశ్‌కు బాధ్యతలు అప్పగించారు. దీనితో సుదీర్ఘ తర్జనబర్జనల అనంతరం పదవీచ్యుతి తీర్మానం నోటీసును తిరస్కరిస్తున్నట్లు హరివంశ్ ప్రకటించారు.

# టిడిపి తలుపులు తెరిస్తే వైఎస్సార్సీ ఖాళీ

>> అమరావతి కేంద్రంగా 2027లో ఒక అమరావతిలో జాతీయ క్రీడా పోటీలు జరిపించే విధంగా చర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు గారు చెప్తున్నారు. గత ప్రభుత్వంలో హయంలో ఈ రాష్ట్రంలో ఒక క్రీడా శాఖ అనేది లేకుండా పోయింది. ఎన్నో అవమానాలను క్రీడాకారులు, అసోసియేషన్ వారు ఎదుర్కొన్నారు.గత ప్రభుత్వం ద్వారా క్రీడ రంగంలో ఉన్న అందరికీ ఐదు సంవత్సరాలు కన్నీళ్లే మిగిలాయి.కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే క్రీడా పాలసీ క్రీడా యాప్ తీసుకొని రావడం జరిగింది. మహోన్నతమైన వ్యక్తి నాయకత్వంలో రాష్ట్రంలో క్రీడా శాఖపరంగా రాబోయే భావితరాలకు మంచి జరుగుతుందని ఉద్దేశంతోనే మేమందరం ముందుకెళ్తున్నాము.విద్య క్రీడా శాఖలు అనుసంధానంతో గ్రామీణ స్థాయిలో ఎలిమెంట్ పాఠశాల విద్యార్థులు మొదలు పై స్థాయిలో నేషనల్ గేమ్స్ ఆడే వాళ్లకు అందరికీ మంచి రోజులు ఉన్నాయి. టెక్నాలజీ పరంగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కుతోందన్నారు.

# గౌరవ వేతనం కొనసాగింపు

>> కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించి నియమ నిబంధనలకు అనుగుణంగా పటిష్టమైన వక్ఫ్ బోర్డు ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు, అన్యాక్రాంతమైన ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధమైన చర్యలను అమలు చేస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు. రాష్ట్రంలోని ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ప్రత్యేక కోర్టుల పనితీరుపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. గురువారం వెలగపూడి సచివాలయంలోని తన పేషీలో న్యాయశాఖ కార్యదర్శి జి ప్రతిభా దేవి, ముఖ్య అధికార బృందంతో మంత్రి కూలంకషంగా చర్చించారు.

# పార్లమెంటు వద్ద బాహాబాహీ

>> రాహుల్ వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ సంఘటనపై సారంగి, రాజ్‌పుత్‌లతో ప్రధానిమోడీ సంభాషించి వివరాలు తెలుసుకున్నారు. అయితే ఈసంఘటనపై రాహుల్ స్పందించారు. ఒక గ్రూపు బిజెపి ఎంపిలు తనను పార్లమెంటులోనికి వెళ్లకుండా చుట్టుముట్టారని, తనను బలవంతంగా వెనక్కి నెట్టివేసారని తనతోపాటు మా పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేపైనా ఇదేవిధంగా దాడిచేసారన్నారు. తాను లోపలికి వెళ్లేందుకు ప్రయత్నిస్తుంటే బిజెపి ఎంపిలు తనను అడ్డగించి తోసివేసారని అంతేకాకుండా తనను బెదిరించారని అన్నారు. అయితే వారు తోసివేసినంతమాత్రాన మేం వెనకడుగు వేయబోమని ఇది పార్లమెంటు అని మేం లోపలికి వెళ్లేందుకుఎంపిలుగా మాకు హక్కు ఉందన్నారు. గాయపడిన బిజెపి ఎంపి సారంగి మాట్లాడుతూ తనపై ఎవరో ఒకరు పడిపోవడంవల్ల కిందపడిపోయానని, తన తలకు గాయం అయిందని అన్నారు. అంతేకాకుండా రాహుల్‌గాంధీ ఈ వ్యక్తిని తనపైకి తోసారని అందువల్లనే తాను పడిపోయానని అన్నారు. తాను మెట్లవద్ద ఉన్న తరుణంలోనే రాహుల్ తనవైపునకు వచ్చి ఒకెంపిని తోసివేసారని అందువల్లనే తాను కిందపడిపోవడంవల్ల తలకు గాయంఅయిందని అన్నారు. ఆ తర్వాత సారంగిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. టిఎంసి, కాంగ్రెస్ పార్టీలు ఇందుకు సంబంధించి రాజ్యసభలో అమిత్‌షాపై సభాహక్కుల ఉల్లంఘన తీర్మానానికి నోటీసులుఇచ్చారు. అయితే తాను పదవినుంచి దిగిపోయేందుకు అమిత్‌షా తిరస్కరించారు. ఖర్గేజీ తన రాజీనామాను కోరుతున్నారని, ఆయనకు అదే సంతోషం అయితే తాను రాజీనామాచేస్తానని, తనరాజీనామాతో ఆయన సమస్యలు తీరిపోవని, ఆయన మరో 15 ఏళ్ల ప్రతిపక్షంలోనే కూర్చోవాల్సి వస్తుందని ఎగతాళి చేసారు. అయితే అమిత్‌షాను వెన్నంటి నిలిచారు. ప్రధాని ఆయన కేబినెట్ సభ్యులు సైతం అమిత్‌షాకు మద్దతు పలికారు. అంబేద్కర్‌ను అనాదిగా అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని మోడీ అన్నారు. దేశ ప్రజలు రాజ్యాంగ దేవాలయంలో జరుగుతున్న సంఘటనలన్నీ ప్రత్యక్షంగాచూస్తున్నారని వంశపారంపర్యంగా ఒకే పార్టీ ఎలా పాలించింది, అంబేద్కర్ ప్రాధాన్యతను తగ్గించాలని ఎన్ని కుట్రలుచేసింది ప్రజలందరికీ తెలిసిందేనని మోడీ తన ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు.

## ముంబయి నటి కేసులో పిఎస్ఆర్ ఆంజనేయులును
# ఎందుకు అరెస్టు చేయలేదు: హైకోర్టు

**విజయవాడ డిసెంబరు 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ముంబయి నటి కేసులో ఐపిఎస్ అధికారులు కాంతిరాణా, విశాల్ గున్నీ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇదే కేసులో ఏ2 గా ఉన్న సీతారామాంజనేయులను ఎందుకు అరెస్టు చేయలేదు? అందుకు కారణాలు ఏమిటని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. సీతారామాంజనేయులు ఇంకా ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు కదా అని వ్యాఖ్యానించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కుక్కల విద్యాసాగర్‌ను అరెస్టు చేశారు. మిగిలిన నిందితులు కాంతిరాణా, విశాల్‌గున్నీ, న్యాయవాది, ఏసీపీ, సీఐ ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్లపై విచారణ ముగిసే వరకు ఈ కేసులో అరెస్టు నుంచి వారికి హైకోర్టు రక్షణ కల్పించింది. అయితే ఏ 2గా ఉన్న సీతారామాంజేనుయులు మాత్రం ఇప్పటి వరకు ముందస్తుబెయిల్ పిటిషన్ దాఖలు చేయలేదు. ఈ నేపథ్యంలో అతన్ని ఎందుకు అరెస్టు చేయలేదని విచారణ సందర్భంగా న్యాయమూర్తి ప్రశ్నించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 057372
2nd Prize Rs.7000/- 94305
3rd Prize Rs.3500/-
03710 23007 33293 34224 36691
37312 43451 66520 75876 88367
4th Prize Rs.200/-
1291 2945 3337 4270 5842
6401 7497 8028 8566 9382
5th Prize Rs.100/-
0106 0860 1526 3815 4233
5840 6109 6812 8186 9421
6th Prize Rs.50/-
0151 2308 4056 5492 6898 8606
0357 2386 4061 5598 7022 8609
0466 2524 4073 5662 7112 8636
0540 2530 4079 5725 7120 8680
0636 2582 4206 5916 7137 8738
0792 2632 4256 5981 7349 8777
0825 2981 4360 6080 7406 8852
0960 3063 4362 6097 7474 8995
1017 3186 4617 6129 7496 9114
1023 3279 4922 6174 7499 9289
1268 3304 4998 6238 7546 9335
1614 3444 5144 6344 7583 9468
1719 3533 5161 6704 7700 9521
2091 3547 5167 6762 7804 9798
2106 3578 5263 6799 7962 9948
2240 3796 5313 6826 8046
2300 4024 5443 6832 8127

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 012441
2nd Prize Rs.7000/- 93731
3rd Prize Rs.3500/-
01530 05389 08850 15989 20441
20937 39681 47721 85454 99418
4th Prize Rs.200/-
0673 2317 3738 4326 4473
5033 5249 6134 8065 8785
5th Prize Rs.100/-
0885 1235 2082 2146 3574
4184 5537 5884 6008 8950
6th Prize Rs.50/-
0141 1388 2869 5184 7208 8101
0307 1440 2924 5328 7217 8344
0327 1482 3199 5376 7261 8366
0510 1500 3225 5382 7309 8661
0539 1547 3326 5589 7458 8819
0552 1645 3790 5657 7480 8897
0578 1652 3894 5700 7526 9022
0585 1660 4028 5900 7600 9051
0622 1746 4196 6007 7653 9173
0706 1880 4206 6093 7694 9382
0955 1917 4297 6099 7717 9394
1033 1953 4546 6566 7733 9439
1146 2093 4576 6635 7808 9563
1178 2194 4601 6713 7913 9708
1240 2433 4926 6876 7960 9971
1312 2775 5090 7046 8009
1350 2830 5182 7109 8015

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 654782
2nd Prize Rs.7000/- 50044
3rd Prize Rs.3500/-
03228 13222 27795 33092 35841
38386 50514 63297 77212 94898
4th Prize Rs.200/-
0774 2775 3018 3097 3179
7236 7464 8059 9052 9684
5th Prize Rs.100/-
0634 0699 0811 2430 3579
4211 4950 5706 6985 8038
6th Prize Rs.50/-
0078 2043 3535 5087 6576 8007
0274 2209 3572 5192 6580 8163
0286 2454 3662 5195 6693 8283
0623 2456 3727 5205 7003 8315
0779 2551 3799 5265 7042 8353
0957 2810 3818 5341 7055 8593
0962 2930 3831 5644 7121 8765
1074 3096 3957 5717 7194 8784
1244 3117 4155 5796 7252 8819
1303 3137 4255 5839 7272 9063
1614 3144 4312 5961 7449 9124
1638 3183 4493 6025 7526 9128
1795 3227 4557 6112 7653 9443
1801 3309 4567 6262 7749 9566
1965 3366 4642 6306 7830 9600
1970 3376 4835 6324 7863
1973 3465 4871 6567 7924

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 864699
2nd Prize Rs.7000/- 23176
3rd Prize Rs.3500/-
03941 06416 17046 45610 49759
75593 78637 86243 89744 99637
4th Prize Rs.200/-
0245 1755 2081 2694 2825
5116 5970 6374 9389 9431
5th Prize Rs.100/-
0708 1129 1313 1962 3486
4143 4480 4941 7040 8818
6th Prize Rs.50/-
0065 1472 3668 5189 6876 8260
0289 1697 3693 5519 6935 8322
0291 1773 3722 5566 6943 8511
0339 1868 3732 5735 6962 8728
0609 1979 3806 5945 7080 8980
0675 2002 3910 5961 7089 9040
0764 2181 3912 6014 7143 9054
0782 2571 4198 6084 7149 9156
1008 2660 4252 6209 7295 9301
1103 2845 4255 6289 7403 9335
1112 3071 4459 6340 7462 9387
1176 3110 4742 6424 7594 9545
1190 3220 4952 6768 7726 9674
1242 3243 5002 6800 7952 9777
1285 3363 5003 6810 7998 9966
1350 3445 5037 6850 8097
1377 3632 5068 6868 8218

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 746963
2nd Prize Rs.7000/- 95133
3rd Prize Rs.3500/-
04558 28416 29756 44855 62767
70365 76104 78526 78791 98248
4th Prize Rs.200/-
0459 0701 1167 1196 3915
4594 5573 7215 7574 8467
5th Prize Rs.100/-
0230 2185 2673 3949 4391
5818 5964 6905 7317 9669
6th Prize Rs.50/-
0323 1419 3025 5088 6837 8658
0332 1551 3311 5110 6844 8663
0358 1704 3343 5170 6975 8747
0499 1756 3385 5442 7018 8755
0596 1871 3535 5454 7031 8860
0796 1920 3617 5935 7039 9024
0866 2143 3780 5965 7046 9267
0915 2156 4116 5966 7391 9325
1036 2197 4166 6130 7596 9450
1155 2371 4172 6202 7625 9454
1217 2376 4406 6545 7644 9532
1340 2470 4529 6557 7983 9605
1357 2571 4602 6619 8189 9771
1360 2624 4668 6652 8254 9776
1367 2651 4669 6698 8497 9864
1370 2778 4862 6714 8507
1399 2799 5072 6772 8652

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 225177
2nd Prize Rs.7000/- 14469
3rd Prize Rs.3500/-
16525 27688 34427 34515 46590
50226 60959 66667 68998 91927
4th Prize Rs.200/-
0441 1898 2587 3591 4042
6140 7163 8164 9270 9962
5th Prize Rs.100/-
0953 1085 5933 6083 6505
6720 8046 8438 8489 8597
6th Prize Rs.50/-
0099 1575 3855 5223 6958 8463
0148 1822 4106 5393 7067 8508
0165 1938 4192 5490 7075 8525
0170 1964 4231 5585 7129 8560
0300 2084 4266 5637 7151 8561
0569 2137 4302 5802 7300 8696
0834 2156 4464 5812 7337 8878
0887 2260 4481 5856 7381 9098
1075 2391 4489 5866 7547 9102
1206 2447 4496 5956 7645 9472
1221 2465 4636 6012 7704 9480
1289 2518 4678 6100 7791 9709
1300 2643 4945 6198 7818 9732
1343 2883 5029 6463 7953 9757
1445 3414 5060 6506 8013 9780
1482 3679 5094 6548 8247
1549 3713 5112 6771 8319

THE GOVERNMENT OF BODOLAND
Results of 19/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 658198
2nd Prize Rs.7000/- 84216
3rd Prize Rs.3500/-
05404 09961 32764 33787 40594
51135 54658 62642 70249 83800
4th Prize Rs.200/-
0376 2578 2821 2916 4053
5955 7111 8146 8582 9514
5th Prize Rs.100/-
1600 2318 3593 4433 7110
8387 8571 8746 9547 9617
6th Prize Rs.50/-
0100 1255 2662 4682 6514 8813
0137 1405 2846 4788 6680 8817
0153 1412 2912 4811 6741 8849
0214 1433 3282 4882 6901 8869
0289 1463 3369 4985 6909 8919
0336 1551 3375 5196 7204 9075
0344 1975 3412 5306 7280 9099
0490 2004 3724 5454 7815 9119
0514 2023 3854 5558 7821 9575
0532 2046 4031 5622 8016 9578
0533 2125 4099 5646 8046 9635
0810 2344 4220 5674 8119 9666
0852 2345 4282 6043 8329 9878
0919 2368 4347 6117 8362 9957
0941 2416 4537 6289 8564 9965
1113 2628 4589 6333 8742
1187 2657 4634 6405 8779

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 473283
2nd Prize Rs.7000/- 70868
3rd Prize Rs.3500/-
02015 05671 10302 21993 36098
52217 60793 67441 93076 93585
4th Prize Rs.200/-
0213 0984 1618 2083 2663
3645 4565 5154 6474 9962
5th Prize Rs.100/-
0961 3796 5922 6921 7067
7532 9220 9458 9625 9938
6th Prize Rs.50/-
0000 2045 2802 4695 6401 8426
0444 2082 2860 4787 6479 8694
0502 2167 2866 4831 6645 8802
0674 2242 2933 4836 6714 8826
0712 2277 2957 4857 6831 8898
1289 2290 2981 4900 6982 8933
1301 2312 3011 5393 7159 9000
1439 2369 3188 5423 7190 9128
1441 2379 3240 5517 7214 9138
1610 2403 3540 5559 7398 9212
1642 2466 3921 5637 7499 9377
1671 2475 3954 5743 7653 9545
1783 2485 4107 5745 7775 9602
1845 2629 4216 5869 7817 9836
1863 2665 4334 5999 7969 9976
1919 2690 4545 6108 8062
1994 2706 4687 6289 8162

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 524556
2nd Prize Rs.7000/- 45627
3rd Prize Rs.3500/-
00535 10222 21141 32341 36761
52531 56054 69287 71806 98751
4th Prize Rs.200/-
0500 1090 3096 3974 4041
4407 4897 8071 9223 9265
5th Prize Rs.100/-
0249 0532 2701 5755 5870
6703 7392 7986 8210 9085
6th Prize Rs.50/-
0030 1847 2897 4187 6129 8247
0143 1951 2906 4329 6154 8450
0149 1954 2998 4669 6303 8501
0176 1956 3035 4828 6402 8654
0418 2070 3079 4933 6409 8689
0555 2109 3216 5213 6710 8718
0848 2111 3265 5250 6826 8826
1046 2184 3270 5344 6840 8880
1099 2280 3543 5370 6976 9324
1127 2288 3634 5397 7325 9553
1176 2442 3672 5477 7401 9608
1186 2524 3852 5565 7571 9745
1324 2583 3884 5574 7718 9748
1648 2621 3921 5714 7956 9770
1653 2629 3973 5771 7964 9782
1749 2707 3981 5901 8030
1828 2847 4176 6124 8042

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 938153
2nd Prize Rs.7000/- 56894
3rd Prize Rs.3500/-
16706 26150 35276 46662 51629
72243 72643 90647 92659 98230
4th Prize Rs.200/-
0352 2025 4453 5940 6072
6082 7267 8644 9472 9750
5th Prize Rs.100/-
0918 1374 4125 4199 4739
5740 6673 8045 8350 8887
6th Prize Rs.50/-
0039 1591 2660 5434 7231 8649
0062 1674 2661 5478 7319 8669
0143 1700 3405 5514 7371 8833
0171 1714 3663 5547 7388 8845
0236 1816 3974 5638 7455 9032
0492 1886 4063 5648 7510 9067
0514 1971 4162 5859 7677 9159
0610 2032 4695 5939 7692 9191
0641 2254 4698 5957 7762 9291
0665 2396 4783 5992 7850 9413
0774 2481 4813 6282 7914 9585
1095 2521 4938 6303 7996 9586
1148 2532 4993 6325 8080 9753
1287 2582 5134 6675 8105 9827
1513 2595 5333 6750 8383 9996
1520 2615 5351 6794 8402
1532 2625 5430 7106 8548

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 598785
2nd Prize Rs.7000/- 87232
3rd Prize Rs.3500/-
19185 21479 21836 32244 43809
54456 65278 76287 87602 87913
4th Prize Rs.200/-
1647 2586 3603 4486 6652
7060 7464 7515 8427 8850
5th Prize Rs.100/-
0942 1254 1947 2692 4626
5731 6533 6909 6985 7335
6th Prize Rs.50/-
0004 1907 4255 6216 7847 9006
0318 2149 4264 6249 7855 9045
0585 2291 4659 6296 7884 9201
0628 2355 4692 6317 7938 9226
0676 2546 4736 6448 7964 9404
0709 2572 4799 6629 7975 9406
0779 2794 4861 6663 8143 9502
0814 2867 4955 6746 8146 9607
0967 2982 5048 6752 8181 9810
1186 3026 5381 6770 8293 9826
1192 3234 5579 7204 8343 9846
1620 3411 5638 7294 8445 9861
1661 3462 5707 7366 8484 9922
1727 3652 5718 7506 8600 9936
1790 3669 5730 7632 8691 9981
1791 3937 6131 7653 8751
1819 4004 6203 7812 8767

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 697257
2nd Prize Rs.7000/- 86936
3rd Prize Rs.3500/-
18533 29362 29828 31428 31870
42699 53240 53617 64349 75655
4th Prize Rs.200/-
0402 0490 3912 4320 5304
6306 7329 7489 7850 7893
5th Prize Rs.100/-
1056 4806 5872 6135 6151
6261 7442 7826 9510 9669
6th Prize Rs.50/-
0023 2105 3697 4687 6212 7720
0435 2428 3729 4692 6310 7902
0446 2483 3742 4709 6405 7975
0551 2492 3801 4906 6443 8397
0659 2554 3809 4947 6615 8676
0731 2650 3938 5025 6767 8809
1152 2907 4056 5165 6964 9070
1237 2999 4091 5233 7050 9199
1325 3050 4262 5361 7070 9257
1365 3144 4278 5377 7090 9309
1426 3164 4292 5411 7259 9610
1537 3170 4311 5548 7261 9643
1695 3278 4421 5734 7429 9678
1872 3293 4477 5927 7479 9872
1966 3463 4508 5936 7511 9958
2047 3684 4539 6094 7599
2059 3691 4574 6178 7713

# చంద్రబాబుతో వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** పలు కీలక అంశాల పై చర్చించేందుకు రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ పురపాలకశాఖ మంత్రి నారాయణతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డ్ నిర్వహణ, తదితర కీలక అంశాల పై అబ్దుల్ అజీజ్ చంద్రబాబుతో చర్చించారు. వక్ఫ్ బోర్డ్ నిర్వహణతో కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అబ్దుల్ అజీజ్‌కు చంద్రబాబు సూచించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎన్ఎండీ ఫరూక్ లతో భేటీ అయ్యారు.

# పోరుకు సిద్ధం కండి

>> కాంగ్రెస్, పైన కాంగ్రెస్‌లు ఎన్ని కష్టాలు పెట్టినా నేను ముఖ్యమంత్రి కాలేదా. ఇది ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలని వై.ఎస్.జగన్ సూచించారు. ఎల్లకాలం ఎవరూ కూడా భయడపాల్సిన అవసరం లేదని, ఎలాంటి పరిస్థితులనైనా ధీ కొనేలా ఉంటామని మీ అందరికీ జగన్, పార్టీ తోడుగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సాగునీటి సంఘాల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, సచివాలయం స్థాయిలో ఇవ్వాల్సిన నో డ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా చేశారు. వీఆర్ఓలను మండల కేంద్రాలకు రప్పించి పోలీసులను కాపలాగాపెట్టించి ఎన్నికలు జరిపారని, అలాంటప్పుడు ఎన్నికలు జరపడం ఎందుకని ఆయన గర్జించారు. విజన్-2047 పేరిట మరో డ్రామా నడుస్తోందని ఆయన విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మేనిఫెస్టోకు దిక్కులేదు, ఇప్పుడు 2047కు అర్థం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వయస్సు దాదాపు 80 ఏళ్లు ఒక మనిషిని అభివృద్ధి బాటలో నడిపించడమే విజన్ అని నేను నమ్ముతాను. ఇప్పటి పిల్లాడు 20 ఏళ్ల తర్వాత ఎలా ఉంటారన్న దానిపై మనం ఆలోచన చేస్తే అదే విజన్‌అవుతుందని వైఎస్‌జగన్ వివరించారు.

# వాహనాలను సీజ్ చేయాలి

>> అమలు చేయడం లేదు? నిర్దిష్ట సమయంలో చలానాలు చెల్లించని వారి వాహనాలను సెక్షన్ -167 ప్రకారం సీజ్‌చేయాలి. సెక్షన్ -206 ప్రకావరం వారి లైసెన్స్ రద్దు చేయాలి. హెల్మెట్ ధరించని కరాణంగా జూన్ నుంచి 3 నెలల్లో 667 మంది చనిపోవడం చిన్నవిషయం కాదు. 99శాతం మంది హెల్మెట్లు లేకుండా వాహనాలు నడుపుతున్నారు. బైక్ నడిపే వ్యక్తే కాకుండా వెనుక కూర్చున్న వ్యక్తి సైతం హెల్మెట్ ధరించేలా చూడాలి. అని న్యాయమూర్తులు స్పష్టం చేశారు. విజయవాడలో వాహనదారులకు క్రమశిక్షణ లేదు. ఎక్కడా నో హారన్ బోర్డులు కన్పించడంలేదు. అతిగా హారన్ మోగిస్తూ ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆటోల్లో పరిమితికి మించి పాఠశాల పిల్లల్నితీసుకెళ్తున్నారు. కొందరు ఇదేచివరిరోజు అన్నంత వేగంగా దూసుకు పోతున్నారు. సరిపడా స్పీడ్ గన్‌లు లేవు. అలాంటివారిని పోలీసులు ఆపి తనిఖీ చేస్తున్న దాఖలాలు మేం గమనించలేదు. నిబంధనలు కఠినంగా అమలుచేస్తే రెండు నెలల్లో గణనీయమైన మార్పు వస్తుందని అందుకు తమది హామీఅని హైకోర్టు వ్యాఖ్యానించింది. పత్రికలు టీవీలు,ఎఫ్ఎం రేడియోలు, ప్రకటన బోర్డులు, సినిమా హాళ్లలో ప్రకటనలు ఇవ్వాలని ఆదేశించింది. మోటారు వాహన చట్ట నిబంధనలు అమలు, హెల్మెట్ ధారణ తప్పనిసరిపై తీసుకున్న చర్యలుజిల్లాల వారీగా ఏర్పాటైన బృందాల వివరాలు, ప్రభుత్వ ప్రతిపాదనల అఫిడవిట్ రూపంలో కోర్టు ముందుంచాలని ఐజీ రవికృష్ణను ఆదేశించింది. ఐజీ బదులిస్తూ నిబంధనలు కఠినంగా అమలు చేస్తాం. తనిఖీలు చేసి, జరిమానాలు విధిస్తాం. అవగాహన సదస్సులపై ఎస్పీలకు ఆదేశాలిచ్చాం.అఫిడవిట్ వేయడానికి సమయం ఇవ్వడంని కోరారు. దీంతో విచారణను మూడు వారాలకు వాయిదా వేస్తూ ధర్మాసనం ఆదేశాలిచ్చింది.

# తిరుమల విజన్ - 2047

>> పట్టణ ప్రణాళిక, ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, వారసత్వ పరిరక్షణ,పర్యావరణ నిర్వహణపై ప్రత్యేక నైపుణ్యం కలిగిన ఏజెన్సీల నుండి ప్రతిపాదనలను టిటిడి ఆహ్వానిస్తోంది. టిటిడిలో ప్రత్యేకంగా అర్బన్ డెవలప్‌మెంట్ టౌన్ ప్లానింగ్ విభాగాన్ని ఏర్పాటుచేసింది. తిరుమల అభివృద్ధిపై దీర్ఘకాలిక ప్రణాళికలను సిద్ధంచేయడంలో భాగంగా ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని జోనల్ అభివృద్ధి ప్రణాళికను సవరించడం, తిరుమలలో పవిత్రతను కాపాడుతూ భక్తుల సౌకర్యాలను మెరుగుపరచడానికి వ్యూహాలను రూపొందిస్తున్నారు. ,టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రత్యేక దృష్టి సారించారు.

**ప్రతిపాదనలకు మూడువారాల గడువు!:**

"తిరుమల విజన్ -2047"టిటిడి అమలుచేయడానికి ప్రతిపాదనలకు గడువు విధించింది. మూడువారాల్లోగా ఆసక్తి ఉన్న ఏజెన్సీలు తమ ప్రతిపాదనలను సమర్పించాల్సిందిగా టిటిడి కోరింది. ఇలాంటి భారీస్థాయి పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఏజెన్సీలకు ముందస్తు అనుభవం తప్పనిసరి అని పేర్కొంది.

# ఐదేళ్లు జైలు

>> మాల ద్వారా వేధింపులకు పాల్పడే అంశాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 2018లో 89లో, 2019లో 58, 2020లో 145, 2021 లో 105, 2022లో 136 కేసులు నమోదైనట్లు వివరించారు. ఇందులో అత్యధిక కేసులు విశాఖపట్నం విజయవాడ నగరాల్లో ప్రకాశం జిల్లాల్లో ఉన్నట్లు వెల్లడించారు.

## వారం - వర్జ్యం

తేది : 20-12-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.10.49
మఖ రా.3.46
మ.2.52-4.36
ఉ.8.53-9.37, మ.12.35-1.19
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.4.45-5.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఎదుటి వారి మనస్తత్వాలు అర్థం చేసుకోవడం కష్టంగా పరిణమిస్తుంది.

**వృషభం:** కనుమరుగైన వస్తువులు తిరిగి మీకు లభించే సూచనలు గోచరిస్తున్నాయి.

**మిథునం:** పిల్లల పట్ల విశేష ప్రేమాభిమానాలను కనబరుస్తారు. గృహం కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం :** మధ్యవర్తిత్వాలు రాయబారాలు, పంచాయితీలు అగ్రిమెంట్లు కొద్దిపాటి ఒడిదుడుకులతో సాగుతాయి.

**సింహం:** గృహసంబంధమైన విషయాలకు గాను అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది.

**కన్య :** ముందుగా రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారమే నడచుకొంటారు.

**తుల :** లోకం పోకడను తెలియపరిచే సంఘటనలు చోటు చేసుకుంటాయి. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** ఆహార సంబంధమైన, వస్త్ర సంబంధమైన వ్యాపారస్థులకు అనుకూలం. నూతన పరిచయాలు.

**ధనుస్సు:** వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి పెంపొందుతుంది. శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**మకరం:** కొత్త బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. వివాహాది శుభ కార్యాలలో పాల్గొంటారు.

**కుంభం:** ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఒక లేఖ వలన లాభపడతారు. వస్తు లాభాలు పొందుతారు.

**మీనం :** మొహమాటానికి పోయి కొన్ని పనులు నిర్వహించవలసి వస్తుంది. ఎక్కువగా శ్రమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# రెండు గంటల్లోపే తిరుమలేశుని దర్శనం!

## - ఎఐ పనితీరుపై ప్రయోగాత్మక పరిశీలనకు కసరత్తు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానమ్ ప్రస్తుత ధర్మకర్తలమండలి ఛైర్మన్ బొల్లినేని రాజగోపాల్‌నాయుడు సారధ్యంలోని టిటిడి అదికారులు ఇఒ జె.శ్యామలరావు, అద నపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సామాన్యభక్తులు గంటలతరబడి దర్శనం కోసం నిరీక్షించే ప్రక్రియకు చరమగీతం పెట్టనున్నారు. నేరుగా తిరుమలకు వచ్చినా అటు ఆలయం వెలుపల అదనపు క్యూలైన్లలోగానీ, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో త్వరలో నిరీక్షణ బాదలు తప్పనున్నాయి. ఇందుకు అనుగుణంగా అవసరమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు సిద్దమయ్యారు. ఈనెల 24వతేదీ తిరుమలలో టిటిడి బోర్డు 2వ దఫా సమావేశం కానుంది. మొదటి సమావేశంలోనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో సామాన్యభక్తులకు వీలైనంత వరకు నాలుగుగంటల్లోపే త్వరితగతిన ఏడుకొండలస్వామి దర్శనమ్ సంతృప్తికరంగా చేయించడమే ధ్యేయమని ఛైర్మన్ బిఆర్ నాయుడు ప్రకటించారు. అదే హామీని నెరవేర్చి లక్షలాదిమంది సామాన్యభక్తులు ఆనందపడేలా శుభవార్త చెప్పనున్నారు. తొలిసారిగా తన ప్రాధాన్యతను వివరించిన ఛైర్మన్ ఆచరణలో పెట్టేందుకు సిద్దమయ్యారు. ఇప్పటికీ సాధారణ రోజుల్లోనేగాక వారాంతం, ప్రత్యేక పర్వదినాలు వంటి రద్దీరోజుల్లో తిరుమలకు సుమారుగా 1.30లక్షలమంది వరకు భక్తులు చేరుకుంటున్నారు. ఈ సమయాల్లో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనికి చేరుకున్న భక్తుల నిరీక్షణ సమయం, వాళ్ళ కష్టాలు వినేనాధుడే కనిపించలేకపోయారు. వీటన్నిటిపై గతంలో సామాన్యభక్తుడు అడిగినా సరైన సమాధానం చెప్పేవారు గానీ, ఊరట దొరకలేదు. ఈ సమయంలో దైవచింతన కలిగిన, చిత్తూరు జిల్లావాసిగా, శ్రీవారి భక్తుడుగా భక్తుల కష్టాలు తెలిసిన బిఆర్‌నాయుడు టిటిడి ఛైర్మన్ కావడం భక్తులకు వరంగానే చెప్పుకోవచ్చు. చలికి వణుకుతూ, వర్షానికి తడుస్తూ, వేసవిలో ఎండలకు విలవిల్లాడిపోయే భక్తులకు త్వరలోనే ఒక మంచి వార్త టిటిడి చెప్పనుంది. ఇందుకు భక్తులకు సులభంగా, రెండుగంటల్లోనే ఆ దేవుని దర్శనమ్ చేయించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నారు. తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తుం డటం, తిరుమలలో వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు ఉన్నాయి. ఒక్కోకంపార్టుమెంట్ సామర్థ్యం 400మంది భక్తులు. వచ్చిన వారిలో గంటకు 4,500మంది వరకు మహాలఘులో గోవిందుని దర్శనమ్ చేయిస్తున్నా రోజులో సరాసరి 80వేలమందికి మించి దర్శనభాగ్యమ్ కల్పించలేకపోతున్నారు. ఈ సమయంలో గంటలతరబడి నిరీక్షణకు చెక్‌పెట్టాలనేది టిటిడి ఛైర్మన్ ఆలోచన. ఇందుకోసం ప్రయోగాత్మకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో దర్శనానికి తిరుమలకు చేరుకున్న భక్తులకు వారి ఆధార్‌కార్డు నంబర్, ముఖగుర్తింపు ఆధారంగా చేసుకుని టోకెన్ జారీచేయనున్నారు. ఇందులో భక్తులకు దర్శనసమయం కేటాయించబడుతుంది. టోకెన్ పొందిన భక్తులు వారికి కేటాయించిన సమయానికి వైకుంఠమ్ క్యూలైన్లోకి ప్రవేశిస్తే అక్కడ కూడా భక్తుల ముఖగుర్తింపు స్కాన్‌చేసి ఆ తరువాత దర్శనానికి అనుమతినిస్తారు. అక్కడ ప్రవేశించిన భక్తుడు గంట,గంటన్నర సమయంలోనే ఆలయంలోనికి చేరుకుని ఇష్టదైవం ఏడుకొండలవాడిని దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు వచ్చే అవకాశం రానుంది. ఇందుకు అనుగుణంగా సిఆర్‌ఒ, ఎంబిసి ప్రాంతాల్లో 30 వరకు కౌంటర్లను ఏర్పాటుచేసి, ఆధార్‌నంబర్ నమోదు, భక్తుని ముఖగుర్తింపు తీసుకోనున్నారు. ఎక్కడా సిబ్బందితో అవసరం లేకుండా విమానాశ్రయాల్లో డిజి లాకర్ పద్దతి అమలవుతుందో అదే తరహాలో డిజి లాకర్ విధానాన్ని తిరుమలలోనూ అమలుచేసేందుకు సాంకేతిక యంత్రాలు. పరికరాలు తెప్పించి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో పనితీరు సాగించేలా చూస్తున్నారు.



## రాంగోపాల్ వర్మకు అక్రమంగా రూ.2.10 కోట్లు చెల్లించారు: జివి రెడ్డి

**విజయవాడ డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా ప్రభుత్వం తీరుతో ఏపీ ఫైబర్‌నెట్ ప్రస్తుతం దివాళా అంచున ఉందని ఆ సంస్థ ఛైర్మన్ జీవీ రెడ్డి అన్నారు. దర్శకుడు రాం గోపాల్ వర్మ కు అప్పటి అధికారులు అక్రమంగా రూ.2.10 కోట్లు చెల్లించారని చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో జీవీ రెడ్డి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరలకు ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా 2016 లో సీఎం చంద్రబాబు దీన్ని ప్రారంభించారన్నారు. 2019 నాటికి 24 వేల కి.మీ మేర కేబుల్ వేసి 10 లక్షల కనెక్షన్లు ఇచ్చామని తెలిపారు. ఇవాళ ఆ సంఖ్య 5 లక్షలకు పడిపోయిందన్నారు. ఏపీ ఫైబర్‌నెట్ సంస్థలో జరిగిన అవినీతిపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. గత ప్రభుత్వం కేబుల్ ఆపరేటర్లను వేధింపులకు గురిచేసింది. అప్పటి ఎండీ మధుసూదన్ అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. వైకాపా నేతల అక్రమాల బయటపడకుండా కీలక దస్త్రాలు మార్చేశారు. కీలక డాక్యుమెంట్లను వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డికి ఓ మహిళా ఉద్యోగి చేరవేశారు. ఆమెను ఉద్యోగం నుంచి తొలగించాం. అనవసర ఖర్చులు తగ్గించుకుని నిదులు సమీకరించుకుంటాం. వ్యూహం సినిమాను ఫైబర్‌నెట్‌లో టెలికాస్ట్ చేసి అక్రమంగా దర్శకుడు రాంగోపాల్‌వర్మ కి చెల్లింపులు చేశారు. ఎక్కడా లేనివిధంగా అప్పటి అధికారులు వ్యవహరించారు. ఆ సినిమాకు కేవలం 1863 వ్యూస్ వచ్చాయి.

## సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ

**విజయవాడ డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత సజ్జల భార్గవ్‌రెడ్డి క్వాష్ పిటిషన్లపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. మొత్తం 4 పిటిషన్లపై వాదనలు సాగాయి. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల నేపథ్యంలో భార్గవ్‌రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. దీంతో వాటిని క్వాష్ చేయాలని ఆయన పిటిషన్లు దాఖలు చేశారు. ఈ క్రమంలో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం బీఎన్‌ఎస్ సెక్షన్ 35 కి అనుగుణంగా నోటీసులు జారీ చేయాలని పోలీసులను ఆదేశించింది. విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది. వర్రా రవీందర్ రెడ్డితో భార్గవ్‌రెడ్డి సోషల్ మీడియాలో అనుచితపోస్టులు పెట్టించారనే ఆరోపణ లున్నాయి. దీంతో భార్గవ్‌రెడ్డిపై పలుచోట్ల కేసులు నమోదయ్యాయి.

# వైఎస్సార్సీలో జోష్ నింపిన మాజీ సీఎం జగన్



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్.జగన్ పక్కన వైసీపీ జిల్లాల అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, ఉషాశ్రీ చరణ్

**- నాలుగు గంటలపాటు నేతలతో మమేకం**
**- ప్రతి ఒక్కరితో భేటీ**
**- నియోజకవర్గ ఇన్‌-చార్జ్‌లకు పరోక్ష హెచ్చరికలు**

**అనంతపురం, డిసెంబర్ 19 ప్రభాతవార్త బ్యూరో** ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ మండల స్థాయి నేతల్లో జోష్ నింపేలా గురువారం తాడేపల్లిలోని వైసీపీ క్యాంపు ఆఫీసులో వైసీపీ నేతలతో వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకు అనంతపురం జిల్లా నేతలతోనే వైఎస్ జగన్ ఓపికగా గడిపారు. సమావేశానికి వచ్చిన దాదాపు 250 నుంచి 300 మందిని విడివిడిగా వైఎస్ జగన్ కలిసి వారి సాదకబాదలు వినడంతోపాటు పార్టీ పరిస్థితిపై అభిప్రాయాలు సేకరించడం చర్చనీయాంశంగా మారింది. వైసీపీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని ఇచ్చే విధంగా వైఎస్.జగన్‌తో బేటీలు జరిగాయన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. మొదట సమావేశానికి హాజరైన అందరిని ఉద్దేశించి వైఎస్.జగన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఇచ్చిన హామీలు అమలు జరగకపోవడం, కక్షసాధింపు చర్యలను ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు తెలియవచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఆయా నియోజకవర్గాల్లో ఎవరైనా అధికారులు అనవసరంగా కక్షసాధింపు చర్యలకు పాల్పడితే అలాంటి వారి పేర్లు రాసుకోవాలని, మళ్లీ వచ్చేదివైసిపి ప్రభుత్వమేనని, వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అలాంటి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది స్వయంగా చూస్తారన్నది మాజీ సీఎం జగన్ నేతలను ఉద్దేశించి చెప్పినట్లు తెలియవచ్చింది. నియోజకవర్గ సమన్వయ కర్తలకు కూడా పరోక్షంగా హెచ్చరికలు చేసే విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశంలో మాట్లాడినట్లు తెలియవచ్చింది. కుర్రాన్ని నీళ్ల వద్దకు తీసుకుపోగలము కానీ గుర్రంతో నీళ్లు తాగించలేము కదా, అదే విధంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు యాక్టివ్ అయ్యే విధంగా పార్టీ అధ్యక్షులుగా తగిన టానిక్ ఇస్తున్నానని సూచనలు సలహాలు అందజేస్తున్నానని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తావించినట్లు తెలిసింది. నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్తలు యాక్టివ్ కాకపోతే కొత్త నాయకులను కూడా తయారు చేసేందుకు సిద్ధమని కూడా పార్టీ అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలియవచ్చింది. సమావేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అలిమికాని హామీలు ఇచ్చారని, ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్రజలు ప్రభుత్వం తీరును తప్పు బడుతున్నారని, ఈ పరిస్థితుల్లో వైసీపీ క్యాడర్ పూర్తిస్థాయిలో యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని వైఎస్ జగన్ పార్టీ నాయకులకు దిశ నిర్దేశం చేశారు. ఈ నెల 27వ తేదిన విద్యుత్ బిల్లుల పెంపుపై నియోజకవర్గస్థాయిలో వైసీపీ తరుపున నిరసన కార్యక్రమాలు చేసి ప్రభుత్వ చర్యలను ఎండగట్టాలని వైఎస్ జగన్ సూచన చేయడంతో నియోజకవర్గ స్థాయిలో ఆందోళనకు శ్రీకారం చుట్టినట్లైంది. సంక్రాంతి పండుగ తర్వాత రాష్ట్రంలోని ప్రతిపార్లమెంట్ నియోజకవర్గంలో రెండు మూడు రోజులు ఉంటానని పూర్తి స్థాయిలో నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటానని అంతలోపు మండల, నియోజకవర్గ జిల్లా స్థాయి కమిటీలను పూర్తి చేయాలని పార్టీ నేతలకు వైఎస్.జగన్ ఆదేశాలు ఇచ్చినట్లు తెలియవచ్చింది. సమావేశంలో 250 మంది పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం

**విజయవాడ డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పిలుపు మేరకు డిసెంబర్ 21 న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ఆంధ్రప్రదేశ్ వారి సౌజన్యంతో ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో ఆసన ప్రాణామాయ , ధ్యానంపై అవగాహనా సదస్సు ను శ్రీ చైతన్య కాలేజీ పునాదిపాడులో ఉదయం 6:00 లకు నుండి 8:00 గ వరకు బందర్ రోడ్డుఓని ఠాగూర్ గ్రంథాలయంలో ఉదయం 10:00 గంటల నుండి 11:30 గం ల వరకు కంచికచర్ల లో అక్షర స్కైల్ లోను మరియు నూజివీడులోను విద్యార్థి విద్యార్థినులకు ఉచితంగా నేర్పించటం జరుగుతుంది. వివరాలకు కిషోర్ బాబు 9445021599 సంప్రదించగలరు.



సిఎంఆర్‌ఎఫ్ చెక్కును లబ్దిదారుకు అందజేస్తున్న మంత్రి

# సిఎంఆర్‌ఎఫ్ ద్వారా పేదల ప్రాణాలు కాపాడుతున్నాం

## - వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది: మంత్రి వాసంశెట్టి సుభాష్

**విజయవాడ,, డిసెంబర్ 19,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎంఆర్‌ఎఫ్ లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) ద్వారా ఎందరో పేద ప్రజల ప్రాణాలను కాపాడగలుగుతున్నామని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు,బాయిలర్స్ మరియు వైద్య బీమా సేవల శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో గురువారం తూర్పుగోదావరి జిల్లా కోదూరుపాడు రూరల్ మండలం అల్లవరానికి చెందిన తలసేమియాతో బాధపడుతున్న పాటి యామినికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ రూ.10 లక్షల లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌వోసీ) చెక్కును మంత్రి సుభాష్ ఆమె తండ్రి శ్రీనివాసరావు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. అదేవిధంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం త్వరితగతిన అందిస్తోందని తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఖరీదైన వైద్య చికిత్స చేయించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్దిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి వాసంశెట్టి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## హయ్యర్ పెన్షన్‌లో ఇబ్బందులు తొలగించాలి

### ఆర్‌టిసి ఎంప్లాయిస్ యూనియన్ వినతి

**విజయవాడ, డిసెంబర్ 19, ప్రభాత'వార్త' :** ఏపిఎస్ ఆర్‌టిసిలో దశాబ్దాలు పనిచేసి రిటైరైన వారికి, ప్రస్తుతం రిటైరవబోతున్న ఏపిపిటిడి ఉద్యోగుల్లో సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఉద్యోగులకు హయ్యర్ పెన్షన్ కోసం అవకాశం కల్పించినందున ఈ హయ్యర్ పెన్షన్‌కోసం ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఆర్టీసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావుకు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రవివర్మకు గురువారం వినతిపత్రం అందించినట్లు ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, ప్రధాన కార్యదర్శి జివి నరసయ్య లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఆర్‌టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు ఆ వినతిలో కోరారు.

# అసత్య ప్రచారాలు చేస్తున్నారు! ఓర్వలేక దిగజారుడు రాజకీయాలు

## జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని

**విజయవాడ డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాల్లో జనసేన పార్టీ రోజురోజుకు బలపడుతుంటే కొంతమంది తప్పుడు ప్రచారాలకు తెగబడుతున్నారని ఆ ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎన్టీఆర్ జిల్లా జనసేన అద్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. విజయవాడలోని గురునానక్ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో విజయవాడ రూరల్ మండల అంబాపురానికి చెందిన పలువురు వైసిపి నేతలు సామినేని సమక్షంలో జానసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకున్నదానికంటే వేగంగా జిల్లాల్లో జనసేన బలపడుతుంటే కొంతమంది సూచి ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. వాళ్ళ మాటలు జనం పట్టించుకునే పరిస్థితి లేదని గమనించి కొన్ని పేపర్ల ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాదరణ ముందు వీరి కుప్పి గంతులు పనిచేయవన్నారు. కొంతమంది అధికారులను కూడా కావాలని వారి ఆరోపణలకు బలిచేయాలని చూడటం దారుణమన్నారు. ఇటువంటి స్వార్థపూరిత ఆలోచనలను వీడకపోతే భవిష్యత్తులో వారికి తగిన గుణపాఠం తప్పకుండా చెబుతామని హెచ్చరించారు. అధినేత పవన్ కల్యాణ్ నేతృత్వంలో జనసేన ప్రజలకు మరింత దగ్గరవుతుందన్నారు. దేశ అభివృద్ధికి పల్లెలే పట్టుగొమ్మలు అన్న మహాత్మాగాంధీ మాటలను నిజంచేసేందుకు నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ రోజు పల్లెలు అగ్రపథంలో నడుసుల్తున్నాయన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అటవీ విస్తీర్ణాన్ని పెంచడం. కొత్త మొక్కలు నాటడం ద్వారా వాతావరణ సమతుల్యతను కాపాడటానికి పవన్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని చెప్పారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై జనసేన పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఇందులో భాగంగా గురువారం విజయవాడ రూరల్ మండల అంబారుపురం మాజీ సర్పంచ్ వైసిపి నేత తోడేటి విజయ్ కుమార్, తోడేటి బెంజిమన్, అంబాపురం గ్రామ వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు పెనుమ్మొత్స అనిల్ కుమార్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. వీరంతా కలిసి గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# తిరుమల సమాచారం

## ఆన్‌లైన్‌లో 2025 టిటిడి క్యాలెండర్లు , డైరీలు

### - టిటిడి వెబ్‌సైట్‌లో బుక్ చేసుకుంటే తపాలద్వారా డెలివరీ



**తిరుమల,డిసెంబర్ 19 ప్రభాతవార్తప్రతినిధి:** సాధారణంగా రాబోయే నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను టిటిడి మూడునెలల ముందుగానే ఆవిష్కరిస్తుంది. గత అక్టోబర్‌లో తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా 2025 సంవత్సరం కాల్యండర్లు,డైరీలు ఆవిష్కరించిన విషయం విదితమే. 12పేజీల పెద్దక్యాలండర్,6 పేజీల పెద్ద క్యాలండర్, డీలక్స్‌డైరీలు, చిన్నడైరీలు, టేబుల్‌టాప్‌క్యాలండర్, శ్రీవారి పెద్దక్యాలండర్, పద్మావతివేంకటేశ్వరస్వామివారి పెద్దక్యాలెండర్‌లు, పద్మావతి అమ్మవారి క్యాలండర్ వున్నాయి. ఇప్పటికే తిరుమల,తిరుపతిలోని పుస్తకవిక్రయశాలల్లో ,దేశంలోని నిర్దేశిత పలు టిటిడి సమాచార కేంద్రాల్లో, కల్యాణమండపాల్లో అందుబాటులో వున్నాయి. ఇప్పటికీ వీటిని కోరుతూ అందుకోలేని భక్తులకు సౌలభ్యంగా ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకునేందుకు అందుబాటులో ఉంచింది. టిటిడి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి,టిటిదేవస్థానమ్స్.ఎపి,జిఓవి,ఇన్ ఆన్‌లైన్‌లో నిర్ణయించిన ధరల మేరకు కొనుగోలుచేసేందుకు కల్పించిన సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్నవారికి తపాలశాఖద్వారా వారి ఇంటివద్దే టిటిడి డైరీలు, క్యాలంటర్లను పొందే సౌలభ్యం గతంలోలాగే ఉంది.

## దేవుని ఆశీస్సులతో సంతోషం - మాజీమంత్రి కాలువ శ్రీనివాసులు



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఇష్టదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు సంతోషంగా ఉందని మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఉదయం బ్రేక్‌లో ఆయన కుటుంబంతో కలసి శ్రీవారిని దర్శించుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తులకు టిటిడి కల్పించిన సౌకర్యాలు, తిరుమలలో దర్శనం విదానంలో మార్పులు బావున్నాయన్నారు.

## వెంకన్న ఆశీస్సులతో అందరికీ శుభాలు - ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు ఆకాంక్షించారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌లో లక్షద్వీప్‌గవర్నర్ ప్రఫుల్‌ఖోడా పటేల్, తెలంగాణా ప్రభుత్వ సలహాదారుడు కెవిన్ శ్రీనివాసరాజు, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త జడ్జి జస్టీస్ సిబి బరోవాలియా, పాట్నా హైకోర్టు జడ్జి జస్టీస్ శశిభూషణ్ ప్రసాద్ సింగ్ కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. వీరంతా వేర్వేరుగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## టిడిపి కూటమితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి

### - మాజీ టిటిడి ఛైర్మన్ పుట్టాసుధాకర్ యాదవ్



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరి పాలన దిశగా రాష్ట్రం అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు టిటిడి మాజీ ఛైర్మన్ పుట్టాసుధాకర్‌యాదవ్ తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ,ప్రజలు సంతోషంతో జీవనం సాగించాలని ఏడుకొండలస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. గురువారం ఉదయం పుట్టాసుధాకర్‌యాదవ్, తెలంగాణా మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలసి ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేయించి, స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## మంత్రులు,ఎమ్మెల్యేలు మాట్లాడే సందర్భంలో సమయస్ఫూర్తి ప్రదర్శించాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** మంత్రులు,ఎంఎల్ఏలు మాట్లాడే సందర్భంలో అత్యంత సమయస్ఫూర్తి ప్రదర్శించాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. మంత్రి వర్గ సమావేశ పందర్బంలో ఆయన గురువారం వారికి కీలక సూచనలు చేసారు. ఢిల్లీలో ఇవాళ చోటు చేసుకున్న పరిణామాలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రివర్గ సహచరులకు పలు సూచనలు చేశారు. సున్నితమైన అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలని స్పష్టం చేశారు. మనం మంచి ఉద్దేశంతో మాట్లాడినా, చెడుగా ప్రచారం చేసేవారు ఉంటారని తెలిపారు. వ్యవసాయం దండగ అని అనకపోయినా, నేను ఆ మాట అన్నట్టుగా ప్రచారం చేశారని చంద్రబాబు వెల్లడించారు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్ కు తగిన గౌరవం లభించలేదని, అప్పట్లో అంబేద్కర్ ఓడిపోయింది కూడా కాంగ్రెస్ హయాంలోనే అని గుర్తు చేశారు. వీపీ సింగ్ హయాంలో పార్లమెంటు ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. అంబేద్కర్ కు ఎవరిద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై జరగాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. కేంద్రమంత్రి అమిత్ షా... అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తడం తెలిసిందే. ఇవాళ పార్లమెంటు ప్రాంగణంలో బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మధ్య తోపులాట జరిగి పలువురు ఎంపీలు గాయపడి ఆసుపత్రిపాలయ్యారు.

## హోం మంత్రి రాజీనామా చేయాలి : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు

**విజయవాడ డిసెంబర్ 19 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర హోంమంత్రి అమిత్ షా డా.అంబేద్కర్ పేరును అవమానిస్తూ పార్లమెంట్‌లో మాట్లాడడం భారత జాతి మొత్తాన్ని అవమానించడమేన న్నారు.


**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం, #3-6-666, బర్నాలే ఛాంబర్స్, వీధి నెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029. తెలంగాణ రాష్ట్రం, ఫోన్ నెం.040-29701389, మొబైల్: 7842287168

**టెండర్ (ఇ-టెండర్) ఆహ్వానిస్తూ ప్రకటన**
**హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్‌ల నియామకం కొరకు**

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (NFL) అత్యంత ముఖ్యమైన CPSU, దిగువ పేర్కొన్న రేక్ పాయింట్స్ వద్ద 2 సంవత్సరాల కాలానికి NFL ఫర్టిలైజర్స్‌కు రెగ్యులర్ హ్యాండ్లింగ్ మరియు ట్రాన్స్‌పోర్టేషన్ కాంట్రాక్టర్ నియామకానికి ఉద్దేశిస్తోంది. వెబ్‌సైట్: www.nationalfertilizers.com మరియు URL: https://gem.gov.in/ నుండి ఒక్కొక్క రేక్ పాయింట్ కొరకు టెండర్ వివరాలు చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్ పాయింట్‌లు | చివరి తేది |
|---|---|---|
| ఆంధ్రప్రదేశ్ | చిత్తూరు, పడుగుపాడు<br>శ్రీకాకుళం రోడ్, విజయనగరం | 10.01.2025 |

ఇ-టెండర్‌లు మాత్రమే అంగీకరించబడతాయి. టెండర్‌కు సవరణ / చేర్పు ఏవైనా పై వెబ్‌సైట్‌లలో మాత్రమే ప్రదర్శింపబడతాయి.
జోనల్ మేనేజర్

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో! దాని బాగోగుల గురించి, చర్చించుకోవలసింది ఇతరులు. నీవు కాదు.

-పైథాగరస్

# కనుమరుగవుతున్న వన్యప్రాణులు

వన్యప్రాణుల సంరక్షణకు దేశంలో యేటా వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నా కొందరు అధికారుల అవినీతి, నిర్లక్ష్యం, వీటన్నింటిని మించి రాజకీయ జోక్యంతో నిరుపయోగం అవుతున్నాయి. ఫలితంగా ఈ అడవులను స్థావరాలుగా చేసుకొని వాటి ఆధారంగా జీవనం సాగిస్తున్న పెద్ద పులులు, చిరుతలు, దుప్పులు, జింకలు, కనుజులు, ఇలా ఒక్కటేమిటి సమస్త వన్యప్రాణులు వేటగాళ్లబారి నుండి తప్పించుకోలేక కాలగర్భంలో కలిసిపోతున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా వన్యప్రాణుల్లోకెల్లా పులి ఆకర్షణీయమైన జంతువు. పులి ధైర్యానికి, శక్తికి ప్రతీకగా చెప్తారు. పులుల్లోనే రకరకాల జాతులున్నాయి. కానీ రానురాను అత్యంత అరుదైన పులుల జాతులు అంతరించిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా పులుల్లో ఉన్న తొమ్మిది ఉపజాతుల్లో కాస్పియన్ జావా, బాలి జాతులు ఇప్పటికే కనుమరుగైపోయాయి. బెంగాల్, సైబేరియా, సుమత్ర పులులు గుర్తింపు స్థాయిలో ఉన్నట్లు చెప్తున్నారు. ఒకప్పుడు తూర్పు, దక్షిణ ఆగ్నేసియా ప్రాంతమంతా విస్తరించి ఉన్న పులులు నేడు భారత్, రష్యా, నేపాల్, చైనా, బంగ్లాదేశ్ భూటాన్, మలేసియా, మయన్మార్, థాయిలాండ్ ఇండోనేషియా, కాంబోడియా తదితర దేశాలకే పరిమితమయ్యాయి. 20వ శతాబ్దం ఆరంభంలో ప్రపంచవ్యాప్తంగా లక్షకుపైగా ఉన్న పులుల సంఖ్య ప్రస్తుతం మూడువేలకే పరిమితమైనట్లు చెప్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పులులు పూర్తిగా అంతరించే ప్రమాదం ఉందని, ఉన్న జాతులను గుర్తించి 2022 నాటికి రెట్టింపు చేయాలని, 2010లో రష్యాలో జరిగిన ప్రపంచ వ్యాఘ్రా సదస్సులో నిర్ణయించారు. కానీ ఆ తర్వాత కూడా పులుల సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. భారత దేశంలో 1952లో చివరిగా చీతా కన్పించిందని ఆ తర్వాతఎక్కడా దాని జాడ లేకపోవడంతో అంతరించిన జాతిగా కేంద్రం ప్రకటించింది. గత యేడాది భారత్‌లో చీతా జాతిని అభివృద్ధి చేసేందుకు ప్రాజెక్టు చీతాలో భాగంగా ఆఫ్రికానుంచి మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు ఇరవైఐదు చీతాలను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. సమీబియానుంచి ఎనిమిది చీతాలు, దక్షిణాఫ్రికా నుంచి పన్నెండు చీతాలను రెండు దఫాలుగా భారత్‌కు చేర్చారు. అయితే అందులో తొమ్మిది చీతాలు అనారోగ్యం కారణాలతో మరణించాయి. ఆ మరణాలకు రకరకాల కారణాలున్నాయని చెబుతున్నా స్పష్టంగా పేర్కొనలేకపోతున్నారు. వాస్తవంగా చూస్తే మన దేశంలోనే ఒకప్పుడు అధిక పులులు నివసించేవి. భారతే వాటికి అనుకూల ప్రదేశంగా చెప్తారు. కానీవాటికి భద్రత కరవైంది. అడవుల్లో ఉన్న పులుల వధ నిరాటం కంగానే జరుగుతున్నట్లు సమాచారం. అంతర్జాతీయంగా పులుల శరీర భాగాలకు గిరాకీ పెరగడంతో వీటిని ఒక వ్యూహం ప్రకారం మట్టుపెడుతున్నారు. ఒకప్పుడు ఆహారం కోసం ఆ తర్వాత సరదాగా ప్రారంభమైన వన్యప్రాణుల వేట వ్యాపారంగా మారిపోయింది. 1526 నుండి 1857 వరకు వేట నిరాటంకంగా జరిగినట్లు ఆధారాలున్నాయి. ఆ తర్వాత మనదేశానికి వచ్చిన బ్రిటిష్‌వారి కాలంలో తుపాకులు రావడంతో వేట మరింత సులభతరమైంది. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో నలభైవేలకుపైగా ఉన్న పులుల సంఖ్య 1972 ప్రాంతానికి మూడువేల పులులకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే అసలు పులుల జాతే ఆనవాళ్లు లేకుండా అంతరించిపోతుందని ఆందోళన వ్యక్తం కావడంతో 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. వేటాడడాన్ని నిషేధించడంతోపాటు పులుల పెంపుదలకు కొన్ని ప్రత్యేక పథకాలు చేపట్టారు. అందులో భాగంగానే 1973 లో దేశవ్యాప్తంగా ఇరవైమూడు టైగర్ ప్రాజెక్టులు ప్రారంభించారు. మరొకపక్క అడవులు తరిగిపోవడంతో ఆహారం కోసం ఇతర వన్య ప్రాణులతోపాటు పులులు కూడా జనారణ్యంలోకి చొచ్చు కువస్తున్నాయి. దీంతో విద్యుత్ కంచెల ద్వారానో, లేక క్రిమిసంహారక మందుల ప్రయోగంతో వాటిని మట్టు పెడుతున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లి గ్రామంలో పందులకోసం పన్నిన ఉచ్చులో చిరుత పులి ఇరుక్కుని గురువారం మరణించింది. ఇలా ఎన్నో వన్యప్రాణులు ఉచ్చులకు బలయిపోతున్నాయి. భారతదేశవ్యాప్తంగా గత యేడాది రెండు వందలకుపైగా పులులు మరణించాయి. అందులో నూట నలభైఏడు సహజ మరణాలని, మిగిలిన యాభైకిపైగా పులుల మృతికి వేట, విద్యుత్ కంచెలు, విషప్రయోగ మని భారత వన్యప్రాణుల సంరక్షణ సంఘ గణాంకాలు ఇటీవల స్పష్టం చేస్తున్నాయి. అత్యధికంగా మహారాష్ట్రలో యాభైరెండు, మధ్యప్రదేశ్‌లో నలభైయేడు, ఉత్తరాఖండ్‌లో ఇరవైఆరు, కర్ణాటకలో పదమూడు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు, తెలంగాణలో ఒకటి ప్రాణాలు కోల్పోయినట్లు అధికార లెక్కలే వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మూడువేలకుపైగా పెద్దపులులు ఉన్నాయని రెండేళ్ల క్రితం చేసిన సర్వేలో వెల్లడైంది. పాలక పెద్దలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. వన్యప్రాణుల అంతర్ధానానికి కారణాలు తెలియనివి కావు. అవసరం అనుకుంటే చట్టాన్ని సవ రించి మరింత కట్టుదిట్టంగా అమలు చేయాలి. అడవు లను, వన్యప్రాణులను పర్యవేక్షించి, కాపాడాల్సిన అధి కారుల కార్యాలయాలను నగరాలకు పరిమితం చేయ కుండా ఆయా ప్రాంతాలకు తరలించాలి. ఇతర దేశాల నుండి పులులను తీసుకురావడం మంచిదే. కానీ మన దేశంలో ఉన్న పులులకు భద్రత కల్పించి వాటి ప్రాణాలు కాపాడాల్సిన గురుతర బాధ్యత పాలకులపై ఉంది.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

భగవద్భక్తి పుస్తకాలు చదవడం వల్ల రాదు. చదివి ఎవరూ పారమార్థికులు కాలేరు. అందులో చెప్పబడినట్టి ధర్మాలు ఆచరిస్తేనే సార్థకత.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



### ప్రహరీల నిర్మాణం పూర్తి చేయాలి

ఏపిలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రెండు విడతలుగా మనబడి నాడు నేడు కార్యక్రమం చేపట్టారు. మొదటి విడతలో చేపట్టిన పనులలో పాఠశాల ప్రహరీ గోడలు నిర్మాణం పూర్తికాబడ్డాయి. రెండోవిడత పనులలో కొన్ని పాఠశాలల్లో ప్రహరీ నిర్మాణం పనులు ప్రారంభించనేలేదు. కొన్నిచోట్ల అసంపూర్తిగాఉన్నాయి. దీంతో పాఠశాలలురాత్రి సమయాలలో అసాంఘిక కార్యకలాపాలకు, విషపురుగుల సంచారానికి ఆవాసాలుగా మారాయి. బడి పరిసరాలు ఆవులు, గేదెల మలమూత్రాలతో అపరిశుభ్రంగా తయారవుతున్నాయి. వాటిని శుభ్రం చేయడం ఆయాలకు కష్టతరంగా ఉంటుంది. త్వరితగతిన ప్రహరీల నిర్మాణం పూర్తి చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరు జిల్లా

### బిల్లుకు వ్యతిరేకం

దేశంలోని అన్ని రాష్ట్ర అసెంబ్లీలకు, పార్లమెంటుకు 2029 నుండి ఒకేసారి ఎన్నికను జరగాలని ఒన్ నేషన్ఒన్ ఎలక్షన్ (వీవీవీని) పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లునువ్యతిరేకించింది. 1951-52 నుండి జమిలి ఎన్నికలు నిర్వహించినా దాని వల్ల ఏర్పడిన సమస్యల వలన తిరిగి 1971 నుంచి పాత పద్ధతికే వెళ్ళవలసి వచ్చింది. జమిలి ఎన్నికలవలన ఖర్చు చాలాతగ్గడం మాటనిజమే. కాని మధ్యలో రాజ్యాంగ సంక్షోభమో లేక అభిశంసన వల్ల ప్రభుత్వం పతనమయ్యే పరిస్థితి వస్తే రాష్ట్రపతి పాలన విధిస్తారా లేక మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారా లేక మిగిలిన కాలాన్ని ప్రభుత్వాన్ని పడగొట్టిన పార్టీకి పట్టం గడతారా?

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### విలువలకు ప్రాధాన్యం

నేటి సమజంలో అన్నీ రంగాల్లో విలువలు తరుగుతున్నాయి. విద్యా వ్యాపారం రాజనీతి అనుబంధాలు విలువల లేమితో కొట్టుమిట్టాడుతున్నవి. అవినీతి సొమ్ముతో సంపాదించిన తండ్రి కొడుక్కి నీతి గల విద్య ఇవ్వలేడు. అలాగే విలువలులేనివిద్యను అభ్యసించిన విద్యార్థిఉత్తమవిద్యార్థి ఉత్తమపౌరుడు కాలేడు. కుటుంబ బాంధవ్యాలలో సైతం విలువలు దిగజారుతున్నాయి. సమాజమైన విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సెకితో ఒప్పందం రద్దు చేసుకోవాలి!

గత వైకాపా ప్రభుత్వం సోలార్ విద్యుత్ సరఫరా కోసం సెకి సంస్థతో చేసుకున్న ఒప్పందంలో అవినీతి చోటు చేసుకోవటమే కాకుండా రాష్ట్రానికి అధికమొత్తంలో భారంపడుతుంది. ఒప్పందం రద్దు చేయకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ వ్యవహారంలో కేంద్రంఒత్తిడికి తలొగ్గినట్లు ప్రజలు భావించే ప్రమాదం ఉంది? గతంలో ప్రత్యేక హోదా విషయంలో కూడా చంద్రబాబు నాయుడు అనవసరంగా అపఖ్యాతి పాలయ్యారు? ఒప్పందం రద్దు చేసుకుంటే చెల్లించవలసిన పరిహారం న్యాయస్థానంలో తేల్చుకోవచ్చు! ఒప్పందమే అవినీతి అయినప్పుడు షరతులకు చట్టబద్ధత లేదు? అవినీతిని అంతమొందించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ప్రమాదాలకు మద్యమే కారణం

యువత ద్విచక్ర వాహనాలను నడపడంలో మితిమీరిన వేగం, మద్యం మత్తులో నడపడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం పరిపాటిగా మారింది. ఇటీవల యువత సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్‌రూట్, ఓవర్‌టేక్ చేయడం, నిర్లక్ష్యంగా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్‌చేస్తూ నిండుప్రాణాలు బలిపెట్టుకుంటున్నారు. కుటుంబాలకు, ఆత్మీయులకు దు:ఖాన్నిమిగుల్చుతున్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న సంఘటనలు ఇటీవల ఎక్కువయ్యాయి అనిపలు నివేదికలు తెలియజేస్తున్నాయి. ఉరుకుల పరుగుల జీవితంలో వేగానికున్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. దేశంలో ఏడాదికి సగటున 1.78లక్షల మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, అందులో 60మంది 18నుంచి 34 ఏళ్లలోపు వారేనని సాక్షాత్తూ కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి ఇటీవల లోక్‌సభలో వెల్లడించారు.

-సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### పెన్షన్ మంజూరులో జాప్యం

ఏపి ప్రభుత్వం తాజాగా ఒంటరి చిన్నార్లకు పోషణ కర్తలకు పెన్షన్ ఇవ్వాలనే సంకల్పం చాలా విలువైనది. కేంద్ర ద్వారా పూర్తి సాయం అందలేని వారికి ఈ పథకం ఒక వరం. అయితే పెన్షన్ మంజూరులోపోషణ కర్తృధ్రువీకరణ నియమాలు అమలు జాగ్రత్తలతో చేయాలి. చిన్నారుల ఆహారం కోసం, ప్రభుత్వం ఇచ్చేది పూర్తిగా సద్వినియోగంకావాలి. ఆ చిన్నారుల చదువును, పోషణ కూడా గుర్తించి వాటిని పొడిగించడం మంచిది.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యమేనా?

**జమిలిగా ఎన్నిక నిర్వహించినప్పుడు కేంద్రంలో లేదా రాష్ట్రాలలో రాజకీయ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లభించక, హంగ్ ఏర్పడితే ఆ తర్వాత రాజకీయ పార్టీ మధ్య సఖ్యత కుదరకపోయినా మరల కొన్నినెలల వ్యవధిలోనే ఎన్నికల నిర్వ హించాల్సి వస్తుంది. ఆ విధంగా ఎన్నికలు నిర్వహించడానికి కోవింద్ కమిటీ కూడా దీనికి అభ్యంతరం చెప్పలేదు. ఈమాత్రం దానికి "ఒకటే దేశం.. ఒకటే ఎన్నికలు" అనే నినాదానికి విలువ ఏముంటుంది? ప్రస్తుతం ఒక్కొక్కరాష్ట్రానికి ఒక్కొక్కసారి ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు జమిలిగా ఎన్నికలు నిర్వహించాలనే కారణంతో కేంద్రం రాష్ట్రపతి పాలన ద్వారా రాష్ట్రాలను స్వాధీనం చేసుకొంటే భారతీయ ఫెడరల్ స్వభా వానికి విరుద్ధమవుతుందని ఇండియా కూటమి నేతలంటున్నారు.**



అన్నవరపు బ్రహ్మయ్య

దేశమంతా ఒకేసారి కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు ఒకేసారి ముందస్తుగా జమిలిగా ఎన్నికలకు సంబంధించిన రెండుబిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత బిల్లులను జాయింట్ పార్లమెంటు కమిటీకి అప్పగించారు. పార్లమెంటు కమిటీ ఎటువంటి నివేదిక సమర్పిస్తుంది, ఎంతకాలంలో సమర్పిస్తుంది అనే ప్రశ్నలకు ఇప్పట్లో సమాధానం లభించే అవకాశంలేదు. అసలు ఈబిల్లులకు రాజ్యసభలో ఆమోదం లభిస్తుందా? జమిలి ఎన్నికలు ఆచరణ సాధ్యమేనా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఎన్నికలకు ముందే భారతీయ జనతాపార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొంది. ఒకే దేశం, ఒకేసారి ఎన్నికలు అనే నినాదం మేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన ఏర్పాటైన అత్యున్నతస్థాయి కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం జమిలిగా ఎన్నికలు నిర్వహించాలంటే రాజ్యాంగానికి 15 సవరణలను చేయాల్సి వుంటుందని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. మొదటిగా రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలో కొత్త ఆర్టికల్ 82ఎని చొప్పించాలి. అదేవిధంగా జమిలిగా ఎన్నికలు నిర్వహించడానికి పార్లమెంటుకు వున్న అధికారానికి సంబంధించిన ఆర్టికల్ 327ను మరింత విస్తృత పర్చాల్సి వుంటుంది. మొత్తంగా జమిలి ఎన్నికలు జరగాలంటే రాజ్యాంగాన్ని సవరించడానికి రెండు రకాల బిల్లులు ప్రవేశపెట్టాల్సి వుంటుంది. మొదటి బిల్లు ప్రకారం లోక్‌సభ, రాష్ట్రాలలోని అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే విధంగా లోక్‌సభతోపాటు రాజ్యసభలో కూడా తీర్మానం చేయాల్సి వుంటుంది. అయితే ఇందుకు నిమిత్తంచేసే రాజ్యాంగ సవరణకు రాష్ట్రాలఅసెంబ్లీల తీర్మానం అవసరం లేదు. ఇక రెండో బిల్లు విషయానికి వస్తే లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు స్థానిక సంస్థలకు అంటే మున్సిపాలిటీలు, పంచాయతీలకు కూడా ఎన్నికలు జరిగే విధంగా తీర్మానం చేయాల్సి వుంటుంది. ఈ బిల్లుకు మాత్రం మొత్తం రాష్ట్రాలలో సగానికిపైగా రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాల్సి వుంటుంది. ఇక్కడ గమనించాల్సిన అంశం ఏమిటంటే జమిలి ఎన్నికలద్వారా అన్నిరకాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించాలని చెబుతున్నప్పటికీ లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి దఫాగా, మున్సిపాలిటీలు, పంచాయతీలకు 100రోజుల తర్వాత రెండో దఫాగా ఎన్నికలు జరుగుతాయి. కాబట్టి ఒకేసారి అనేపదానికి అర్థం లేకుండాపోతుంది. ఇదే సమయంలో ముందు జరిగిన ఎన్నికలలో ఏ పార్టీ అధికారంలోకి వస్తే రెండో దఫా జరిగే మున్సిపాలిటీలు, పంచాయతీల ఎన్నికలలో ఆయాపార్టీలకు చెందిన నాయకులే విజయం సాధించే అవకాశం వుంటుంది. అంతేకాకుండా జమిలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, రవాణా సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలకు సంబంధించిన ప్రశ్నలకు ప్రభుత్వం లేదా ఎన్నికల కమిషన్ వద్ద సరైన సమాధానం లేదు. ఆర్టికల్ 83, ఆర్టికల్ 172, ఆర్టికల్స్ 83(4), 172(4) ప్రకారం జమిలి ఎన్నికలు నిర్వహించిన తర్వాత హంగ్ హౌస్, అవిశ్వాస తీర్మానం వంటి అనుకోని పరిస్థితుల్లో మరల ఎన్నికలు నిర్వహించాల్సిందే. అంతేకాకుండా లోక్‌సభ లేదా రాష్ట్ర అసెంబ్లీలకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించాల్సివస్తే మధ్యంతరఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పూర్తి అయిదు సంవత్సరాలు కాకుండా మధ్యంతర ఎన్నికలకు ముందున్న ప్రభుత్వం ఎంత కాలం అధికారం అధికారంలో వుందో అంతకాలం మినహాయించి మిగిలిన కాలం మాత్రమే అధికారంలో వుండే విధంగా రాజ్యాంగ సవరణ చేయాల్సివుంటుంది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలతోపాటు మునిసిపాలిటీ, పంచాయతీల ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడానికి అవసరమైన చట్టాలను రూపొందించడానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చే విధంగా రాజ్యాంగంలో కొత్తగా ఆర్టికల్ 324ఎని ఏర్పాటుచేయాల్సి




వుంటుంది. మూడంచెల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకుభారత ఎన్నికల సంఘం రాష్ట్రాల ఎన్నికల కమిషన్‌తో సంప్రదించి ఒకే ఓటర్ల జాబితాతోపాటు ఓటర్లకు ఒకే గుర్తింపు కార్డును రూపొందించుకోవాల్సివుంటుంది. ఈమేరకు చేసే రాజ్యాంగ సవరణకు పార్లమెంటుతోపాటు దేశంలోని సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాల్సి ఉంది. ఇండియా కూటమిలో వున్న కాంగ్రెస్, డి.ఎం.కె., ఆప్, సిపిఎం, సిపిఐ వంటి 10 పార్టీలు నిర్ద్వందంగా జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఎన్.డి.ఎ. కూటమిక్ రాజ్యసభలో మూడింట రెండొంతల మెజారిటీ లేదు. నిజానికి లోక్‌సభలో కూడా బిజెపికి మూడింట రెండొంతుల మెజారిటీ లేదు. కానీ, అనూహ్యంగా ఎన్డీయే కూటమి భాగస్వామిపక్షాలలో బిజెపి, అన్నా డిఎంకె, శివసేన, బిజూ జనతాదల్ వంటి 8పార్టీలతోపాటు తెలుగుదేశం పాటు మద్దతు ప్రకటించడంతో లోక్‌సభలో బిల్లుల ప్రవేశానికి మూడింట రెండొంతుల మెజారిటీ లభించింది. కానీ బిజెపి ప్రభుత్వం ఇందుకు ఎన్నికల సంస్కరణలు, అభివృద్ధి అనే పదాలను ముందుకు తెస్తోంది. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో అన్నిసంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ప్రతిపాదన ఆచరణ సాధ్యమేనా? ఈ ప్రతిపాదనలో రాజకీయం కోణం వుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మనది ఫెడరల్ వ్యవస్థ, పార్లమెంటు తరహా పాలనా వ్యవస్థ. రాష్ట్రాలకు స్పష్టమైన అధికారాలు వున్నాయి. ఈ స్థితిలో జమిలిగా ఎన్నికలు నిర్వహించడానికి ఒకసారికి వీలు కలుగుతుందేకాని ప్రతిసారి జమిలిగా ఎన్నికలు నిర్వహించడం అసాధ్యమనే చెప్పాలి. అయినా జమిలిగా ఎన్నికలు నిర్వహించాలనే మోడీప్రభుత్వ నిర్ణయంలో అభివృద్ధి కంటే రాజకీయ వ్యూహమే కనిపిస్తోంది. గత చరిత్రను గమనిస్తే 1955లో 1962 పార్లమెంటు, అసెంబ్లీలకు జమిలిగానే ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణాల నేపథ్యంలో క్రమంగా ఎన్నికల వేరుపడిపోయాయి. మన రాజ్యాంగం ప్రకారం ప్రధాన మంత్రి తన కేబినెట్ ద్వారా లోక్‌సభను రద్దు చేసి, మరల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రపతిని కోరే హక్కు వుంది. 1977 సంవత్సరంలో జనతాపార్టీ అధికారంలోకి రావడం, ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో మూడేళ్లలోపుగానే అప్పటి ప్రధాన మంత్రిచంద్రశేఖర్ ప్రభుత్వం లోక్‌సభ రద్దుచేయగా, మరల మధ్యంతర ఎన్నికలు జరిగాయి. అదే విధంగా రాజకీయపార్టీల బలాబలాలలో మార్పులు జరిగి అధికారంలోవున్న రాజకీయపార్టీ మెజారిటీ కోల్పోయే పక్షంలో మెజారిటీ వున్నమరో రాజకీయపార్టీకి రాష్ట్రపతి ఆహ్వానం పలుకుతారు. ఆ పార్టీకూడా బలాన్ని నిరూపించుకోలేక గందరగోళ పరిస్థితి ఏర్పడినప్పుడు కూడా రాష్ట్రపతిలోక్‌సభను రద్దుచేసి మరల ఎన్నికలు నిర్వహించవచ్చు. ఈ ప్రకారం చూస్తే 1977లో జరిగిన 6వ జనరల్ ఎన్నికలు, 1989లో జరిగిన 9వ జనరల్ ఎన్నికలు, 1998లో జరిగిన 12వ జనరల్ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన పార్టీలు పూర్తి కాలంపాలన చేయకుండానే రద్దయ్యాయి. ఆంధ్రప్రదేశ్లో 1983లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లు కూడా గడవ కుండానే నాటిముఖ్యమంత్రి ఎన్.టి. రామారావుపై ఆయన మంత్రివర్గంలో మంత్రిగావున్న నాదెళ్ల భాస్కరరావు తిరుగుబాటుచేసి నాడుకేంద్రంలో అధికారంలో వున్న కాంగ్రెస్పార్టీ సహకారంతో ప్రభుత్వం ఏర్పాటు చేయడం, ఆతర్వాత ఎన్టీఆర్కు మద్దతుగా వచ్చిన ప్రజాఉద్యమానికి తలవంచిన కేంద్రప్రభుత్వం నెలరోజుల వ్యవధిలోనే మరల ఎన్టీఆర్కు అధికారం అప్పగించడం అందరికీగుర్తుండే వుంటుంది. రెండోసారి అధికారంచేపట్టిన నాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు 1985లో అసెంబ్లీని రద్దుచేసి మధ్యంతర ఎన్నికలకు ఆహ్వానం పలికారు. ఇటువంటి పరిస్థితులుతమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రవంటి రాష్ట్రాలలో కూడాతలెత్తాయి. తాజా ప్రతిపాదిస్తున్న జమిలి ఎన్నికల బిల్లులకు ఆమోదంలభిస్తే రాష్ట్రాలకుచెందిన ఈ అధికారం లేకుండాపోతుందని ఇండియా కూటమికి చెందిన పార్టీలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. గత మూడుదశాబ్దాల అనుభవాలను పరిగణలోకి తీసుకొంటే కేంద్రంలో రాజకీయ పార్టీలకూటములే అధికారంలో వున్నాయి. జమిలిగాఎన్నిక నిర్వహించినప్పుడు కేంద్రంలో లేదా రాష్ట్రాలలో రాజకీయ పార్టీలకు స్పష్టమైన మెజారిటీ లభించక, హంగ్ ఏర్పడితే ఆతర్వాత రాజకీయ పార్టీ మధ్య సఖ్యత కుదరకపోయినా మరల కొన్నినెలల వ్యవధిలోనే ఎన్నికల నిర్వహించాల్సి వస్తుంది. ఆ విధంగా ఎన్నికలు నిర్వహించడానికి కోవింద్ కమిటీ కూడా దీనికి అభ్యంతరం చెప్పలేదు. ఈమాత్రం దానికి "ఒకటే దేశం.. ఒకటే ఎన్నికలు" అనే నినాదానికి విలువ ఏముంటుంది? ప్రస్తుతం ఒక్కొక్కరాష్ట్రానికి ఒక్కొక్కసారి ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు జమిలిగా ఎన్నికలు నిర్వహించాలనే కారణంతో కేంద్రం రాష్ట్రపతి పాలన ద్వారా రాష్ట్రాలను స్వాధీనం చేసుకొంటే భారతీయ ఫెడరల్ స్వభావానికి విరుద్ధమవుతుందని ఇండియా కూటమి నేతలంటున్నారు. ●

# నిర్బంధ విద్య అమలు చేస్తేనే మేలు

దండంరాజు రాంచందర్ రావు

విద్యా హక్కు చట్టం 6 నుంచి 14 ఏళ్ల పిల్లలకు ఉచిత మరియు సార్వత్రిక విద్యను అందించలేదని లోక్‌సభలో సమర్పించిన గణాంకాల ద్వారా వివరించడం జరిగినది. 2024-25 మొదటి ఎనిమిది నెలలకు 1.17 మిలియన్ల మంది పిల్లలు బడులకు వెళ్లడం లేదు పథకాలు, విధానాలు ఉన్నప్పటికీ, దేశ విద్యావ్యవస్థలో పిల్లల చదువులకు దూరంగా ఉంటూ ఒక అస్థిరమైన సమస్యగా మిగిలిపోతున్నట్లు వివిధ నివేదికల ద్వారా తెలుస్తుంది. జీవనోపాధి కోసం తరచుగా ప్రజలు ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి వెళ్తున్నందువలన చదువులకు దూరంగా ఉంటున్నారు ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ జార్ఖండ్ అస్సాం రాష్ట్రాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నందు వలన దాదాపు 60 వేల మంది పిల్లలు చదువుకు దూరంగా ఉంటున్నారు. చదువు నేర్చుకోవడంలో నష్టంతో మాత్రమే కాకుండా పేద సంపాదన నైపుణ్యాల వల్ల కూడా బాధపడుతున్నారు. ఇది పేదరికం సామాజిక శక్తి చక్రబంధాన్ని శాశ్వత పరుస్తున్నది. జాతీయ నమూనాసర్వే నివేదిక ప్రకారం 2017-18లో 12.4 మంది పిల్లలు బడికి దూరంగా ఉన్నారు. బాలికలు బాగా రాణిస్తున్నారనే లెక్కలు ఉన్నప్పటికీ బాలుర కంటే ఎక్కువ మంది బాలికలు అగ్రవర్ణాలు ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుండి వచ్చిన పిల్లల కంటే వెనుకబడిన లేదా వెనుక బడిన తరగ తుల పిల్లల కంటే ఎక్కువ మంది బాలికలు నగరాల్లో కంటే గ్రామాల్లో ఎక్కువ మంది ఉన్నారు. గిరిజన కుటుంబాలకు చెందిన బాలికలు ఎక్కడైనా అధ్వాన్నంగా ఉన్నప్పటికీ, దక్షిణాది కంటే ఉత్తర, పశ్చిమ ప్రాంతాలలో ఎక్కువ మంది బాలికలు సంపాదించడానికి లేదా ఇంట్లో సహాయం చేయడానికి మిగిలిపోతున్నారు. గృహ పని వ్యవసాయం తయారీ రంగాలు అత్యంత ప్రజాదరణ పొందిన రంగాల్లో పనిచేస్తూ వచ్చిన సంపాదనతో జీవన యానం సాగిస్తుంటారు పాఠశాలలు చాలా దూరంలో ఉన్నందున లేదా సరైన పారిశుద్ధ్య సౌకర్యాలు లేనందున ఆడపిల్లలు వివాహ చేసు కుంటున్నారు లేదా ఇంట్లోనే ఉంటున్నారు. దీనికి ప్రధాన కారణం విద్య పట్ల ఆసక్తి లేకపోవటం పేదరికం వెనుక బాటుతనం సున్నితమైన నిర్వహణ నిమగ్నమైన బోధన ద్వారా పరిష్కారం చేయాలి. బాలికలకు అనువైన మౌలిక సదుపాయాలు సురక్షితమైన ప్రయాణాన్ని కూడా ఏర్పాటు చేయాలి. పిల్లలు పని చేయకుండా నిరోధించడానికి ఫౌండేషన్ లెర్నింగ్ ప్రాముఖ్యత గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ద్వారా సాధ్యమవుతుంది. బాలకార్మికులు లేదా మైనర్ వివాహాలకు వ్యతిరేకంగా లేదా విద్యా హక్కుపై చట్టాలు చేయడం, పిల్లలను లేదా వారి తల్లిదండ్రులను పాఠశాలలను వదిలివేయకుండా ఆపడానికి నిర్బంధ విద్య పట్ల అవగాహన కల్పించేవిధంగా చర్యలు చేపట్టాలి. పిల్లలకు అన్నిరకాల వసతులు కల్పించి కాలానుగుణమైన నిర్ణయాలు

# ప్రణాళికా బద్ధంగా పట్టణాభివృద్ధి జరగాలి

మేకిరి దామోదర్

జమన దేశంలో నగరాలు, పట్టణాలు సుస్థిర అభివృద్ధిని సాధించి ఆహ్లాదకర జీవనానికి ఉపాధి, ఉద్యోగాల కల్పనకు నెలవులుగా బాసిల్లాల్సి ఉంది. కానీ ప్రభుత్వాల అలక్ష్యం పట్టణ స్థానిక సంస్థ దౌర్బల్యం, యంత్రాంగం ఉదాసీనత, వ్యవస్థీకృత అవినీతి మూలంగా ఇవి జీవకళను కోల్పోతున్నాయి. ఒకవైపు ఆదాయాలు కొరత, మరో వైపు కిక్కిరిసిన జనసాంద్రతతో పట్టణాలు, నగరాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వీటికి తోడ్పాటు నివ్వాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు, రాజ్యాంగ ద్వారా కల్పించబడిన అధికారుల విభజన, స్వేచ్ఛ కల్పించా లి. బడ్జెట్లో నిధుల వాటాలు పెంచాలి. తద్వారా మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది. వ్యవస్థాగత నిర్లక్ష్యం మూ లంగా చెరువులు, నాళాలు కబ్జాల కారణంగా కొద్దిపాటి వర్షాలకు, వానాకాలంలో వరద నీరు ముంచెత్తడంతో పట్ట ణాలు, నగరాలు జనావాసాలకు వరద నీరు ముంచేస్తుంది. దీనితో కాలనీలు, రోడ్డులు జలదిగ్బంధంలో చిక్కుకుంటున్నా యి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అక్రమ నిర్మాణాలు, నాలాల ఆక్రమణలతో పట్టణ, నగర ప్రజల్ని ఎప్పుడు ఎక్కడ ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అనే అంతుపట్టని వాతావరణం కనిపిస్తుంది. అలాగే గుట్టలుగా పేరుకుపో తున్న ఘనవ్యర్థాలు నానాటికి తీవ్రతరమవుతున్నాయి. జల, వాయు కాలుష్యంతో ప్రజా జీవితం అనారోగ్యాల పాలవు తుంది. ప్రణాళిక బద్ధమైన పట్టణీకరణతోనే ప్రజాజీవితాలు మెరుగుపడటంతోపాటు ప్రగతి ప్రస్థానం చురుగ్గా ముందు సాగుతుంది. పర్యావరణాన్ని దెబ్బతీయని రీతిలో వనరుల ను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, సంపదను సృష్టించడం తద్వారా అభివృద్ధికి నాందిగా మారుతాయి. అంతేకాదు దేశంలోని గ్రామీణ ప్రజల జీవితాలు ఆర్థిక ఒడిదుడుకులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల అన్వేషణలో పట్టణాలు, నగరాల బాట పట్టుచున్న వారి సంఖ్య నానాటికి పెరిగిపోతుంది. ఈ వలసలతో పట్టణ భారతం జనాభా రాబోయే కాలంలో 90 కోట్లకు చేరుతుందని పరిశీలనలు వెల్లడిస్తున్నాయి. ఈ క్రమంలో పట్టణాల గ్రామాల మధ్య అభివృద్ధిలో సమతూకం పాటించాలి. పట్టణా(నగరా)ల్లో పెరుగుతున్న జనాభా తగినట్లుగా వసతులు కల్పన పై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి. అప్పుడే పట్టణాల తలరాత మార్చగలరు. దేశవ్యాప్తంగా నగర, పట్టణ స్థానిక సంస్థల్లో పరిస్థితులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఆందోళన వ్యక్తం చేస్తుంది. వనరులకు వ్యయానికి మధ్య తీవ్ర అంతరాన్ని కాగ్ ఎత్తి చూపింది. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని పట్టణ స్థానికసంస్థల్లో ఈ అంతరం 42 శాతంగా ఉందని గుర్తించింది. ఇవి చేసే వ్యయంలో 29



శాతం మాత్రమే ప్రణాళిక బద్ధమైన అభివృద్ధి పనికి వెళ్తున్నదని వివరించింది. వీటిలో పనిచేసే సిబ్బందిలో సగటున 37శాతం ఖాళీలు ఉన్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతోసహా 18 రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఉంది. మనదేశంలో పట్టణ స్థానిక సంస్థల అధికారాన్ని కల్పించే 74వ రాజ్యాంగ సవరణ 1993లో అమల్లోకి వచ్చింది. అయితే, 31ఏళ్ల తర్వాత కూడా ఈ 18 రాష్ట్రాలు ఈ చట్టాన్ని పూర్తిగా అమలు చేయడం లేదని కాగ్ గుర్తించింది. 18 రాష్ట్రాల్లో 74 వ రాజ్యాంగ సవరణ అమలు విషయంలో ఆడిట్ నివేదికల కంపెండియంను కాగ్ ఇటీవల విడుదలచేసింది. తెలంగాణ, ఏపీలతోపాటు అస్సాం, ఛత్తీస్గఢ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, ఝార్ఖండ్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిస్సా, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మొత్తం 393 పట్టణ స్థానిక సంస్థ(యూఎల్ఎస్ జీ)లను ఇది కవర్ చేసింది. కాగ్ సమాచారం ప్రకారం పట్టణ సంస్థలు సగటున 32శాతం రెవెన్యూ సొంతంగా సమకూర్చుకుంటున్నాయి. మిగతాది, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వస్తుంది. సంస్థల ప్రస్తుత వ్యయంలో 29 శాతం మాత్రమే అభివృద్ధి పనులకు వెళ్తున్నాయి. ఇక వీటిలో సిబ్బంది కొరత కూడా ఆందోళన కలిగిస్తున్నది. పట్టణ స్థానిక సంస్థల్లో మంజూరైన పోస్టుల్లో 37శాతం ఖాళీలు ఉన్నాయి. 16 రాష్ట్రాల్లోని పట్టణ సంస్థలకు నియామకాల విషయంలో ఎలాంటి అధికారం లేకపోవడంగమనార్హం. 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రాలు, పట్టణ స్థానిక సంస్థలకు 18పనులను పంపిణీచేయాలి. అందులో పట్టణ ప్రణాళిక, భూమి వినియోగం, నిర్మాణ నియంత్రణ, నీటి సరఫరా, ఆర్థిక, సామాజిక అభివృద్ధి ప్రణాళిక, ప్రజారోగ్యం వంటివి ఇందులోఉంటాయి. అయితే ఈ 18 పనుల్లో 17పనులు పంపిణీ జరిగిందని కాగ్ గుర్తించింది. ఛత్తీస్గఢ్, హర్యానా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మణిపూర్, ఒడిస్సా, పంజాబ్, త్రిపుర వంటి 9 రాష్ట్రాల్లో పూర్తిగా 18 పనులు పంపిణీ జరిగింది. పట్టణ ప్రణాళిక, అగ్నిమాపక సేవలు అనేవి చట్టం చేత తక్కువగా పంపిణీ చేయబడిన విధులుగా కాగ్ చెప్పింది. రాష్ట్రాలు 74వ రాజ్యాంగ సవరణకు సంబంధించిన 'స్ఫూర్తి' గ్రహించలేదని కాగ్ వివరించింది. పట్టణ స్థానిక సంస్థలకు అప్పగించబడిన విధుల్లో నాలుగు మాత్రమే పూర్తిగా స్వయం ప్రతిపత్తితో ఉన్నాయని పేర్కొన్నది. ప్రణాళిక వంటి కీలకమైన విధుల్లో రాష్ట్రాలు పట్టణ స్థానికసంస్థలను భాగస్వామ్యంచేయాలని కాగ్ సిఫారసుచేసింది. ప్రభుత్వాలు ఇన్నాళ్ల నిర్లక్ష్యం రాజకీయ గ్రహణం వీడి పట్టణాల తలరాతలను మార్చే విధంగా, పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా ప్రణాళిక బద్ధమైన అభివృద్ధికి బాటలు వేయడానికి ఆధునిక సాంకేతికత సాయంతో అక్రమ కట్టడాలను, చెరువులను, నాళాలను ఆక్రమణలను పటిష్టమైన విధానాలతో రాజకీయా లకతీతంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. సామాజిక ప్రగతికి చీడపీడైన అవినీతికి తావు లేకుండా పట్టణ స్థానిక సంస్థలు ప్రగతిబాట పడితేనే నగర భారతం ఆహ్లాదకర మైన, ఆరోగ్యవంతమైన నివాసయోగ్యంగా మారుతాయి. ఈ పరిస్థితులు రాత్రికి రాత్రే వచ్చినవి కావు. అలా అని వెనువెంటనే పరిష్కరించేవి అంతకన్నా కావు!. గ్రామీణ పట్టణ ప్రాంతాల ప్రగతిలో సమతూకం పాటించడంలో

# అమెరికాకు మళ్లీ షట్‌డౌన్ గండం



## ఎలాన్‌మస్క్ డెరెక్షన్‌లో డొనాల్డ్ ట్రంప్ నటన!

**వాషింగ్టన్, డిసెంబరు 19:** అధికార మార్పిడికి సిద్ధమవుతున్న అగ్రరాజ్యం అమెరికాలో మళ్లీ ఆర్థిక ప్రతిష్టంభన తలెత్తింది. క్రిస్మస్ సమయంలో షట్‌డౌన్ ముప్పును తప్పించేందుకు ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ద్వైపాక్షిక ప్రణాళికను కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హఠాత్తుగా తిరస్కరించారు. దీనిపై తప్పనిసరిగా చర్చ జరిగేలా చూడాలని స్పీకర్ మైక్ జాన్సన్, రిపబ్లికన్ చట్టసభ్యులకు సూచించారు. ఫెడరల్ ప్రభుత్వం నిధులు తరుగుతున్నవేళ ఈ అనూహ్య పరిణామంతో కార్యకలాపాలు స్తంభించిపోయే పరిస్థితి నెలకొంది. అయితే, ట్రంప్ ఈ నిర్ణయం వెనక ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ప్రభావం ఉన్నట్లు తెలుస్తోంది. బైడెన్ ప్రభుత్వం తీసుకొచ్చిన నిధుల ప్లాన్‌లో ఖర్చులు భారీగా పెరిగాయంటూ మస్క్ సామాజిక మాధ్యమాల వేదికగా పోస్ట్ చేశారు. 1500 పేజీల ఈ బిల్లు మంగళవారం రాత్రి బయటకు రాగానే టెస్లా అధినేత దీనిపై స్పందించారు. 'దీన్ని ఆమోదించకూడదు' అని రాసుకొచ్చారు. ఈ బిల్లుపై ఓటు వేసే చట్టసభ్యులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పరోక్షంగా హెచ్చరిక చేశారు. ఈ పోస్టు పెట్టిన కొద్ది గంటలకే ట్రంప్ దీనిపై రిపబ్లికన్ నేతలకు అల్టిమేటం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది.

వాస్తవానికి ప్రభుత్వ కార్యకాలాపాలు యధావిధిగా కొనసాగాలంటే ఈ ద్రవ్య వినిమయ బిల్లుకు శుక్రవారంలోగా ఆమోదం లభించాలి. ఈ నేపథ్యంలో బుధవారం దీనిపై ట్రంప్, తన కాబోయే ఉపాధ్యక్షుడు జెడి వాన్స్‌తో కలిసి ఓ ప్రకటన విడుదల చేశారు. 'రిపబ్లికన్‌లు చాలా తెలివైనవారు' అని పేర్కొన్నారు.

ఈ బిల్లును ఆమోదించకూడదని, దీనిపై చర్చ చేపట్టాల్సిందేనని స్పీకర్ మైక్‌జాన్సన్, ఇరత రిపబ్లికన్ చట్టసభ్యులు గట్టిగా సూచించారు. దీంతోపాటు కొన్ని డిమాండ్లు కూడా తెరపైకి తెచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు ఈ బిల్లుపై ప్రతిష్టంభన నెలకొంది.

తాజాగా తీసుకొచ్చిన ఆర్థిక ప్రణాళికలో హారికేన్ బాధిత రాష్ట్రాలు, ఇతర ప్రకృతి విపత్తుల బాధితుల కోసం 100.4 బిలియన్ డాలర్లు విపత్తు సహాయ నిధి కింద కేటాయించారు. తాజా పరిణామాలపై డెమోక్రటిక్ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. 'ప్రభుత్వ కార్యకలాపాలు స్తంభించిపోవాలని రిపబ్లికన్లు కోరుకుంటున్నారు. అలా జరిగితే యావత్ అమెరికన్లు ప్రతిరోజూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. తన విజయంలో కీలక పాత్ర పోషించిన ఎలాన్ మస్క్‌కు ట్రంప్ తన కొత్త పాలకవర్గంలో కీలకపదవి అప్పగించిన విషయం తెలిసిందే. ప్రభుత్వ వ్యవస్థలో సమూల మార్పులే లక్ష్యంగా తీసుకురాబోతున్న డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ (డిఓజిఇ)కు సంయుక్త సారథిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఇంకా ఈ బాధ్యతలు చేపట్టకముందే ట్రంప్ నిర్ణయాలను మస్క్ నియంత్రిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.



# రాహుల్‌గాంధీపై హత్యాయత్నం కేసు పెట్టాం - బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపి రాహుల్‌గాంధీపై బిజెపి హత్యాయత్నం కేసు పెట్టింది. గురువారం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన తోపులాటలో రాహుల్‌గాంధీ తోయడం వల్లే తమ ఇద్దరు ఎంపిలు గాయపడ్డారని బిజెపి ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి రాహుల్‌గాంధీపై కేసు పెట్టింది. 'మా పార్టీ రాహుల్‌గాంధీపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాడి చేయడంతోపాటు దాడికి ప్రేరేపించారని ఫిర్యాదు చేశాం. నిరసన సమయంలో ఏం జరిగిందో ఎంపిలు ఇప్పటికే చెప్పారు' అని బిజెపి నేత అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. 'రాహుల్ వైఖరి ఆమోదయోగ్యమైంది కాదు. అలాగే నేర పూరితమైంది కూడా. అందుకే ఈ రోజు మేమంతా ఆయనపై ఫిర్యాదు చేశాం. పార్లమెంట్‌లోకి శాంతియుతంగా వెళ్లేందుకు భద్రతా సిబ్బంది ప్రత్యామ్నాయ మార్గాన్ని చూపించారు. ఆ దారిలో వెళ్లాలని పదేపదే అభ్యర్థించారు. కానీ రాహుల్ మాత్రం ఆ అభ్యర్థనను తిరస్కరించారు' అని మరో ఎంపి బన్సూరీ స్వరాజ్ చెప్పారు.

**అమిత్‌షా వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే : రాహుల్‌గాంధీ**

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మరల్చేందుకే బిజెపి రాహుల్‌గాంధీపై ఈ ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 'అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యలు చేశారు. అలాగే అదానీ అంశంపై చర్చ వారికి ఇష్టం లేదు' అని రాహుల్‌గాంధీ అన్నారు. ఖర్గే, రాహుల్‌గాంధీ గురువారం సాయంత్రం ఢిల్లీలో మీడియాలో మాట్లాడారు.




## సహజీవనం హైందవ సంప్రదాయానికి విరుద్ధం

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** హిందూ సాంప్రదాయంలో సహజీవనం తప్పుడు విధానమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఇది సమాజ సిద్ధాంతాలకు వ్యతిరేకం అన్నారు. స్వలింగ సంపర్కుల వివాహాలతో సామాజిక వ్యవస్థ దెబ్బతింటున్నదని ఆయన ఆరోపించారు. యూట్యూబ్ పోడ్‌కాస్ట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ బ్రిటన్‌లో అతిపెద్ద సమస్య సహజీవనమేనని పెళ్లిని వ్యతిరేకించడం పెద్ద సమస్యగా మారినట్లు ఇటీవలే బ్రిటన్ పార్లమెంట్‌కు వెళ్లినపుడు తమకు తెలిసిందన్నారు. ఒకవేళ మీరు పెళ్లిచేసుకోకపోతే అప్పుడు మీరెలా పిల్లల్ని కంటారని గడ్కరీ అడిగారు. ఒకవేళ పిల్లలు పుడితే వాళ్ల భవిష్యత్తు ఏంటి అని ఆయన ప్రశ్నించారు. సమాజ వ్యవస్థకు వ్యతిరేకంగా వెళితే అది ప్రజలపై ఎటువంటి ప్రభావం చూపుతుందని ప్రశ్నించామని గడ్కరీ అన్నారు. సమాజం తనంతటే తాను నిర్ణయాలు తీసుకుంటున్నదని కానీ దేశంలో లింగ నిష్పత్తి సమంగాఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకవేళ 1500 మంది మహిళలు వెయ్యిమంది పురుషులు ఉంటే అప్పుడు ఇద్దరు భార్యలకు పురుషులు అర్హులని ఆయన అన్నారు.

# రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సార్వభౌమత్వం కోల్పోయిన జర్మనీ



## రష్యా అధినేత పుతిన్ ఎద్దేవా

**మాస్కో, డిసెంబరు 19:** రెండో ప్రపంచయుద్ధం తర్వాత ఐరోపా దేశమైన జర్మనీ సార్వభౌమత్వాన్ని కోల్పోయిందని రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ ఎద్దేవా చేశారు. వార్షిక మీడియా సమావేశంలో మాట్లాడూ రష్యా యుద్ధంలో సాధించిన విజయాలను దాని ఆర్థిక వ్యవస్థే నిర్ణయిస్తుందని అభిప్రాయపడ్డారు. రష్యా జిడిపి వృద్ధి రేటు ఈ యేడాది 4 శాతంగా అంచనా వేయడంతో.. ఇన్నాళ్లూ దేశాన్ని ఆర్థికంగా అణచివేయాలని విదేశీ శక్తులు చేసిన ప్రయత్నాలు విఫలం అయ్యాయని ఆయన వెల్లడించారు. దేశంలో ఎన్నడూ లేని స్థాయిలో నిరుద్యోగం తగ్గుముఖం పట్టి కేవలం 2.3 శాతానికి చేరిందని చెప్పారు. చాలా పరిశ్రమలు బలమైన వృద్ధిని నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

ఐరోపా దేశాల ఆర్థిక వ్యవస్థలు నిద్రాణ దశలో ఉన్నాయని సంతృప్తి పడకూడదని.. మిగిలిన దేశాలు ముందడుగు వేస్తున్నాయన్నారు. దేశభక్తి అనేది గుండెల్లో ఉండాలని పుతిన్ పేర్కొన్నారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ సార్వభౌమాధికారాన్ని కోల్పోయిందని వ్యాఖ్యానించారు. రష్యా సైనికులు రోజుకు ఒక చదరపు కిలోమీటరు చొప్పున ఉక్రెయిన్ భూభాగాన్ని విముక్తి చేస్తున్నారని వెల్లడించారు. కర్స్క్ ప్రాంతంలో కీవ్ దళాలను తరిమి కొడుతున్నారని వ్యాఖ్యానించారు.

**ఉత్తర కొరియా క్షిపణులు వాడుతున్న రష్యా..**

ఉక్రెయిన్‌పై రష్యా దళాలు ఉత్తర కొరియా క్షిపణులను ప్రయోగిస్తున్నాయి. ఈ విషయాన్ని యుకెకు చెందిన కాన్‌ఫ్లిక్ట్ ఆర్మమెంట్ రీసెర్చ్ సంస్థ ఐరాస భద్రతా మండలికి వెల్లడించింది. జూలై, ఆగస్టులో ఉక్రెయిన్ భూభాగం నుంచి నాలుగు క్షిపణి శకలాలను సేకరించారు. ప్యాంగ్‌యాంగ్‌లో క్షిపణులు తయారుచేసి.. వాటిని ఉక్రెయిన్ యుద్ధంలో వాడుతున్నారనడానికి ఇదే తొలి ఆధారమని సదరు సంస్థ పేర్కొంది.

తాజాగా ఉక్రెయిన్ సరిహద్దుల్లో పోరాడుతున్న దాదాపు 100 మంది ఉత్తరకొరియా సైనికులు మరణించిన విషయాన్ని దక్షిణ కొరియా ధ్రువీకరించింది. ఈ విషయాన్ని సియోల్ చట్టసభ సభ్యుడు ఒకరు వెల్లడించారు. దాదాపు 10 వేల మంది ఉత్తరకొరియా సైనికులను రష్యా నియమించుకున్న విషయం తెలిసిందే.

# నిరసన సమయంలో రాహుల్ అనుచితంగా ప్రవర్తించారు



## కాంగ్రెస్ అగ్రనేతపై బిజెపి మహిళా ఎంపి ఆరోపణలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** పార్లమెంట్ ప్రాంగణంలో అధికార, ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రాంగణంలో ఆయన తనను అసౌకర్యానికి గురి చేశారంటూ అసహనం వ్యక్తం చేశారు. ప్లకార్డు పట్టుకుని శాంతియుతంగా మేము నిరసన తెలుపుతున్నాం. అదే సమయంలో రాహుల్‌గాంధీ నాకు సమీపంగా వచ్చారు. అంతేకాకుండా ఆయన నాపై అరిచారు. అనుచితంగా ప్రవర్తించారు. ఒక మహిళగా ఎంతో అసౌకర్యానికి గురయ్యా. ఆయన ఈ విధంగా ప్రవర్తించి ఉండకూడదు అని బిజెపి ఎంపి పేర్కొన్నారు. దీనిపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌కు ఫిర్యాదు చేశారు. రాహుల్ గాంధీ చర్యలతో నా గౌరవానికి, ఆత్మవిశ్వాసానికి తీవ్ర గాయమైంది. ఆదివాసీ వర్గానికి చెందిన సభ్యురాలినైన నాకు మీరే రక్షణ కల్పించాలి అనికోరారు. మరోవైపు ప్రాంగణంలో జరిగిన ఘటనలో అధికార పక్షం ఎంపిల కారణంగా తమకూ గాయాలు అయ్యాయంటూ కాంగ్రెస్ మహిళా ఎంపీలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. కాగా.. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలకు ప్రతిపక్ష ఎంపిలు ఆందోళన చేపట్టగా మరోవైపు, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించిందని ఆరోపిస్తూ అధికార పక్షం ఎంపిలు కూడా నిరసన చేశారు. ఎంపిల ఆందోళనతో పార్లమెంట్ ప్రాంగణంలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లోని ద్వారం వద్ద ఉన్న గోడ ఎక్కి ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపిలు ప్లకార్డులు చూపిస్తూ ఆందోళన చేపట్టిన సమయంలో అక్కడకు ఎన్డీయే కూటమి ఎంపిలు కూడా వచ్చారు. వీరిని లోపలికి వెళ్లనీయకుండా విపక్ష నేతలు అడ్డుకున్నారని బిజెపి ఆరోపించింది. ఈ క్రమంలో బిజెపికిచెందిన ఇద్దరు ఎంపిలు గాయపడ్డారు. రాహుల్ కారణంగా ఓఎంపికి గాయాలయ్యాయని ఆపార్టీ ఆరోపించింది. అదే సమయంలో రాహుల్ తనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు ఎంపి ఫంగ్నోన్ కొన్యాక్ ఆరోపించారు.



## నాసోదరుని కుట్రపూరితంగా ఇరికిస్తున్నారు: ప్రియాంక

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** తనప్రమేయం లేకపోయినా నాసోదరుడు రాహుల్‌గాంధీని బిజెపి కావాలనే కుట్రపూరితంగా అప్రతిష్టపాలు చేస్తోందని వాయనాడు ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. పార్లమెంటులో బిజెపి, కాంగ్రెస్ పార్టీల బాహాబాహీలో ముగ్గురు ఎంపిలకు గాయాలయిన సంఘటనపై బిజెపి రాహుల్ గాంధీపై పోలీసులకు ఫిర్యాదులు చేసింది. తమపార్టీ ఎంపిలపై దాడిచేసి రాహుల్ గాంధీ దుడుకుచేష్టలవల్లనే గాయపరిచారని ఆరోపించింది. బిజెపి నేతల ఫిర్యాదులపై ప్రియాంక స్పందించి కుట్రపూరితంగానే తన సోదరుడిని ఇరికిస్తున్నారన్నారు. బిజెపి గూండాగిరీనుంచి ప్రజలను తప్పించేందుకు ఈదుశ్చర్యలకు పాల్పడుతున్నదని ఆమె ధ్వజమెత్తారు. రాహుల్‌గాంధీ అంబేద్కర్‌ఫోటో చేతపట్టుకుని జైభీమ్ అని శాంతియుతంగా పార్లమెంటులోకి ప్రవేశించబోతుంటే బిజెపి ఎంపిలు ఆయన్ను అడ్డుకున్నారని ఆరోపించారు. గడచిన కొన్ని రోజులుగా మేం ఆందోళన శాంతియుతంగా చేస్తున్నామని, వెళ్లేవారికి దారి ఇచ్చి మరీ నిరసన తెలిపామన్నారు. గురువారం తాముచేస్తున్న నిరసనలను వారు కావాలనే అడ్డుకుని గూండాగిరీని బయటపెట్టుకున్నారని ప్రియాంక ఆరోపించారు. హోంమంత్రి అమిత్‌షాను రక్షించుకునేందుకు ఈ కుట్రలో తన సోదరుడిని ఇరికిస్తున్నారని ఆమె విమర్శించారు. నాకళ్లెదుటే మా పార్టీ అధ్యక్షుడు ఖర్గేను తోసివేయడంతో ఆయన పడిపోయారని ఆ తర్వాత సిపిఎం ఎంపిని కూడా తోసివేయడంతో ఆయన ఖర్గేపై పడ్డారని ఇదంతా కుట్రపూరితంగానే జరిగిందని ప్రియాంక వెల్లడించారు. ఈసందర్భంగా దమ్ముంటే బిజెపి ఎంపిలు జైభీమ్ నినాదాలుచేయాలని సవాల్ చేసారు. ఈసంఘటనపై ఖర్గే లోక్‌సభ స్పీకర్‌కు లేఖరాసారు. బిజెపి ఎంపిలు తోసివేయడంవల్లనే తాను పార్లమెంటు బయట గాయపడ్డానని అందుకు బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తన మోకాలికి గాయం అయిందని ఇప్పటికే తాను శస్త్రచికిత్స చేయించుకున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రతిగా బిజెపి రాహుల్ గాంధీపై పోలీస్‌కేసు నమోదుచేసింది. కొందరు మహిళా ఎంపిలు తమపట్ల రాహుల్ ఆపార్టీ నాయకులు అనుచితంగాను దౌర్జన్యకరంగా వ్యవహరించారంటూ ఆరోపణలుచేసారు. బిజెపి నాగాలాండ్ ఎంపి ఫాంగాన్ కోన్యాక్ రాహుల్ గాంధీ తమపట్ల అనుచితంగా ప్రవర్తించారని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీకూడా తమ మహిళా ఎంపిలు పార్లమెంటు స్ట్రీట్‌పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా వెళ్లి బిజెపి ఎంపిలు తమపై అనుచితంగా వ్యవహరించారంటూ ఆరోపణలుచేసారు.



## రెండు బస్సు ప్రమాదాల్లో 53 మంది మృతి

### 76 మందికిపైగా గాయాలు

**కాబూల్, డిసెంబరు 19:** ఆఫ్ఘనిస్తాన్ సెంట్రల్ ప్రాంతంలో రెండు బస్సులు ఢీకొనడంతో సుమారు 53 మందికిపైగా చనిపోయారు. కొన్ని డజన్లమంది ప్రయాణీకులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఘజిని ప్రావిన్స్‌లోని హైవేపై ఈప్రమాదం జరిగింది కాబూల్, దక్షిణ కాందహార్ నగరాల్లో ఈ ప్రమాదాలు జరిగాయి. ప్యాసింజర్ బస్సు ఒకటి ఇంధన ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో సెంట్రల్ ఘజిని ప్రాంతంలో కొందరున రపయాణీకులు గాయపడ్డారు. మరో సంఘటనలో ఒక బస్సు అండార్ ప్రాంతంలోని తూర్పుజిల్లాలో ఒక ట్రక్కును ఢీకొట్టింది. గజిని గవర్నర్ ప్రతినిధి అయిన హాఫీజ్ ఒమర్ మాట్లాడుతూ సుమారు 50 మందికిపైగా ఈరెండు ప్రమాదాల్లో చనిపోయారు. తాలిబన్ చీఫ్ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మాట్లాడుతూ 52 మందికిపైగా మృతులు ఉన్నారని, 65 మంది గాయపడినట్లు తెలిపారు. ఇతర అధికారులు మాత్రం 76 మందికిపైగా తీవ్ర గాయాలపాలయ్యారని తెలిపారు. ఈ ఘటనపై వెంటనే దర్యాప్తునకు ఆదేశించామని ప్రమాదాలకుగల కారణాలు తెలుసుకుని అవసరమైన తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. గాయపడినవారిని ఘజినిలోని ఆసుపత్రులకు తరలించామని మృతదేహాలను పోస్టుమార్టం అనంతరం వారి కుటుంబాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. విషమంగా ఉన్నవారిని కాబూల్‌కు తరలించామని, మహిళలు, చిన్నారులు కూడా వీరిలో ఉన్నట్లు కాబూల్‌ప్రతినిధి తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్‌లో తరచూ ఇలాంటిప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్ల స్థితి అధ్వాన్నంగా మారడమే ఇందుకు కారణం.

# గుట్టుచప్పడుకాకుండా తల్లిని పూడ్చిపెట్టే యత్నం

## పోలీసుల రంగప్రవేశంతో పట్టుబడిన పుత్రరత్నం

**కోచి, డిసెంబరు 19:** మధుమేహ వ్యాధితో బాధపడుతున్న తల్లిని పూటుగా తాగివచ్చిన కొడుకు పైశాచికంగా తల్లిని ఇంట్లోనే పూడ్చిపెట్టే ప్రయత్నంచేసిన ఉదంతం ఇది. కోచిలోని 42వ డివిజన్ వెన్నాల సౌత్‌లో అల్లికెఎ అనే 78 ఏళ్ల వృద్ధురాలిని బంధువులకు కూడా తెలియజేయకుండా పూడ్చిపెట్టేప్రయత్నం చేసాడు. 50 ఏళ్లప్రదీప్ అనే కొడుకును పోలీసులు అదుపులోకి తీసుకున్నాడు.

గురువారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో ప్రదీప్ ఒకమృతదేహాన్ని పూడ్చిపెట్టేందుకు గొయ్యితవ్వుతున్నాడని తన ఇంటి బయట గొయ్యి తవ్వుతుండటాన్ని చూసిన ఇరుగుపొరుగు నివాసితులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే రంగప్రవేశం చేసారు. నిందితుడిని ప్రశ్నిస్తే తనతల్లి చనిపోయిందని, అన్ని క్రతువులను పూర్తిచేసిన తర్వాత మృతదేహాన్ని పూడ్చిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపాడు. ఆ సమయంలో ఆతడు పూర్తిగా తాగిఉన్నట్లు కూడా పోలీసులు గుర్తించారు. ప్రదీప్ తల్లి అలి మధుమేహ బాధితురాలు. డాక్టర్లు ఆమెకాలిని తొలగించాలని సూచించారు. టైర్‌రిపేరింగ్ షాపులు నిర్వహిస్తున్న ప్రదీప్ తరచూ ఇంట్లో గొడవ పడేవాడు. మద్యంమత్తులో తూగుతూ ఉండేవాడు. వీరికి ఇద్దరు కుమారులున్నారని పోలీసులు తెలిపారు. గుంతలో పూడ్చిన మృతదేహాన్ని పోలీసులు వెలికి తీసి ఎర్నాకుళం వైద్యకళాశాలకు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

మృతికి గల కారణాలు పోస్టుమార్టం నివేదికతోనే నిర్ధారిస్తామన్నారు. ప్రస్తుతం ప్రదీప్‌ను ముందస్తుగా అరెస్టులో ఉన్నాడని, అయితే ఆతడు మాత్రం సహజసిద్ధంగానే తన తల్లిచనిపోయిందని చెపుతున్నాడు. అసహజ మరణం కింద బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 194 కింద కేసునమోదు చేసామన్నారు. పోస్టుమార్టం నివేదిక రాగానే తాము కారణాలు అన్వేషించి కేసు దర్యాప్తుచేస్తామన్నారు.



## అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా దేశవ్యాప్త ఆందోళన

### ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అవమానించారని అందుకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని అన్నారు. ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఖర్గే రాహుల్ సంయుక్తంగా మీడియా సమావేశం నిర్వహించారు. అమిత్‌షాను బర్తరఫ్‌చేయాలని డిమాండ్‌చేసామని, అది జరగదని మాకు తెలుసని అందుకే నిరసనలు చేపట్టామన్నారు. అంబేద్కర్‌పై అమిత్‌షా వ్యాఖ్యల అంశంనుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు బిజెపి ఇతర అంశాలను లేవనెత్తుతోందని బిజెపి ఎంపీలు మమ్మల్ని పార్లమెంటులోకి రానీయకుండా అడ్డుకున్నారని నన్ను నెట్టివేసారని, బ్యాలెన్స్ తప్పడంతో తాను కిందపడిపోయానని ఖర్గే అన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ ఆలోచనలు రాజ్యాంగానికి అంబేద్కర్‌కు వ్యతిరేకమని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభలోప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు.

అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకుగాను అమిత్‌షా క్షమాపణలుచెప్పి తన మంత్రిపదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఆదాని వ్యవహారంపైనా తమ డిమాండ్ లేవనెత్తుతామన్నారు.

# తాగునీటిని అడ్డంపెట్టుకుని గాజాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్



**టెల్అవీవ్, డిసెంబర్ 19:** సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. వైమానిక, భూతల దాడులతో హమాస్‌పై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ తాగునీటిని కూడా అడ్డం పెట్టుకుని గాజాలో మారణహోమం సృష్టిస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగునీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని అమెరికాకు చెందిన హ్యూమన్ రైట్స్ వాచ్ ఆరోపించింది. అంతర్జాతీయ సమాజం ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించినప్పుడే సమస్య పరిష్కారమవుతుందని పేర్కొంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ ప్రారంభించన నాటి నుంచి గాజాస్ట్రిప్‌లో చోటుచేసుకున్న పరిణామాలపై హెచ్‌ఆర్‌డబ్ల్యు గురువారం ఓ నివేదిక విడుదల చేసింది. దాడులు ప్రారంభమైన నాటి నుంచే అక్కడి పాలస్తీనియన్లకు సరిపడా నీరు అందకుండా ఇజ్రాయెల్ అడ్డుపడుతోందని నివేదికలో పేర్కొంది. గాజాలోని తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఇజ్రాయెల్ నుంచే పైప్‌లైన్ ద్వారా నీరురావాలి. గాజాలోని పాలస్తీనియన్లకు సరిపడా తాగు నీరు అందకుండా ఇజ్రాయెల్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంటోంది అని పశ్చిమాసియా హెచ్‌ఆర్‌డబ్ల్యు డైరెక్టర్ లామా ఫకి వెల్లడించారు. ఇజ్రాయెల్ నీటి కొరత ఎలా సృష్టిస్తోందన్న దానిపై 184 పేజీల నివేదికను వెలువరించారు. ఐక్యరాజ్యసమితి ఏజెన్సీల ద్వారా మానవతా సాయంకింద గాజా స్ట్రిప్‌లోని ప్రజలకు అందించే మంచినీటి పరికరాలను కూడా ఇజ్రాయెల్ అడ్డుకుంటోంది. గాజాలో దాడులకు పాల్పడుతున్న ఇజ్రాయెల్ ఇదే అదునుగా అక్కడి నీటి సరఫరా వ్యవస్థలను నాశనం చేస్తోంది.

# జమ్ముకాశ్మీర్ కుల్గాంలో ఎన్‌కౌంటర్

## భద్రతా బలగాల కాల్పుల్లో అయిదుగురు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్, డిసెంబర్ 19:** జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో గురువారం, ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో అయిదుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్గాం ప్రాంతంలో ఉగ్రవాద ఉనికికి సంబంధించి సమాచారం అందడంతో భద్రా బలగాలు, పోలీసులు కలిసి సంయుక్త ఆపరేషన్ ప్రారంభించాయి. బెహిబాగ్ ప్రాంతంలోని కద్దర్‌లో నిర్బంధ తనిఖీలు నిర్వహిస్తుండగా ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది కూడా ప్రతిదాడికి దిగారు. ఈ ఎన్‌కౌంటర్‌లో అయిదుగురు ఉగ్రవాదులు మృతి చెందినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో గాలింపు కొనసాగుతోంది. ఈ మధ్యకాలంలో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య వరుస కాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇన్నాళ్లు పూంఛ్, రాజౌరీ తదితర జిల్లాల్లోనే క్రియాశీలకంగా ఉన్న ఉగ్ర ముఠాలు ఇప్పుడు ఇతర జిల్లాల్లోను క్రియాశీలకంగా మారాయి. ఈ ముఠాలపై భారత భద్రతా బలగాలు దృష్టిసారించాయి.

# అంబేద్కర్‌పట్ల హోంమంత్రి అనుచిత వ్యాఖ్యలు

## - తిరుపతిలో కాంగ్రెస్ నేతల వినూత్న నిరసన



**తిరుపతి,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిదికాదని, ఆయన వెంటనే యావత్తు భారతప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా నేతలు డిమాండ్ చేశారు. హోంమంత్రి అంబేద్కర్‌ను కించపరుస్తూ పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలకు తిరుపతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు ఆధ్వర్యంలో గురువారం ఉదయం నేతలు రాంభూపాల్‌రెడ్డి, మాంగాటి గోపాల్‌రెడ్డి, వెంకటనరసింహులు, నరేంద్రబాబు, గొడుగు చింతల గోపి, తలారి గోపి ,మహేశ్ కార్యకర్తలతో కలసి కళ్ళకు నల్లరిబ్బన్లు కట్టుకుని అంబేద్కర్ విగ్రహం వద్ద వినూత్నరీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి కుత మతోన్మాదం నశించాలని, అమిత్ సా బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్రప్రభుత్వం వెంటనే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి మతోన్మాద చర్యలు పెచ్చుమీరాయని మండిపడ్డారు. మనుధర్మశాస్త్రాన్ని తమ రాజ్యాంగంగా మార్చుకుని అమలుచేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ప్రపంచదేశాలు మేధావిగా గుర్తించిన బిఆర్ అంబేద్కర్‌ను చిరస్మరణీయుడని యావత్తు ప్రపంచం గుర్తించగా ,ఆయన ఆశయాలను, ఆలోచనలను అమలుచేస్తామని అంటూనే ఆయనకు బదులుగా దేవుడి పేరు స్మరించాలని చెప్పడం అమిత్‌షా అసలు ఉద్దేశ్యం బట్టబయలైందన్నారు. దళితుల ఆరాధ్యదైవం అంబేద్కర్‌ను కించపరిచి దళితుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని అన్నారు. పార్లమెంట్‌లోనే అంబేద్కర్‌ను అవమానపరిచిందుకు తక్షణం ఆయనను మంత్రి పదవినుండి తప్పించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించక పోతే తమ పోరాటాలను ప్రజలతో కలసి కొనసాగిస్తామన్నారు. అమిత్‌షా వ్యాఖ్యలను ప్రదాని మోదీ సమర్ధించడం దేనికి సంకేతమని, ఇదినిజంగా బిజెపి కుట్రగానే అభివర్ణించారు.

# సిఎం చంద్రబాబు తపన ప్రజల కోసమే

## - ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి



గుడుపల్లె మండలం నలగాంపల్లి గ్రామంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

**కుప్పం, డిసెంబర్ 19 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబు నాయుడు తపన ప్రజల కోసమేనని, పేదరికం లేని సమాజం ఏర్పాటు చేయడమే సిఎం చంద్ర బాబునాయుడు లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. నాలుగు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా నారా భువనేశ్వరి గుడుపల్లె మండలం నలగాంపల్లిలో మహిళలు,కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో ము దుకెళ్తున్నారన్నారు. చంద్రబాబును సొంత బిడ్డలా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపుతున్న కుప్పం ప్రజల రుణం తీరు ్చకోలేమన్నారు. రానున్న ఐదేళ్లలో కుప్పాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, కుప్పం అభివృద్ధి తమ బాధ్యత అని పేర్కొన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని దివంగత ఎన్టీఆర్ ఇచ్చిన స్ఫూర్తితో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాల కంటే ముందే ప్రజలకు సేవా కార్యక్రమాలు చే ఏ ఢ ు త ు న న ట ల్ల పేర్కొన్నారు. 21లక్షల మందికి వరద సాయం అందించామన్నారు.

**-ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజలకే అంకితం !**

**-కుప్పం అభివృద్ధి మా బాధ్యత !**

**- లబ్ధిదారులకు కుట్టు మిషన్లు, తోపుడు బళ్లు.. ట్రైసైకిళ్లు పంపిణీ !**

ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేలా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదంతో తమ బృందం ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే ట్రస్ట్ తరపున హైదరాబాద్, వైజాగ్, తిరుపతి, రాజమహేంద్రవరంలో బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేశామన్నారు. 8.4లక్షల మందికి రక్తం అందించినట్లు తెలిపారు. అలాగే 206మంది తలసేమియా వ్యాధిగల పిల్లలకు చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. 20.92లక్షల మంది ట్రస్ట్ తరపున వైద్య సేవలు అందించి 22.43కోట్లు మందులు, మాత్రలు అందించామన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో 300మంది పేద పిల్లలకు ఉచిత విద్య, వసతి,భోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు 2.23కోట్ల మేర స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. అలాగే డిఎస్సీకి 150 మందికి ఉచిత శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఐఎఎస్,ఐపిఎస్ వంటి ఉన్నత చదువులకు హైదరాబాద్‌లో సివిల్ కోచింగ్ అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. కుప్పంలో పేద విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన క్రాక్ అకాడమీతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. ట్రస్ట్ తరపున మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా వారికి కుట్టుతో పాటు చికెన్ టారీ, గాజుల తయారీ, అల్లికలు వంటి చేతివృత్తుల్లో ఉచిత శిక్షణ కల్పిస్తున్నామన్నారు. కుప్పంలో 160మందికి ఉచిత శిక్షణ, కుట్టు మిషన్లు అందించామన్నారు. కుప్పంలో నిరుద్యోగ యువత కోసం ఉచిత డిఎస్సీ శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ తరపున ఇదివరకే శిక్షణ పొందిన పలువురు ఉపాధ్యాయులుగా, పోలీసులుగా

# సమస్యల పరిష్కారానికి వేదికలు రెవెన్యూ సదస్సులు

## గత ప్రభుత్వ హయాంలోని భూ ఆక్రమణలపై చర్యలు: కలెక్టర్



విరుపాక్షపురంలో రెవెన్యూ సదస్సుల్లో పాల్గొన్న ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి, కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి త్రొట్టం బేడు, డిసెంబర్ 19 ప్రభాతవార్త** గ్రామాల్లో చోటు చేసుకుంటున్న ప్రజల భూ సంబంధిత ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు వేదికలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్లు అన్నారు.గత ప్రభుత్వ హాయంలో నియోజకవర్గంలో జరిగిన భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం శ్రీకాళహస్తికి సమీపంలోని విరుపాక్షపురంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు జనవరి 8 వరకు జరుగుతాయన్నారు. నేడు రాష్ట్రంలో సమస్యలు 80శాతం రెవెన్యూకు సంబంధించినవే అన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో పరిష్కారమౌతాయని వివరించారు. దాని ద్వారా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉంటుందన్నారు.రెవెన్యూ యంత్రాంగం ప్రజల వద్దకు వచ్చి సమస్యలను పరిష్కరించుటకే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు దీర్ఘ దృష్టితో రెవెన్యూ సదస్సులు నిర్వహిం చుటకు ఆదేశించారన్నారు. భూములు, కులధృవీకరణ,ఆ దాయ ధ్రువీకరణ,సర్వే, మ్యూటేషన్ సమస్య లుంటే అక్కడి కక్కడే పరిష్కరించబడు తున్నాయని వివరించారు.ఎలాంటి రుసుములు లేకుండా సర్టిఫికేట్లు ప్రజలకు అందే సదుపాయం రెవెన్యూ సదస్సుల ద్వారా అందుతుందని కలెక్టర్ వివరించారు. జనవరి నెలలో సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు,కొత్త పెన్షన్ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలను మేరకు చేపడతామన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పరిపాలించిన వారు భారీ ఎత్తున భూ కుంభకోణాలకు పాల్పడ్డారని వారికి కొందరు రెవెన్యూ అధికారులు సహకరించారన్నారుఅలాంటి వారిపై విచారణ జరపాలని సుధీర్‌రెడ్డి కోరారు.గత ప్రభుత్వంలో చుక్కల భూములు,పట్టాల పంపిణీలో పలు అవకతవకలు జరిగాయని బాధితులు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో మండలంలో భూ కబ్జాలు,అక్రమాలు జరిగాయని వాటిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరపాలని ఎంఎల్‌ఏ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.అలాగే పలు ప్రభుత్వ భవనాలు శిధిలావస్థకు చేరుకున్నాయి వీటికి ప్రత్యే నిధులుకేటాయించాలని ఎంఎల్‌ఏ కోరారు .సమావేశంలో ఆర్‌డిఓ భానుప్రకాష్‌రెడ్డి, తెలుగుదేశం నాయకుడు రంగినేని చెంచయ్యనాయుడు, జడ్‌పిటిసి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



శివరాత్రి సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ టి.బాపిరెడ్డి పాల్గొన్న సిబ్బంది

# శివరాత్రి పండుగ పనులు జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలి!

## పర్యవేక్షణకు ఆరు కమిటీలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 19 ప్రభాతవార్త** శివయ్య పండగకు సంబంధించిన ఏర్పాట్లు, పనులు జనవరి నెలాఖరుకు పూర్తి చేయాలని,ఇంజనీరింగ్ పనులకు సంబంధించిన టెండర్లు సకాలంలో పూర్తి చేయాలని,శివరాత్రి ఏర్పాట్లకు సంబంధించి పర్యవేక్షించుకొనుటకు ఆరు కమిటీలను ఏర్పాటు చేసారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓ టి.బాపిరెడ్డి అధికారులు,సిబ్బంది,అర్చకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసారు. పరిపాలనా భవనంలోని సమావేశ భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసారు. ఈ ఏడాది శివరాత్రి ఇఓబాపిరెడ్డికి కొత్త కాబట్టి గతంలో శివరాత్రి నిర్వహణకు సంబంధించి వీడియోలను ప్రదర్శించి తిలకించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆధ్యాత్మిక నిలయం.

ఇక్కడ జరిగే ప్రతి పండగ లో ఓ నూతనత్వం ఉండాల్సిన అవసరం ఉందని ఇఓ బాపిరెడ్డి సిబ్బందికి సూచించారు. ఏ పని అయినా విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరు తమ సొంత పనిలా అందరితో కలసి సమన్వయంతో పని చేయాలని అప్పుడే మంచిపేరు వస్తుందన్నారు. ఇది ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని పండగ కాబట్టి బాధ్యతగా జవాబుదారి తనంతో పని చేయాల్సి ఉందన్నారు. ఈ ఆలయంలో పని చేయటం అదృష్టం అన్నారు.తనకు శివయ్య ఇక్కడ సేవ చేసే అవకాశం కల్పించారు.

# ఎస్సీ వర్గీకరణ చేస్తే తిరుగుబాటు చేస్తాం

## దళిత బహుజన పార్టీ హెచ్చరిక

**విజయవాడ, డిసెంబర్ 19, ప్రభాత'వార్త' :** ఎస్సీ వర్గీకరణ చేపడితే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, బిజెపి, ఎన్‌డియే సర్కార్‌పై తిరుగుబాటు చేస్తామని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ హెచ్చరించారు. వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యవతిరేకంగా దళిత బహుజన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ నేతృత్వంలో గురువారం విజయవాడలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341, 342 లకు వ్యతిరేకంగా వర్గీకరణ, క్రిమిలేయర్ మీద ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుపై పార్లమెంట్లో చర్చ జరగాలని ప్రధాని మోడీ ని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్సీ కమిటీ సలహాలు ఆర్టికల్ (38) లేకుండా రాష్ట్రంలో ఏకసభ్య కమీషన్ వేసే అధికారం చంద్రబాబు ప్రభుత్వానికి లేదన్నారు.

# సీమలో రైల్వే భద్రతా ఉన్నత శ్రేణి బృందం!



రైల్వే భద్రతా సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు రాష్ట్రాల ప్రధాన భద్రతా అధికారి రమణారెడ్డి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 19,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే ఉన్నత శ్రేణి భద్రతా తనిఖీ బృందం గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించింది. రైల్వే జోనల్ ప్రిన్సిపల్ సిఎస్‌ఓ కె వెంకట రమణారెడ్డి నేతృత్వంలోని తనిఖీ బృందం నిర్ణీత కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లో పర్యటించి ధర్మవరంలోని డిప్యూటీ ఎస్ఎస్ కార్యాలయంతో పాటు స్టేషన్ యార్డ్,క్ర్యూలాబీ,సిఅండ్‌డబ్ల్యు,రన్నింగ్ రూమ్, ఎఆర్‌టి,ఎంఆర్‌వి,లెవెల్ క్రాసింగ్‌లను రూట్ రిలేరూమ్‌లను,సబ్ స్టేషన్ వంటి కీలకమైన కార్యాలయాలను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్,జోనల్ ఉన్నతాధికారులు క్రిష్ణారెడ్డి,ఆర్‌కె సింఘాల్,రవిచందర్,విష్ణుకాంత్ తదితరులు మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి రైల్వే ఉద్యోగి నిబద్ధతతో పనిచేయాలని కోరారు. చిగిచెర్ల,జంగాలపల్లి,ప్రసన్నాయపల్లి, అనంతపురం, తాటిచెర్ల,గార్లదిన్నె, కల్లూరు, గూళ్యపాలెం స్టేషన్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సమావేశంలో సూర్యనారాయణ, వీరయ్య,యల్లయ్య, సుదర్శన్‌రెడ్డి, ముఖేష్‌కుమార్ నగార్,ఆయా విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు,సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆంధ్రవాసులే ధనికులు

## - టిటిడిలో తెలుగు ప్రజలను విభజించడం ఎందుకు?

## - తిరుమలలో బిఆర్‌ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ వివాదాస్పద వ్యాఖ్యలు



**తిరుమల,డిసెంబర్ 19ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి అందరి దేవుడని, తెలంగాణా ప్రజలు,ప్రజాప్రతినిధులు టిటిడిని గొప్పదేవాలయంగా భావిస్తామని, అయితే తెలంగాణా ప్రజాప్రతినిదుల పట్ల వ్యత్యాసం ఎందుకని బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. అంతేగాక ఆంధ్ర,తెలంగాణా అంటూ విభజించి తేడాగా చూడటమేంటని సంచలన విమర్శలు చేశారు. తెలంగాణాలోనూ టిటిడి సంస్థ ఆస్తులను కాపాడేందుకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. ప్రభుత్వం జోక్యంతో రెండు రాష్ట్రాల మధ్య విబేధాలు తలెత్తాయని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తెలంగాణాకు చెందిన వారిని టిటిడి బోర్డులో సభ్యులుగా నియమిస్తే చాలదని, వారికి నిర్ణయాధికారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుప్రజలను ఆంధ్ర,తెలంగాణా వాసులుగా టిటిడి విభజిస్తోందని, తెలంగాణాలో ఎక్కడా ఆంధ్ర తెలంగాణా ప్రజల మధ్య విభేదాలు లేవన్నారు. తెలంగాణాలో ఇప్పటికీ వ్యాపారాలు, దనికులు ఆంధ్రవాసులేనని చెప్పారు. తిరుమలలో తెలంగాణాప్రజాప్రతినిధుల లేఖలు చెల్లడంలేదని, దీనిపై తెలంగాణా అసెంబ్లీలోనూ చర్చ జరిగిందన్నారు. అయినా టిటిడి తీరుపై మరోసారి బిఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై ఎలా స్పందిస్తారనేది చూడాల్సిందే. కాగా తిరుమలలో రాజకీయ పరమైన వ్యాఖ్యలు చేయరాదని ఇప్పటికే టిటిడి పాలకమండలి తీర్మానించిన విషయం విదితమే. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే కొండదిగేలోపు కేసులు నమోదు చేస్తామని కూడా హెచ్చరించింది. గురువారం ఉదయం బిఆర్ఎస్ నేత తిరుమల ఆలయం వెలుపల చేసిన వ్యాఖ్యలు టిటిడి ఎలా పరిగణనలోకి తీసుకుంటారో చూడాల్సిందే.

# జల్ జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసింది

## సమాచార మంత్రి కొలుసు పార్థసారథి



**విజయవాడ, డిసెంబరు 19,ప్రభా త వార్తప్రతి నిధి:** గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని ఏపీ న వూ చా ర శా ఖా మంత్రి కొలసు పార్థసారధి వ్యాఖ్యానించారు. గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవకాశమున్నప్పటికి మంచినీటి సమస్యను పరిష్కరించలేదన్నారు.ముఖ్యంగా జల్ జీవన్ మిషన్ ను నిర్వీర్యం చేసిందన్నారు. తాము ఆ పథకాన్ని పునరుద్ధరిస్తామని మంత్రి పార్థసారథి వివరించారు. గత ప్రభుత్వం చేతకానితనం, దుష్పరిపాలన కారణంగా రాష్ట్రం ఎంత నష్టపోయిందో చెప్పడానికి ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ అని అన్నారు. ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించాలని జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులు జారీ చేసిందని, కొన్ని చిన్న రాష్ట్రాలు సైతం లక్ష కోట్ల నుంచి లక్షన్నర కోట్ల రూపాయల మేర పనులు చేశాయని వివరించారు. మనకంటే చిన్న రాష్ట్రం కేరళ రూ.70 వేల కోట్ల వరకు ప్రతిపాదనలు పంపిందని తెలిపారు. మన రాష్ట్రంలో రూ.26,804 కోట్లకు ప్రతిపాదనలు పంపి, అందులోనూ రూ.4 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. ఇలాంటి నష్టాలు కోకొల్లలు అని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్వాకం కారణంగా ప్రజలు పరిశుభ్రమైన తాగునీటికి దూరమయ్యారని వ్యాఖ్యానించారు. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. రూ.1.70 లక్షల కోట్ల పెట్టుబడులతో విద్యుదుత్పత్తి యూనిట్ల స్థాపనకు నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యమందించడమే లక్ష్యం

# భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లపై సమీక్షలో ఇఒ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 19, ప్రభాత'వార్త' :** భవానీ మాలలు విరమణలకోసం దుర్గమ్మవారి ఆలయానికి వచ్చే భక్తజనానికి మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా పనిచేయాలని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు ఆదేశాలిచ్చారు. గురువారం భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ గతేడాది అనుభవాలను దృష్టిలో వుంచుకుని మెరుగైన సౌకర్యాలు అందించాలన్నారు. కనకదుర్గానగర్‌లోని కౌంటర్లతో పాటు రైల్వేస్టేషన్, బస్టాండ్లలో 3 షిఫ్టుల్లో ప్రసాదాల కౌంటర్లు పనిచేస్తాయని భక్తులకు కావాల్సినన్ని ప్రసాదాలు అందాబాటులో వుంచుతామని వివరించారు. కమాండ్ కం ట్రోల్‌రూం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని అధికారులు, సిబ్బంది అందరూ కమాండ్ కంట్రోల్‌రూం నుండి వచ్చే సమాచారం మేరకు చర్యలు తీసుకునేలా సిద్ధంగా వుండాలన్నారు. భక్తుల సౌకర్యార్థం దుర్గమ్మ ఆలయం యాప్‌ను అందుబాటులోకి తెచ్చారన్నారు. దర్శనాల క్యూలైన్లు, మంచినీటి పంపిణీ, మాలవిరమణలకు సంబంధించిన ఏర్పాట్లు, కేశఖండనశాలలు, చెప్పుల స్టాండ్‌లు, క్లోక్‌రూంలు, ఫస్ట్‌ఎయిడ్, రవాణా సౌకర్యాలు, ప్రసాదాల కౌంటర్లు, పూజావిధానాలు, పార్కింగ్, అత్యవసర ఫోన్ నెంబర్లు, స్నానాల ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా జరగాలని ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. గతేడాది జరిగిన ఏర్పాట్లను పరిశీలించి లోపాలు సరిచేసుకోవాలన్నారు. ఏర్పాట్లన్నిటిని ఎప్పటికప్పుడు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు సమాచారం అందించడానికి ప్రతిచోట సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు, ఆలయ ఇంజనీరింగ్, వైదిక కమిటీ, ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారికి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించిన అనంతరం 21వ తేదీన భక్తులను దుర్గమ్మవారి దర్శనానికి అనుమతిస్తామని ఇఒ తెలిపారు.

ఈనెల 21 నుండి 25 వరకు జరిగే భవానీ దీక్షల విరమణలకు సంబంధించిన ఏర్పాట్లనీ పకడ్బందీగా చేస్తున్నామన్నారు.



స్వర్ణతాపడం పనులకు విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# పి ఆర్ సి నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలి : ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి



ఎన్జీవోస్ ఎన్టీఆర్ జిల్లా సమావేశంలో ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాత వార్తప్రతినిధి:** ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి చెల్లించాల్సిన బకాయిల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళామని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల మీద దృష్టి సారిస్తుంది అన్న ఆశాభవాన్ని వ్యక్తం చేస్తున్నామని ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర అధ్యక్షుడు కెవీ. శివారెడ్డి అన్నారు. ఏపీ ఎన్జీజీవో అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం ఏపీ ఎన్జీవో హోమ్ నందు జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షుడు కెవీ శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు ఉద్యోగులకు రావలిసిన పెండింగు బకాయిలైన ఆరు విడతల కరువు భత్యం, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించాలని ఎన్నిసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన ఫలితంలేదన్నారు. కనీసం ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చించి సమస్యను పరిష్కరించాలన్న ఆలోచన కూడా చేయని పరిస్థితులు ఉండేదికాదన్నారు.ఉద్యోగుల ఆకాంక్ష మేరకు ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగిందన్నారు.

# ఎఐ వినియోగానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది

## - గూగుల్ వర్క్ షాపులో ఆర్టీజిఎస్ సిఇఒ కె.దినేష్ కుమార్



గూగుల్ వర్క్ షాపులో ఆర్టీజీఎస్ సీఈఓ కె.దినేష్ కుమార్

**విజయవాడ,డిసెంబరు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పాలనా సౌలభ్యం కోసం విరివిగా వినియోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ అన్నారు. న్యూ ఢిల్లీలో గురువారం గూగుల్ కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై జరిగిన వర్క్ షాపులో ఆయన పాల్గొన్నారు. ఇటీవలే రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీతో గూగుల్ సంస్థ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు వినియోగానికున్న అవకాశాలు, యూస్ కేసెస్, ప్రభుత్వ ప్రాధాన్యాలు, తదితర అంశాలపై గూగుల్ ఢిల్లీలో వర్క్ షాపు నిర్వహించింది. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సులో వస్తున్న మార్పులు, ప్రభుత్వ శాఖల్లో దాని ఉపయోగిత ఆవశ్యకత తదితర అంశాలపై గూగుల్ అధికారులతో ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారుల బృందం చర్చించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సును పెద్ద ఎత్తును వినియోగించుకుని, పాలన మరింత పారదర్శకంగా, ప్రజలకు మరింత చేరువయ్యేలా చేయాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ప్రభుత్వ సేవలన్నీ కూడా ప్రజలకు కేవలం ఒకే చోట అందేలా ఒక సింగిల్ సెర్చ్ బార్ సదుపాయం ప్రజలకు కల్పించాలని రాష్ట్ర ఐటీ మరియు ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ గారు సంకల్పించారన్నారు.

# యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా మూడు సంస్థలతో సీడాప్ ఒప్పందాలు



**మంగళగిరి,డిసెంబర్ 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్) 3 ప్రధాన సంస్థలతో కీలక ఒప్పందాలు చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్‌రెడ్డి ఆధ్వర్యాన ఈ ఒప్పందాలు జరిగాయిన 2కామ్స్ (గ్రూప్,ఫుడ్‌ప్రాసెసింగ్ సొసైటీ,సెంచూరియన్ సంస్థలతో ఈ అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు.యువతకు విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేలా అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు సీడాప్‌ముందుకు రావడం అభి నందనీయమని అన్నారు. సీడాప్ చైర్మన్ గునుపాటి దీపక్‌రెడ్డి మాట్లాడుతూ..సీడాఫ్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో యువతకు పెద్దఎత్తున స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. జర్మనీతోపాటు అంతర్జాతీయంగా డిమాండ్ కలిగిన వృత్తి నిపుణులకు ఉద్యోగాలు కల్పించేలా సీడాఫ్, 2కామ్స్ సంస్థల మధ్య ఒప్పందం కుదిరిందన్నారు.



# తూర్పుగోదావరి, కాకినాడ
# డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 20 - డిసెంబర్ - 2024



# వర్గీకరణకు వ్యతిరేకంగా ఏకసభ్య కమిషన్ కు వినతి

## - కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ కలిసిన పెద్దాపురం నియోజకవర్గ దళితులు



**పెద్దాపురం, డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి పూర్తి వ్యతిరేకంగా ఉందని, ఎస్సీ సామాజిక వర్గంలోని అన్ని ఉపకులాలకు పెద్ద ఎత్తున నష్టం కలిగించడం జరుగుతుందని, అణగారిన కులాలు ఎస్సీ వర్గీకరణను పూర్తిగా వ్యతిరేకించడం, తిరస్కరించడం జరుగుతుందని దళిత యువజన సంఘం గౌరవ అధ్యక్షులు, దళిత నాయకుడు నేతల హరిబాబు పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా గురువారం కాకినాడ జిల్లా కలెక్టరేట్ నందు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి షెడ్యూల్ ఉప కులాల వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్‌కు నేతల హరిబాబు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. కాకినాడ విచ్చేసిన ఆయనను కలిసి ఎస్సీ మాల సంఘాల తరపున వర్గీకరణ వద్దంటూ హరిబాబు వినతి పత్రాన్ని అందజేశారు.

# నేటి నుంచి ఉరుసు ఉత్సవాలు



**అమలాపురం, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

స్థానిక ముస్లిం వీధిలోని దర్గా వద్ద శుక్రవారం నుంచి సయ్యద్ హజరత్ ఖాజా బాబా 67వ ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.సాయంత్రం నాలుగు గంటలకు ఫకీర్ మేళలతో దర్గా నుంచి ముస్లిం వీధి,గడియార స్తంభం ముమ్మిడివరం గేటు,నల్లా వీధి,ఎర్రమిల్లి వారి వీధి మీదుగా గుర్రం మీద గంధం ఉంచి ఊరేగిస్తారు.అనంతరం ఫాతియా నిర్వహిస్తారు. 21వతేదీ రాత్రి మహిళలతో మిలాద్ చేపట్ట నున్నారు.22వతేదీ జియారత్ పాతియా కానీ జరగనుంది.ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ ప్రతినిధులు కోరుచున్నారు.

# ఆదిత్య ప్రొఫెసర్ రాంబాబు కి డాక్టరేట్

**గండేపల్లి , డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**



గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ దారా రాంబాబు కి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ మ్యాను ఫ్యాక్చరింగ్ (ఐఐఐటీడీఎం) , కర్నూల్ నుంచి డాక్టరేట్ సాధించిన తొలి వ్యక్తి దారా రాంబాబు అని ఆదిత్య విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డాక్టర్ మువ్వల పుల్లారావు నేతృత్వంలో దారా రాంబాబు సమర్పిం చిన "సోలార్ థర్మల్ ఎనర్జీ" అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. డా.దారా రాంబాబు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్. డాక్టర్ ఎమ్.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డీన్ అకడెమిక్స్ పి. రవి కుమార్ ,అడ్మినిస్ట్రేషన్ డీన్ డా.వై.కె.ఎస్. సుబ్బారావు ,డీన్ డా.సంజీవ్ రావు, డీన్ కెరీర్ గైడెన్స్ డా. డి. కిషోర్, విభాగాధిపతి డా.స్టాన్లీ అభినందనలు తెలిపారు.

# జె.ఎన్.టి.యు.కె యోగా మెన్ టీంలో ఆదిత్య విద్యార్థి గణేష్



**గండేపల్లి , డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం సూరంపాలెం లో ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరం ఏ.ఐ.ఎం.ఎల్ విభాగానికి చెందిన కె.గణేష్ విద్యార్థి జె.ఎన్.టి.యు.కె యోగా మెన్ టీంకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు.ఈ నెల 24 నుండి 28 వరకు కె.ఐ.ఐ.ఎస్. యూనివర్సిటీ, భువనేశ్వర్, ఒరిస్సా నందు నిర్వహించు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో పాల్గొనే జెఎన్టియుకె యోగ మెన్ టీం కు సభ్యులుగా ఆదిత్య విద్యార్థి ఎంపిక కావడం అభినందనీయమని డా ఆదిరెడ్డి రమేష్ అన్నారు. మంచి ప్రదర్శన కనబరిచి విజేతగా టీం నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆదిత్య విద్య సంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్. సతీష్ రెడ్డి,జె.ఎన్.టి.యు.కె జట్టుకు ఎంపిక కాబడిన కె గణేష్ ను అభినందిస్తూ ఐదు వేల రూపాయల నగదును అందించి టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో డీన్స్, వివిధ విభాగాల అధిపతులు ఫిజికల్ డైరెక్టర్ పాల్గొన్నారు.

# చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే చట్టపరమైన చర్యలు

**అంబాజీపేట, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

పదునాలుగేళ్ళ లోపు చిన్నారులను పనుల్లో పెట్టుకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని అసిస్టెంట్ లేబర్ అధికారి ఎ.విజయ్ ప్రకాష్ హెచ్చరించారు. ఆపరేషన్ స్వేచ్ఛలో భాగంగా అంబాజీపేటలో బేకరీలు, హెూటల్స్, పెట్రోల్ బంకులు, మాచవరంలో ఇటుక బట్టీలతో పాటు పలు వర్తక దుకాణాలను గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ 14 ఏళ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట రీత్యా నేరమన్నారు.15 నుండి 18 ఏళ్ల వయస్సు గల పిల్లలను ప్రమాదకరమైన పనుల్లో పెట్టుకోకూడదన్నారు.



చిన్నారులను పనిలో పెట్టుకుంటే సంబంధిత శాఖలు తీసుకునే చర్యల గురించి షాపులు, ఇటుక బట్టీ నిర్వాహకులకు వివరించారు.ఆయనతోపాటు కార్యక్రమంలో సీఆర్ఎంటీ ఎన్.వెంకటేష్, కానిస్టేబుల్ రమణలు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలి : తహసిల్దార్ వెంకటేశ్వరి




**అంబాజీపేట, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

భూ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని, భూ సమస్యల ప్రక్షాళనకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని తహసీల్దార్ జె.వెంకటేశ్వరి అన్నారు. మండలంలోని ఇసుకపూడి గ్రామంలో సర్పంచ్ తరపట్ల మోహన్ సింగ్ బాబు రావు అధ్యక్షతన గ్రామ రెవెన్యూ సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ భూముల ఆన్లైన్ చేయించుకునేందుకు, కొత్త పాస్ పుస్తకాల కోసం, భూమి విస్తీర్ణంలో వ్యత్యాసాన్ని సరి చేసేందుకు రైతులు ఈ సదస్సులో అర్జీలు అందజేస్తే నిర్ణీత గడువులోగా రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తారన్నారు.

ఈ సదస్సులో రైతుల నుంచి 15 అర్జీలు అందాయన్నారు. అనంతరం గ్రామంలోని న్యూ కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,రెవెన్యూ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష పదవి వరించేదెవరిని..?

## రేపే గోదావరి వెస్టన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఎన్నిక



**నిడదవోలు, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ప్రతిష్టాత్మక గోదావరి వెస్టన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఎన్నిక శనివారం జరగనున్న నేపథ్యంలో ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ ఎవరవుతారనే ఆసక్తి నెలకొంది .క్షత్రియ, కాపు, కమ్మ సామాజిక వర్గాలలో ఈ సారీ అవకాశం ఎవరికీ వస్తుందోనే అని చర్చ జోరందుకుంది. వెస్టన్ డెల్టా డివిజన్లో 11 మేజర్ కెనాల్స్ ద్వారా 5,29,962 ఎకరాల భూమి సాగులో వుంది. ఇందులో 69,962 ఎకరాలలో ఆక్వా చెరువులకు ,4,60,000 ఎకరాలలో వ్యవసాయ పంటలకు ఈ డెల్టా ద్వారా నీరందుతుంది. వెస్టన్ డెల్టా అడ్మినిస్ట్రేటివ్ ప్రధాన కార్యాలయం నిడదవోలు నియోజకవర్గం శెట్టిపేట లో ఉంది. ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రధాన కార్యాలయం శెట్టిపేట లో, నలుగురు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తాడేపల్లిగూడెం, ఉండి, తణుకు, నర్సాపురం లో ,19మంది అసిస్టెంట్ ఇంజనీర్లు గోదావరి వెస్టన్ డెల్టా డివిజన్లో కార్యాలయం ద్వారా సేవలు కొనసాగిస్తారు. నీటి పంపిణి పరిపాలన విభాగం కోసం నీటి పంపిణి కమిటీల ద్వారా 131 నీటి సంఘాలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. 131 నీటి సంఘాలు, 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం ఈ 20 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు డిసెంబర్ 21వతేదిన ఒక ప్రాజెక్టు కమిటీని ఎన్నుకోవాల్సి వుంది. మూడు జిల్లాలు, 20మంది డిసిలు : వెస్టన్ డెల్టా పరిధిలో పశ్చిమగోదావరిలో 14మంది,తూర్పుగోదావరి పరిదిలో ఇద్దరు,ఏలూరు జిల్లా పరిధిలో నలుగురు మొత్తంగా 20 మంది డిస్ట్రిబ్యూటరీ చైర్మెన్లు ఉన్నారు. వీరిలో కమ్మ సామజికవర్గానికి చెందినవారు 7గురు, క్షత్రియలు 5గురు,కాపులు నలుగురు, రెడ్డి ఒకరు, కొప్పువెలమ ఒకరు, శెట్టిబలిజల ఇద్దరు ఉన్నారు.

**ఈసారీ అవకాశం ఎవరికో :**

ఇప్పటివరకు ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష పదవి క్షత్రియ సామాజిక వర్గానికే లభించింది. ప్రస్తుత సమీకరణాల ప్రకారం, కూటమి కోసం త్యాగాలు చేసిన నియోజకవర్గాలకే ఈ పదవి లభించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

**త్యాగాలు చేసిన నియోజకవర్గంలో క్యాడర్ అసంతృప్తి :**

2024 లో బిజెపి, జనసేన, టిడిపి, కూటమి కట్టి ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. అనేక సమీకరణాల నేపథ్యంలో టిడిపి నేతలు తమ కంచుకోటలను సైతం వదులుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో కమ్మ సామాజిక వర్గ నేతలు రాజకీయ నేపథ్యాన్ని పణంగా పెట్టి అధినేత చంద్రబాబు నాయుడు మాట కోసం త్యాగాలకు సిద్దపడి కూటమి నేతలను భారీ మెజారిటీలతో గెలిపించుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా నియోజకవర్గాలలోని క్యాడర్లో కొంత అసంతృప్తి నెలకొంది. కొత్త జెండాలు, కొత్త నేతలు, కొత్త అనుచరగణం, రావడంతో సొంత నియోజకవర్గల్లోనే పరాయి వ్యక్తులుగా మిగిలిపోయామనే భావనతో అసంతృప్తి జ్వాలలు రగులుతున్నాయి. క్యాడర్ బలపడే విదంగా ఆయా నియోజకవర్గాలలో అవకాశం ఇచ్చి పార్టీ క్యాడర్ లో జోష్ నింపే అవకాశం లేకపోలేదు.

**సమతూకం పాటించాలి :**

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాపరిధిలో కాపు సామాజిక వర్గంలో రెండు మంత్రి పదవులు , క్షత్రియ సామాజిక వర్గంలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ వంటి ప్రతిష్టాత్మక పదవులు వచ్చాయి. పార్టీ అధికారంలో ఉండి గతంలో కానీ, ప్రస్తుతం కానీ కమ్మ సామాజిక వర్గానికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఇప్పటి వరకు నామినేటెడ్ పదవి దక్కలేదు. నీటి సంఘాలు ద్వారా జరిగే ప్రత్యక్ష ఎన్నికల్లో అవకాశం కోసం ఎదురు చూడక తప్పని పరిస్థితి నెలకొంది. వెస్టన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ పదవి కోసం ముఖ్యంగా కాపు, క్షత్రియ, కమ్మ, సామాజిక వర్గాల ఆశవాహులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే త్యాగాలు చేసిన సొంత సామాజిక వర్గానికి అధినేత చంద్రబాబు నాయుడు తప్పక న్యాయం చేస్తాడనే ఆశాభావం వ్యక్తం చేయడం తప్ప, డిమాండ్ చేసి సాధించుకోవాలనే కోరిక లేకపోవడం, అధినేత నిర్ణయమే శిరోధార్యం గా గోదావరి జిల్లాలో కమ్మ సామాజిక వర్గం నేతలు పదవుల పందేరంలో వెనుక పడి పోయారు.

# ఉపాధ్యాయుల శిక్షణను వాయిదా వేయాలి



**కె గంగవరం, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

ఉపాధ్యాయులకు ఆరో విడత ఇచ్చే శిక్షణా కార్యక్రమాన్ని వాయిదా వెయ్యాలని కోనసీమ జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షులు నరాల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు ప్రభు త్వాన్ని కోరారు, ఈనెల చివరివారంలో క్రిస్మస్ పండుగ, డిపార్ట్మెంట్ టెస్టులు, స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఉన్నాయని ఆరో విడత శిక్షణా తరగ తులను వాయిదా వేయాలని కోరుతున్నా మన్నా రు, అలాగే జులై 2023 మధ్యంతర భృతి చెల్లించాలని, పెండింగ్ డిఏ విడుదల చేయాలని, సమ గ్ర శిక్ష అభియాన్ పరిధిలో పనిచేసే ఉద్యోగులకు ఎం.టి.ఎస్ వర్తింపచేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ వర్తింప చేసి కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో



**ముమ్మిడివరం, డిసెంబర్ 19 ( ప్రభాతవార్త )**

మండల పరిధిలో ని పలు అభివృద్ధి పనులును మండల పరిషత్ అభివృద్ధి అధికారి తాడి శ్రీ వెంకటాచార్య పరిశీలించారు. అన్నంపల్లి పంచాయతీ పరిదిలో సిసీ రోడ్ నిర్మాణాలు మరియు చిన కొత్తలంకలో క్యాటిల్ షెడ్లు నిర్మాణాలు అన్నంపల్లి, కొత్తలంక, చిన కొత్తలంక సచివాలయం సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించి తగు సూచనలు చేశారు.

# లబోదిబోమంటున్న లబ్ధిదారులు

**కె గంగవరం , డిసెంబర్ 19,( ప్రభాతవార్త )**



ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రకటించింది.ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల తర్వాత దీపం-2 పథకాన్ని అమలు చేశారు.ప్రారంభ ఆర్భాటమే తప్ప పథకం అమలు విషయంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శలు వస్తున్నాయి.చాలామంది లబ్ధిదారులు ఉచిత వంట గ్యాస్ కోసం బుక్ చేసుకొని డబ్బు చెల్లిస్తున్నారు.కానీ వారికి తిరిగి రావాల్సిన సబ్సిడీ మనీ రావడంలేదని లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు. గ్యాస్ ఏజెన్సీ ఉద్యోగులు నిర్లక్ష్యపు సమాధానం చెప్పడంతో లబ్ధిదారులు ఆవేదనకు గురివుతున్నారు.ఇక బ్యాంకులు మాకు సంబంధంలేదు అంటున్నారు.పేద ప్రజలకు పరిష్కారం దొరికే మార్గం కానరాక తమ గోడుఎవరికి చెప్పుకోవాలో తెలియక బాధితులు సంధిగ్ధంలో ఉన్నారు.అలాగే ఏ అర్హతలు ఉన్నవారు అర్హులు అన్న అవగాహన లేకపోవడం వలన లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు.కొంతమంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్ ఇంటికి డెలివరీ అయిన 3రోజుల్లో సబ్సిడీ డబ్బులు జమ అవుతున్నాయి. అందువల్ల వారు సంతృప్తి చెందుతున్నారు.సబ్సిడీ డబ్బులు రాని వారికే సమస్య అవుతోంది.కొంత మందికి నెల రోజులైనా డబ్బులు రావడం లేదు.రామచంద్రపురం నియోజవర్గం లో ఇదే పరిస్థితి నెలకొంది.కావున మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ఈ సమస్య పరిష్కారం కొరకు కృషి చెయ్యాలని లబ్ధిదారులు మరియు గంగవరం కూటమి నాయకులు వట్టికూటి రామప్రసాద్ ఆకాంక్షిస్తున్నారు.

# వేగుళ్లను కలిసిన సుబ్రహ్మణ్యం చౌదరి



**కె గంగవరం , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

కె గంగవరం మండలం యర్ర పోతవరం నీటి సంఘం అధ్యక్షుడిగా మరియు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నిడదవోలు సుబ్రహ్మణ్యం చౌదరి మండపేట శాసనసభ్యులు వేగుళ్ల జోగేశ్వరరావు ను తన అనుచరులతో మర్యాదపూర్వకంగా కలిశారు, ప్రతి ఏటా రబీ పంటకు నీటి ఎద్దడి వచ్చేదని దాని నివారణకు ఈసారి చర్యలు చేపడుతున్నామన్నారు తనకు సహకరించాలని డిసి చైర్మన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు, వీరితోపాటు మేడిశెట్టి రవి కుమార్,సలాది రమేష్, కొత్తపల్లి మురార్జీ, కొరిపెళ్ళ వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు

**పెద్దాపురం, డిసెంబరు 19 ( ప్రభాతవార్త ) :**



పెద్దపురం నియోజకవర్గ పరిధిలోని పామాయిల్ రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను పతంజలి ఫుడ్ లిమిటెడ్ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహిం చారు .ఈ సందర్భంగా పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ పెద్దాపురం ఎ జి ఎం డి.రవీంద్ర మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం, అధిక బడి దిగుబడు ల గురించి వివరించారు.అనంతరం మండల ఉద్యాన శాఖ అధికారి ఎన్. సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ రాయితీల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ ఆఫీసర్ డిఎల్ వెంకటేశ్వర్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం. వెంకట సాయి, కంపెనీ సిబ్బంది, ఆర్బి పట్నం, కొత్తూరు, సిబి దేవం, వాలి తిమ్మాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యోగా ఆశ్రమం ద్వారా ఆపదలో ఉన్నవారికి రక్తదానం



**అమలాపురం రూరల్ , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారు నిత్యం రక్తదానం చేస్తూ ఎంతోమంది ప్రాణాలు నిలబెడుతున్నారు. ఈ భాగంగానే కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో యాక్సిడెంట్ గురైన పరమట శేషగిరి కి బ్లడ్ తీవ్రంగా పోవడంతో ఏ నెగటివ్ బ్లడ్ అవసరం వచ్చి కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అతడికి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు లో ఏ సుధాకర్,ఎం కార్తీక్ బ్లడ్ ఇచ్చి ప్రాణం కాపాడారు. అదేవిధంగా గురువారం రాజమండ్రి గవర్నమెంట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న ప్లేట్లెట్స్ పడిపోయిన వారికి గర్భిణీ స్త్రీలకి యోగా ఆశ్రమం వారు నలుగురు దాతలు ఎల్ దుర్గా, టి అనిల్,ఏ శ్రీనివాస్ నాయుడు, ఏ వెంకటాద్రి నాయుడు వెళ్లి బ్లడ్ ఇప్పించి ప్రాణాలు నిలిపారు. మరియు రాజోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రక్తహీనత బాధపడే వారికి ఎం సుధాకర్,ఏ అనిల్, సుంకర దుర్గా బ్లడ్ ఇప్పించి ప్రాణం కాపాడారు. అదేవిధంగా అంబాజీపేట మిస్సమ్మ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీకి సర్జరీ నిమిత్తం ఇద్దరు దాతలు బి కిరణ్, సిహెచ్ రాజు బ్లడ్ ఇచ్చి ప్రాణం పోశారు. ఇప్పటివరకు దాతలు ప్రోత్సాహంతో 20 వేలకు పైగా రోగులకు యువతరం యువ సైన్యం నుంచి రక్తదానం చేసాము అని యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ డాక్టర్ జిమ్ యోగా శ్రీనివాస్ అన్నారు. ఎల్లప్పుడూ పేదవారికి ఎలాంటి సేవ చేయడంలో అయినా ముందుంటాము అని అన్నారు.

# ఖాళీ స్థలాలు పన్ను చెల్లించకపోతే జప్తు

## - పిచ్చి మొక్కలు తొలగింపు భాధ్యత వారిదే : కమిషనర్ టివి రంగారావు

**మండపేట , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

మండపేట మునిసిపాలిటీ పరిధిలో ఎక్కడైనా ఖాళీ స్థలాలు పన్నులు చెల్లించక పోతే ఆ ఆస్తి జప్తు చేస్తామని మండపేట మునిసిపల్ కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు. రెవిన్యూ సిబ్బంది, వార్డు అడ్మిన్ లతో గురువారం ఆయన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మండపేట లో ఇళ్ళ మధ్యలో లే అవుట్ ల్లో, శివారు ప్రాంతాల్లో చాలా ఖాళీ స్థలాలు ఉన్నాయన్నారు.ఏళ్ల తరబడి వాటి యజమానులు వాటికి సంబందించిన ఆస్తి పన్నులు చెల్లించడం లేదన్నారు. ఇప్పటికే నోటీసులు జారీ చేశామని చెప్పారు.కాగా ఆయా ఖాళీ స్థలాలు పిచ్చి మొక్కలు, తూప్పలు పెరిగి



పాములు పెరిగి సమీప ఇళ్ళ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.దీనిపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఆయా ఖాళీ స్థలాలు యజమానులు తక్షణమే వాటిని తొలగించుకోవాలని పేర్కొన్నారు. ఒకవేళ తొలగించక పోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయా వార్డుల్లో రెవెన్యూ సిబ్బంది, వార్డు ఎడ్మిన్ కార్యదర్శులు ఇంటింటి కి తిరిగి ఖాళీ స్థలాలు గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.చెత్త పిచ్చి మొక్కలు వున్న స్థలాల యజమానులు నుండి జరిమానాలు వసూలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అర్వో కేవిఎస్ శాస్త్రి, అర్ఐ అందే శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస రావు, వార్డు ఎడ్మిన్ సెక్రటరీ లు సిబ్బంది పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య లేకుండా చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే బండారు



**కోనసీమ బ్యూరో , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

నియోజకవర్గంలో ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని లక్ష్యంతో పనిచేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో రూ. 37.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఓ ఎచ్ ఎస్ ఆర్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్) కు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ హామీల లో భాగమై న ఇంటింటికీ తాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలి పారు. మూలస్థానం గ్రామంలోనే కాదని మొత్తం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని సత్యానందరావు తెలిపారు.

**స్థానిక సమస్యలపై మహిళలను ఆరా తీసిన ఎమ్మెల్యే**

అక్కడకు చేరుకున్న మహిళలతో ఎమ్మెల్యే మాట్లాడి స్థానిక సమస్యలపై ఆరా తీశారు.విద్యుత్ తీగలు. డ్రైనేజీ వంటి సమస్యలను దృష్టికి తీసుకు రావడం తో అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సత్యానందరావు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెర్ల గోపాల స్వామి, ఈదాల సత్తిబాబు, వంటిపల్లి సతీష్,భావిశెట్టి తాతాజీ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పలపాడు సొసైటీ మాజీ అధ్యక్షులు అబ్బులు మృతి తీరని లోటు : తుమ్మలపల్లి రమేష్

**గండేపల్లి , డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

గండేపల్లి మండలం ఉప్పలపాడుకు చెందిన మండల జనసేనపార్టీ నాయకులు మేడిబోయిన శ్రీను తండ్రి మాజీ సొసైటీ అధ్యక్షులు,సమైక్యాంధ్ర పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపోయిన అబ్బులు మృతి తీరనిలోటని జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ అన్నారు.శ్రీను, రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో సత్యదేవ నర్సరీ అధినేతలు పుల్లా పెద్ద సత్యనారాయణ ,చిన్న సత్యనారాయణ,ఎజిపి రమాకాంత్ రెడ్డి, రామకుర్తి మూర్తి,పేపకాయల రాంబాబు, సింగులూరి



రామ్ దీపు, ఉలిసి ఐరాజు,మొగిలి గంగాధర్, తదితరులు ఉన్నారు

# తైక్వాండో పోటీలలో విజయం సాధించిన భాష్యం స్కూల్ విద్యార్థులు : అభినందించిన ఎమ్మెల్యే బండారు



**కోనసీమ బ్యూరో,డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

ఢిల్లీలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఇటీవల జరిగిన జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో విజేతలుగా నిలిచిన భాష్యం స్కూల్ విద్యార్థులు కె శరత్ తేజ,వివేక్ వెంకట సాయిష్ వర్మ,జి విష్ణు శ్రీ తేజ లను వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జే సూరిబాబు ,గుబ్బల మూర్తి, కె సాయి కిరణ్ మరియు పిల్లల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక సరఫరా పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్

**కోనసీమ బ్యూరో , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**



భవన నిర్మాణ రంగానికి ఊతమిచ్చే దిశగా డిమాండ్ కు అనుగుణంగా ఉచిత ఇసుక సరఫరా ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కమిటీ సభ్యులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సెమీ మెకనైజ్డ్ ఇసుకరీచుల టెండర్ కండిషన్స్ అంశం, కొత్తగా గుర్తించిన ఇసుకరీచ్ ల అనుమతులు జారి గురించి, పట్టా భూములలో ఇసుక త్రవ్వకాల నిర్వహణపై చర్చ, చింతలూరు లంక రీచ్ నుంచి ఇసుక త్రవ్వకాల నిర్వ హణ, మల్లేశ్వరం ఇసుక రీచ్ నిర్వహణ, మండల, ప్రాంతీయ స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాల బలోపేతం, ఇసుక లభ్యత, సరఫరా అంశాల పురోగతిపై సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతం ఎనిమిది రీచ్ లలో మనుషుల ద్వారా ఇసుక త్రవ్వకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వీటిలో పులిదిండి, ఆత్రేయపురం ఊబలంక, వద్దిపర్రు-2, పొడగట్లపల్లి, అంకంపాలెం -2, నార్కెట్ మిల్లి, కపిలేశ్వరపురం ఓపెన్ రీచ్ లలో ఇసుక త్రవ్వకాలు జరుగుతున్నాయన్నారు. టెండర్ల ద్వారా ఇసుక త్రవ్వకాల కొరకు నియమించిన ఏజెన్సీలు వర్క్ ఆర్డర్ ఇచ్చిన మూడు రోజులలో తప్పనిసరిగా తవ్వకాలు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ యార్డ్ లకు ఇసుకను తరలించి అందుబాటులో ఉంచుతూ యధావిధిగా విక్రయాలు కొనసాగించాలన్నారు. ఇసుక వంటి సహజవనరుల వెలికితీత వినియోగంలో గనులు భూగర్భశాఖ పాత్ర కీలకమన్నారు. భవన నిర్మాణ రంగానికి ఊతం ఇచ్చే విధంగా ఉచిత ఇసుక పాలసీని పారదర్శకంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. అనుమతించిన ఇసుక రీచుల నుండి త్రవ్వకాలు పూర్తి స్థాయిలో నిర్వహిస్తూ సరఫరాకై చర్యలు గైకొనాలన్నారు. ఉచిత ఇసుకను తీసుకువెళ్లి ఎవరైనా విక్ర యించడం, నిల్వ చేస్తున్నట్లు గుర్తించిన యెడల చట్టపరమైన చర్యలను తీసుకోవాలన్నారు. గ్రామ పరిధిలో వ్యక్తిగత అవస రాలకు సమూహ నిర్మాణ పనుల కోసం వినియోగదారులు ఇసుకను ఎడ్లబండి లేదా ట్రాక్టర్ ద్వారా మనుషుల ద్వారా తవ్వకాలు నిర్వహించి తరలించు కోవాలన్నారు. జిల్లాలో అక్రమ ఇసుక త్రవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లయితే కేసులు బనాయించి చర్యలు చేపట్టాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ లు మరింత బలోపేతం చేయాలని అదేవిధంగా కంట్రోల్ రూమ్ నుంచి నిరంతర పర్యవేక్షణ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను పూర్తి స్థాయిలో నిరోధించాలన్నారు. ఉచిత ఇసుక సరఫరాలో ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన, ప్రవర్తించిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ప్రతి ఏజెన్సీ రోజువారీగా కనీసం 500 మెట్రిక్ టన్నుల ఇసుక త్రవ్వకాలు నిర్వహించాలని అంతకన్నా తక్కువ స్థాయిలో తవ్వకాలు నిర్వహిస్తే ఏజెన్సీని రద్దు చేయడం జరుగుతుందన్నారు. నూతనంగా వశిష్ట, గౌతమి నదులలో ఏడు రీచ్ లను గుర్తించడం జరిగిందని, వాటిలో పేరవరం, వెలిచేరు, రాజవరం, గోపాలపురం 1,2, మెర్లపాలెం, తాడిపూడి రీచులు ఉన్నాయన్నారు.

పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలకు సంబంధించి సంబంధిత పట్టాదారుని ద్వారా దరఖాస్తులు స్వీకరించి సర్వే, తదితర అనుమతుల కొరకు చర్యలు చేపట్టాలన్నారు. నూతనంగా ప్రతిపాదించిన రీచులకు నదీ సంరక్షణ అధికారి అనుమతి డీజీపీఎస్ సర్వే, మైనింగ్ ప్లాన్, పర్యావరణ అనుమతులు త్వరితగతిన వచ్చే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. నూతనంగా ప్రతిపాదిం చిన రీచులలో బల్క్ వినియోగదారుల కొరకు అన్ని విధాల ఆమోద యోగ్యమైన ఒక సెమీ మెకనైజెడ్ రీచ్ ను ఎంపిక చేయాలని ఆదేశించారు. రవాణా చార్జీలు ఎక్కువగా వసూలు చేస్తున్నారనే అభియోగాలు ఇకపై ఉత్పన్నం కాకుండా కమిటీ నిర్దేశించిన ధరలు నిర్దిష్టంగా పాటించే విధంగా లారీలు, ట్రాక్టర్ల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి నిర్దేశిత ధరలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావును ఆదేశించారు. సమయపాలన, రవాణాలో జాప్యాలు, నిరోధానికై ప్రతి స్టాక్ యార్డ్ లో కనీసం రెండు జెసిబిలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. గోదావరి నదిలో వంతెనలు, ఇతర నిర్మాణాలు కట్టడాలు ఉన్నచోట్ల వాటికి 500 మీటర్ల పరిధిలో ఎటువంటి త్రవ్వకాలు నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

**రాజమహేంద్రవరం , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త ) :**

వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించే జీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైందని తెలిపారు. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాసరామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పిస్తోందని జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22న (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు.. జీ తెలుగులో ప్రసారమవుతుందన్నారు . 35 చిన్న కథ కాదు సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుందని గణిత శాస్త్రంలో అంకెలు సృష్టిం చే మాయాజాలం, ఆకట్టుకునే కథాంశంతో మేళ వించిన అసాధారణ కథతో రూపొందిన ఈ సినిమాకి నందకిషోర్ ఈమని దర్శకత్వం వహిం చారు. ఈ సినిమాలో నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్ రాచకొండ, గౌతమి కీలక పాత్రలు పోషించారు. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా అలరించిన 35 చిన్న కథ కాదు సినిమాని జీ తెలుగు వేదికగా ప్రసారమ వుతుందన్నారు.

# ఎంపీ సానాకు ఘన స్వాగత ఏర్పాట్లు

**కాకినాడ , డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

ఉద్యోగి స్థాయి నుంచి రాజ్యసభకు ఎన్నికైన ప్రముఖ వ్యాపారవేత్త సానా సతీష్ బాబు ఆదివారం కాకినాడ రానున్నారు. అతనికి రాజ్యసభ పంపడం పట్ల పిఎం మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్లకు ఆంధ్ర కాపు సద్భావన సంఘం హర్షం వ్యక్తం చేసింది. గురువారం కాకినాడలోని కాపు కళ్యాణమండపంలో ఆ సంఘ నేతలు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ రాజ్యసభలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా జిల్లాకు విచ్చేస్తున్న సానాకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అందువల్ల ఆయన అభిమానులు, కూటమి నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని దాసు పిలుపునిచ్చారు.

# అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ పాలాభిషేకం

**అమలాపురం, డిసెంబర్ 19, ( ప్రభాతవార్త )**

పి.సి.సి. అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అమలాపురం ఈదరపల్లి వంతెన వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.ఈసందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రం హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బిజెపి అహంకారానికి నిదర్శనమని, భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని ధ్వజమెత్తారు. దళిత గిరిజన బిసి మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని,రాజ్యాంగ నిర్మాతను ప్రతిసారి బిజెపి హేళన చేస్తుందని అన్నారు. వెంటనే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.డిసిసి అధ్యక్షులు చిట్టిబాబు



,ఎఐసిసి మెంబర్ చీకట్ల అబ్బాయి,పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీనివాస్,అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పీసీసీ అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణారావు,ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసినారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ధోనిపాటి విజయ లక్ష్మి,జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాస రావు,నాయకులు ములపర్తి మోహనరావు,మండల అధ్యక్షు లు అప్పన శ్రీరామకృష్ణ, మహమద్ షకీలా,పేరి శర్మ,వస్కా బాబు,కొండేటి స్టాలిన్ బాబు, దేవరపల్లి రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ పొదుపు అవగాహన

**సీతానగరం,డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

మండలంలో చినకొండేపూడి పంచాయతీ పరిధిలో స్థానిక మూడు బొమ్మల సెంటర్ వద్ద విద్యుత్ పొదుపు అవగాహన కల్పించారు. జాతీయ ఇంధన పొదుపు, ఇంధన భద్రత లపై బుర్రకథ రూపంలో అవగాహన కల్పించగా విద్యుత్ పొదుపు భవిష్యత్ తరాలకు ఇంధన కొరత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉ ందన్నారు. ప్రధానంగా ఐఎస్ఐ మార్కు ఉన్న విద్యుత్ పరికరాలు, ఎల్ఈడి బల్బులు వాడాలని, ఏసీ లు, గ్రీజర్లు వాడేటప్పుడు అవసరం మేరకు మాత్రమే వినియోగించాలని, ఫ్యాన్లు, లైట్లు వేసి వదిలేయకుండా పొదుపుగా వాడితే భవిషత్ తరాలకు విద్యుత్ భద్రత కల్పించినవారము అవుతామని చిరంజీవి బుర్రకథ బృందం రావులపాలెం వారిచే ప్రజలకు అవగాహన కల్పించారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి : ఆర్.డి.ఓ శ్రీ రమణి

**గండేపల్లి , డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

రెవెన్యూ సదస్సులను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని పెద్దాపురం ఆర్.డి.ఓ శ్రీ రమణి సూచించారు.గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామ సభకు ఆర్.డి.ఓ ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. గ్రామ సభ లో 10 అర్జీ లు రాగా వీటిలో 8 సర్వే కొరకు, 2 రెవెన్యూ సంబందిత అంశముల పై వచ్చినవి.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీ నివాస్,మండల



సర్వేయర్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ సర్వేయర్లు, గ్రామ విఆర్ఓ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాకినాడలో ప్రారంభమైన దుర్గా ట్రేడ్ ఎగ్జిబిషన్

**కాకినాడ రూరల్ , డిసెంబర్ 19 ( ప్రభాతవార్త ) :**

కాకినాడలోని మెక్లారిన్ గ్రౌండ్లో శ్రీదుర్గా ట్రేడ్ ఫేర్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. బుధవారం సాయంత్రం ఈ ఎగ్జిబిషన్ను పారిశ్రామికవేత్త గ్రంధి బాబ్జి ప్రారంభించారు. అండర్ వాటర్ టన్నెల్, జలకన్య వంటివి ఆకర్షణగా నిలిచాయి. ఎగ్జిబిషన్ గేటు సొర్ర చేప ఆకారంలో వెళ్లేందుకు మార్గంగా ఏర్పాటు చేశారు. సొర్ర చేప నోటిలోనికి వెళ్తున్నట్లుగా ఆహ్లాదంగా అరుదైన రీతిలో దీనిని డిజైన్ చేశారు.

కాకినాడ నగర పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎగ్జిబిషన్ తిలకించాలని బాబ్జి కోరారు. ఈ కార్యక్రమంలో కవుడ మాజీ డైరెక్టర్ గట్టి సత్యనారాయణ , టీడీపీ నాయకులు బచ్చు



శేఖర్, బొబ్బిలి గోవిందు, చింత మాణిక్యం, నేమాని సత్యనారాయణ, దవులూరు భద్ర రావు తదితరులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# వారి విజయాల వెనుక అమ్మలు..

ప్రతి ఒక్కరి విజయం వెనుక ఓ స్ఫూర్తి దాగుంటుంది. అలా తమ విజయాలకు స్ఫూర్తి తమ తల్లే అంటున్నారు కొందరు ప్లేయర్లు. క్రీడల్లోకి అడుగుపెట్టడం మొదలు.. పాటలు ఒడిసిపట్టేలా పరోక్షంగా తమ తల్లి అందించిన, సహకారం మరవలేనిదని చెబుతున్నారు. అందుకే 'ఇది మా విజయం కాదు.. మా అమ్మల విక్టరీ" అంటూ మురిసిపోతున్నారు. ఇక తమ పిల్లలు సాధించిన విజయాలకు ఆ మాతృమూర్తులు కూడా ఉప్పొంగి పోతున్నారు. ప్లేయర్లు, సూపర్ మామ్స్ గురించి తెలుసుకుందాం..1




**అమ్మ సంపాదనతోనే..!** గుకేశ్.. గత నాలుగైదు రోజులుగా ఎక్కడ చూసినా ఇదే పేరు వినిపిస్తోంది. అతి పిన్న వయసులో 'చెస్ వరల్డ్ ఛాంపియన్ షిప్' గెలిచి ఒక్కసారిగా హీరో అయిపోయాడీ చెస్ ప్లేయర్. 18 ఏళ్ల వయసులో ఈ ఘనత సాధించిన అతడు.. 33 ఏళ్ల గ్యారీ కాస్పరోవ్ పేరుతో ఉన్న ఈ రికార్డును తిరగరాశాడు. అయితే తన విజయానికి కారణం తన తల్లిదండ్రులే అంటాడీ చెస్ హీరో, ముఖ్యంగా తన తల్లి పద్మ కుమారి తనకు ఆసక్తి ఉన్న రంగంలో ప్రోత్సహించడం వల్లే ఇప్పుడీ స్థాయికి చేరుకున్నట్లు చెబుతున్నాడు. గుకేశ్. 'మాది మధ్య తరగతి కుటుంబం. నా చిన్నతనంలో ఆర్థికంగా పలు సవాళ్లను ఎదుర్కొన్నాం అయినా నాకు ఆసక్తి ఉన్న చెస్‌కి వస్తానంటే అమ్మానాన్న అడ్డు చెప్పలేదు. 2017, 2018లో పోటీల్లో పాల్గొనడానికి సరిపడా డబ్బు లేక, స్పాన్సర్లు కూడా ముందుకు రాకపోవడంతో మా తల్లిదండ్రుల స్నేహితులే నన్ను ప్రోత్సహించారు. నాన్న రజినీకాంత్ ఈఎన్‌టి సర్జన్. తన కెరీర్‌ని సైతం పక్కన పెట్టి నా వెంటే ఉండేవారు. దాంతో కుటుంబ భారమంతా అమ్మ పైనే పడింది. మైక్రోబయాలజిస్ట్ అయిన మా అమ్మ సంపాదనతోనే మా ఇల్లు గడిచేది. అమ్మ నాతో ఎప్పుడూ ఒక మాట చెబుతుంది. 'నువ్వో గొప్ప చెస్ ప్లేయర్వే కాదు.. గొప్ప వ్యక్తివి కావాల'ని ఎప్పటికైనా అమ్మ కోరిక నెరవేరుస్తా.. అంటాడు గుకేశ్. ఇక తన కొడుకు ప్రపంచ చాంపియన్‌గా అవతరించాడని తెలుసుకున్న మరుక్షణం.. ఎంతో భావోద్వేగానికి లోనయ్యానంటున్నారు గుకేశ్ తల్లి పద్మ. ఫైనల్ జరిగిన రోజున ఫోన్, ల్యాప్టాప్ అన్నీ పక్కన పెట్టేశా. టీవీకే అతుక్కుపోయాం. గుకేశ్ గెలిచాడన్న వార్త వినగానే ఆనందం పట్టలేకపోయా. ఆ సమయంలో పది నిమిషాలు ఏడ్చాను. ఇది మాకెంతో అమూల్యమైన క్షణం. మా త్యాగాలకు ప్రతిఫలం దక్కినట్లనిపించింది. ముఖ్యంగా మావారి త్యాగానికి మా కొడుకిచ్చిన అందమైన బహుమతి ఇది! అంటూ సంబరపడిపోతున్నారు. టోర్నీ ముగిసి భారత్ చేరుకున్న తన కొడుక్కి సాదరంగా స్వాగతం పలికేందుకు ఆమె విమానాశ్రయానికి వెళ్లడం, అక్కడ ఎమోషనల్ అవడం.. ఈ వీడియో వైరల్‌గా మారింది.

**ఆ క్రమ శిక్షణే ఛాంపియన్‌ని చేసింది !** పిల్లలు వ్యక్తిగతంగా మంచి పేరు తెచ్చుకోవాలన్నా, కెరీర్‌లో రాణించాలన్నా తల్లిదండ్రులు క్రమశిక్షణతో వారిని పెంచడం ముఖ్యం. అలా చిన్నతనం నుంచి తన తల్లి తనను క్రమశిక్షణతో పెంచిన విధానమే తనను ఛాంపియన్‌ని చేసిందంటోంది షూటింగ్ క్వీన్ మనూ బాకర్. ఈ ఏడాది ప్యారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు గెలిచి.. ఒకే ఒలింపిక్స్‌లో రెండు మెడల్స్ సాధించిన తొలి భారతీయ మహిళా ఫేయర్‌గా చరిత్ర కెక్కిందామె. మా అమ్మ చాలా స్ట్రిక్ట్. ఉదయం లేచిన దగ్గిన్నుంచి రాత్రి పడుకునే దాకా. ప్రతిదీ ప్రణాళిక ప్రకారం జరగాలని రూల్ పెట్టేది. నా ప్రతి కదలికనూ సునిశితంగా గమనిస్తుంది. ఏదైనా మాట చెప్పినప్పుడు వినకపోతే కోప్పడేది కూడా ఇలా ఆమె క్రమశిక్షణే ఆటనూ సీరియస్ తీసుకునేలా చేసింది. అదే ఇప్పుడునన్నీ స్థాయిలో నిలబెట్టింది. నా జీవితంలో నాతో స్ట్రిక్ట్ ఉన్న వారు ఇద్దరే. ఇద్దరున్నారు. ఒకరు అమ్మ, మరొకరు నా కోచ్. అంటోంది. మనూ. ఆమె తండ్రి రామ్ కిషన్ నేవీ మర్చంట్ ఇంజినీర్. తన తండ్రి విధుల్లో పూర్తిగా ఉన్నప్పుడు మనూ తల్లి సుమేధానే ఇంటి బాధ్యతలు, పిల్లల పెంపకం.. వంటివన్నీ చూసుకునేవారు. మనూ క్రీడా కెరీర్ ప్రారంభమై ఆరున్నరేళ్లైంది. ఖేలో ఇండియా పోటీలు మొదలు ప్యారిస్ ఒలింపిక్ దాకా.. తాను పాల్గొన్న ప్రతి పోటీ ఓ సవాలే: గెలిచిన ప్రతి మెడల్ తాను పడిన కష్టానికి నిదర్శనం తను ఎక్కువగా ఇంటి ఆహారాన్ని ఇష్టపడు తుంది. అందుకే తన డైట్‌కు అనుగుణంగా సరైన ఆహారం అందించాలని ఆరాటపడు తుంటా, ప్యారిస్ ఒలింపిక్స్‌కి వెళ్లినప్పుడు అక్కడి ఆహారం తనకు పడక కొన్ని పదార్థాలను అప్పటికప్పుడు చేసి పంపించా.. ప్రతి అమ్మ తన పిల్లలకు మొదటి కోచ్‌గా మారాలి. అప్పుడే వాళ్లు అనుకున్నది సాధిస్తారు.. వ్యక్తిగతంగా, కెరీర్ పరంగా ఉన్నత స్థితికి చేరుకుంటారు.. అంటోంది సుమేధ.



## తిరుప్పావై
## 5వ పాశురము



మాయనై మన్ను వడమదురై
మైన్దనై
త్తూయ పెరునీర్ యమునై
త్తుఱైవన్నై
ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్
మణివిళక్కై
త్తాయై కుక్కడల్
విళక్కమ్ శెయ్ద దామోదరనై,
తూయోమాయ్ వన్దునామ్
తూమలర్ తూవిత్తొళుదు,
వాయినాల్ పాడి మనత్తినాల్
శిన్దిక్క
పోయ పిళ్లైయుమ్ పుకుదరువా
నిన్దనువుమ్
తీయినిల్ తూశాగుమ్ శెప్పేలో
రెమ్బావాయ్

మధురప్రజలు భగవంతుని సదా సేవించువారు. మంచి స్వచ్ఛమైన నీటితో నిండుగ ప్రవహిస్తున్న యమున నది ఒడ్డున ఉండువాడు, ఆశ్చర్యము గొలుపువాడు, యశోదాదేవి ఒడిలో పెరిగిన, మణిదీపము వంటి వాడైన దామోదరుడు. పరిశుభ్రంగా తయారై పుష్పములు అర్పిం చుదాం. సేవించుదాం. నోరార పాడుదాం. మనసారా ధ్యానం చేద్దాం. అగ్నిచే కాల్చబడిన దూదివలె గతజన్మలో చేసిన పాపములు వచ్చే జన్మలో చేయు పాపములు నశిస్తాయి. అందుకే ఆ దైవమును కీర్తించుదాం.

ఫలం: "పాప ప్రక్షాళన కొరకు"

# వృథా వస్త్రాలతో మహిళలకు ఉపాధి..



పరిర్యావరణానికి హాని కలిగించే రంగాల్లో 'ఫ్యాషన్' తప్పక ఉంటుంది. ఒక డ్రెస్ తయారవ్వడానికి ఎంత వస్త్రం వృథా అవుతుందో! అసలు ఒక రూపమంటూ రాకుండానే చిన్న చిన్న కారణాలకే పక్కన పడేసే వస్త్రాల కైతే కొదవేలేదు. ఇలా భూమి మీదకెంత చెత్త పోగేస్తున్నామో! దీనికి పరిష్కారం కనుక్కోవలనుకున్నారు ప్రకృతి, అక్షర.. ఆ ఆలోచన ప్రతిరూపమే 'జూహూ బీచ్ స్టూడియో!' భవిష్యత్తులో ఏంచేసినా పనికి రానివాటిపై పనిచేయాలి... అది మహిళలకు ఉపాధి చూపించాలి. అని చిన్నతనంలోనే అనుకున్నారట ప్రకృతి రావు, అక్షర మెహతా. ఇద్దరూ ఎన్ఐడీ, అహ్మదాబాద్‌లో డిజైనింగ్ కోర్సులు పూర్తి చేశారు. అక్కడే ఎంత వస్త్రం వృథా అవుతోందో అర్థమైంది వాళ్లకి. దీనితో పనికిరాని వస్త్రంతో దుస్తులు డిజైన్ చేయాలని నిర్ణయించు కున్నారు. ఫ్యాషన్ హబ్ అయిన ముంబయికి చేరుకుని 2019లో జూహూ బీచ్ స్టూడియో. ముంబయిలో ప్రధాన సందర్శక ప్రాంతాలలో జూహూ బీచ్ ఒకటి. వయసు, స్థాయితో సంబంధం లేకుండా అందరూ ఇక్కడికి వస్తారు. ఇసుకలో కూర్చొని సముద్రపు నీటిని చూస్తూ సేదతీరతారు. మా సంస్థ అన్ని వర్గాలవారికి సాయపడేదే. అందుకే దానికి జూహూ బీచ్ స్టూడియో అని పేరు పెట్టాం. పరిశ్రమల్లో తయారీక్రమంలో చిన్న మరక పడినా, చినిగిన ఆ వస్త్రాన్ని పక్కన పడేస్తారు. అలా వస్త్రమే కాదు గుండీలు, లెస్లు, దారాలు.. అలా ఎంత వృథానో! వాటనిననంటతో టోపీలు, బ్యాగులు, యాక్సెసరీలు, బొమ్మలు, దుస్తులు వంటివెన్నో తయారు చేస్తున్నాం. పాతవాటిలా కనిపిస్తాయన్న ఆలోచననే అక్కర్లేదు. వాటిని ప్రాసెస్ చేసి మరీ తిరిగి ఉపయోగిస్తాం. వీటన్నింటినీ తీర్చిదిద్దేది మహిళలే. ఇందుకోసం వారికి ప్రత్యేకమైన శిక్షణనీ ఇచ్చాం అంటోన్న ఈ మిత్ర ద్వయం 20 మంది పేద మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. వీలున్నప్పుడల్లా వర్క్‌షాప్‌లనీ నిర్వహిస్తుంటారు. ఇప్పటివరకూ కొన్ని వందల వీటర్ల వృథావస్త్రానికి తిరిగి రూపునిచ్చారు వీళ్లు. తమ డిజైన్లతో తారలనీ మెప్పిం చారు. తిరిగి వాడుకోవడం ఓ కల. దానికీ ప్యాషన్ కావాలి. ఖర్చు చేసే శక్తి పెరిగిందని ఇష్టా రీతిన దుస్తులు కొనేస్తున్నారు. ట్రెండ్ కాదు, విరిగిపోయిందంటూ దుస్తుల్నీ వస్తువుల్నీ వాడకుండా పక్కనపడేస్తున్నారు. కాబట్టే ఇంతలా వృథా పెరుగు తోంది. ప్రతిదాని విలువ గుర్తించడం బాగు చేసు కుని వాడటం వంటివి తెలిస్తే వృథా అన్నదే ఉండదు. అది తెలియ జెప్పాలనే మా ప్రయత్నం అంటోన్న వీరిని అభినందించా ల్సిందే కదా మరి.

## ముగ్గులకు ఆహ్వానం



మా చిరునామా
ఎడిటర్, 'చెలి' వార్త,
నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్,
డిబిర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్-80.
e mail:
cheli@vaartha.
com

# జుట్టుకు కొరియా మెరుపు..



**జిన్సెంగ్:** కుదుళ్లను బలోపేతం చేసేందుకు సాయపడే ఒక చెట్టు వేరు ఇది. తలపై దర్మపు రక్త సరఫరాను మెరుగు పరచి, వెంట్రుకలు పెరిగేందుకు తోడ్పడుతుంది. చర్మాన్ని పునరుత్తేజితం చేసి, కుదుళ్లు బలంగా ఉండేలా చేస్తుంది.

**వెదురు సారం (బ్యాంబూ ఎక్స్‌ట్రా టార్ట్) :** అందులో పుష్కలంగా ఉండే సిలికా శిరోజాలను దృఢంగా తయారు చేస్తుంది. వెంటుకలకు బయటి నుంచి రక్షణ వలయాన్ని ఏర్పరచి, చిట్లకుండా, ఆరోగ్యంగా పెరిగేలా సహకరిస్తుంది.

**సువాద్ (ఏమీనియా ఆయిల్):** దీన్ని కెమీలియా నూనె అని కూడా పిలు స్తారు. ఈ నూనెలో ఉండే ఒలిమెక్ యాసిడ్, ఆంటీ ఆక్సి డెంట్లు వెంట్రుకల్లో తేమను పట్టి ఉంచి, పొడిచారనివ్వ కుండా చేస్తాయి. వాటిని మృదువుగా, కాంతిమంతం గానూ చేస్తున్నాయి.

**ప్రపోలిస్:** తేనెటీగలు తయారు చేసే ఒక జిగురులాంటి పదార్థం. ఇందులో ఉండే యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్ఫ్లమేటరీ గుణాలు తల మీది ధర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతూ వెంట్రుకలు పెరిగేందుకు తోడ్పడతాయి. జుట్టు రాలడాన్ని నియంత్రిస్తుంది.

**బియ్యపు నీళ్లు:** కొరియన్ స్కిండోర్‌లో ప్రధానంగా కనిపించే బియ్యపు నీళ్లను జుట్టు నిగారింపు కోసమూ వాడతారు. ఇందులోని అమైనో యాసిడ్లు, విటమిన్లు, మినరల్స్ జుట్టుకు పోషణనందించి దృఢంగా మెరిసేలా చేస్తుంది. సాగే గుణాన్ని పెంచి వెంట్రుకలు చిట్లకుండా కాపాడతాయి.

# క్యాలరీలు తక్కువైతే బరువు తక్కువే!



కొందరు చూసిన వాళ్లంతా ఇళ్ల వేశామేట్ అంటున్నారీ మధ్య చాలా ఇబ్బందిగా ఉంటుంది. తక్కువ తింటున్నా, బరువెలా పెరుగుతున్నానో తెలియక, ఏం తినాలో కూడా అర్థం కావడంలేదు అంటారు. అలాగని తినడం మానొద్దు అంటున్నారు నిపుణులు. శరీరానికి శక్తితోపాటు కడుపునిండిన భావన ఇచ్చేలా కెలోరీలు తక్కువగా ఉన్న. బరువు సమస్య లేని ఆహారాలను ఎంచుకోమని సూచిస్తున్నారు. రోజువారీ ఆహారంలో బూడిదగుమ్మడి, కీరదోస, దోస, బీరకాయ, ముల్లంగివంటి కూరగాయ లుంటే తక్కువ కెలోరీలు అందుతాయి. వీటిలో పీచు, నీటిశాతం ఎక్కువ అలాగే టొమాటో, రెడ్‌పిప్పి కమ్ వంటి సిట్రస్ జాతికి చెందినవి కూడా తక్కువ క్యాలరీలనే ఇస్తాయి. బరువు పెరగకుండానూ వేస్తాయి. కెలోరీలెక్కువ లేకుండా తేలికగా జీర్ణ మయ్యే ఆకు కూరల్లో ఐరన్, ఎ, సి, బికె విట మిన్లు, మాంగ నీస్ వంటివి కూడా ఉంటాయి. పుట్ట గొడుగు ల్లోనూ తక్కువ క్యాలరీలతోపాటు విటమిన్ డి. సెలీనియం, జింక్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండి శరీరాన్ని శక్తిమంతం గానూ చేస్తాయి. వీటివల్ల బరువు సమస్యా... రాదు. అలాగే ఏదైనా స్నాక్స్ తినాలనిపించిన ప్పుడు కప్పు పాప్కార్న్ లేదా మొలకలొచ్చిన విత్తనాలు తింటే చాలు, తక్కువ క్యాలరీలు అందుతాయి. కడుపు నిండుతుంది. పామార్లోని పీచు జీర్ణవ్యవస్థను మెరుగ్గా జరిగేలా చేస్తుంది. కాఫీ, శీతలపానీయాలంటూ కాకుండా సాయంకాలం తాగే వేడివేడి సూప్స్ కూడా మంచి ప్రయోజనాలిస్తాయి. సూప్లోవేసే కూరగాయల నుంచి పోషకాలు, మిరియాలపొడిలోని సి బి విటమిన్లు శరీరానికి శక్తినిస్తాయి. డీహైడ్రేషన్కు గురికాకుండా పరిరక్షిస్తాయి..

**డైటింగంటే....** బరువు తగ్గడానికి ప్రత్యేకంగా డైటింగ్ చేయనవసరం లేకుండా ఆహారంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటే చాలు, యాపిల్, లిచీ, బొప్పాయి, జామ, స్ట్రాబెర్రీ, చెర్రీ, పుచ్చకాయ వంటి పండ్లను తినాలి. ఆయా సీజన్లలో వచ్చే పండ్లను ఎంచుకుంటే మంచిది. పీచు, అధికశాతం నీటితోపాటు విటమిన్లు, ఖనిజలవణాలు మెండుగా, కెలోరీలు తక్కువగా ఉండేవాటికి ప్రాధాన్యమిస్తే ఆరోగ్యానికి ఆరోగ్యం, అందానికీ అందం సొంతమవుతాయి. అధికబరువు సమస్యకు దూరంకావొచ్చు.

# కెరియర్‌లో ఎదగాలా?

కష్టపడి పనిచేస్తారు... మంచి ఫలితాలు రాబడతారు... అయినా కెరియర్‌లో ఎదిగే విషయానికి వచ్చేసరికి ఆడవాళ్ళు వెనకబడతారు. దీనికి వాళ్లను వాళ్ల మార్కెటింగ్ చేసుకోలేకపోవడమే కారణం అంటారు. బెర్నాడెట్ జాయ్. క్రాష్ యువర్ మనీ గోల్స్ సంస్థ సీఈఓ ఈమె ఎదగడానికి ఏం వేయాలో కూడా చెబు తున్నారు....సెల్ఫ్ మేడ్ మిలియనీర్... బెర్నడెటికి ఉన్న పేరు/ కానీ ఈ ఏషియన్ అమెరికన్ ఒకప్పుడు ఓ సాధారణ ఉద్యోగం. హెచ్ఆర్ రిక్రూటర్గా పదేళ్ల పనిచేశారు. చాలామంది మహిళలు ఎంత బాగా పనిచేసినా... తమ నైపుణ్యాలను, సాధించిన విజయాలను చెప్పు కోవడంలో తడబడటం గమనించారు. బెర్నాడెట్. అదే వారిని వెనకపడేలా చేస్తున్నామని గ్రహించారు. తన విషయంలోనూ ఆత్మపరిశీలన చేసుకున్నాకే ఉద్యోగాన్ని వదిలి వ్యాపారబాట పట్టారు. ఆంత్ర ప్రెన్యూర్గా రాణిస్తున్నారు. తనకు సాయపడిన 3 సూత్రాలను ప్రపంచంతో పంచుకున్నారిలా...



**లింక్‌లో పంచుకోండి:** కెరియర్లో స్థిరపడాలి. ముందుకు సాగాలనుకునే వారికి సాయపడే వేదిక లింక్డిన్. అయితే దాన్ని రెజ్యూమెకి ప్రతిరూపంలా మార్చొద్దు. సంబంధిత మీ హెడ్లైన్, సమ్మరీ సెక్షన్లలో తాజా విజయాలకు చోటిస్తూ వెళ్లండి. మీ నైపుణ్యాలను పరిచయం చేసే విష యాలకే ఖాతాలో చోటివ్వండి.. మీ ప్రతిభను, ప్రారంభాన్ని చూపే మార్గమిది.

**ఫీడ్బ్యాక్ కోరండి:** ఏదైనా వస్తువును కొనేప్పుడు ఖీఫీడ్‌బ్యాక్ తెలుసుకుంటాం... అవునా? మీ పని, ఉత్పత్తి వంటి విషయాలలోనూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం మర్చిపోవద్దు. దాని ప్రకారం మీ పనితీరులో మార్పులూ చేసుకోవాలి. లింక్‌లో అది రెకమెండేషన్‌గా కనిపిస్తుంది. మీరు పనిచేసిన వారి నుంచి రెకమెండేషన్ కోరొచ్చు. నా ఖాతాలో అవి చాలానే కనిపిస్తాయి. నా వ్యాపారాభివృద్ధికి అది చాలా ఉపయోగపడింది. నా బలాలివి అని చెప్పుకొంటే సరిపోదు. ఎదుటివారూ గుర్తించినప్పుడే మరింత ప్రయోజనం.

# 'దమ్ కీ రోట్'



విభిన్న రుచులకు హైదరాబాద్ నెలవు. ఆ వెరైటీలను ఆస్వాదించడంలో హైదరాబాదీలు ముందుంటారు. బేకరీ ఫుడ్‌లో ద బెస్ట్‌గా నిలుస్తుంది 'దమ్ కీ రోట్. ముఖ్యంగా ఇస్లామిక్ క్యాలెండర్‌లో మొదటి నెల ముహర్రమ్ మాసం పది రోజులు దమ్ కీ రోట్‌కు బాగా గిరాకీ ఉంటుంది. నిజాం కాలంలో ముహర్రమ్ సందర్భంగా బీదసాద లకు వీటిని పంచే సంప్రదాయం ఉండేది. టీ సాసర్ పరిమాణంలో ఉబ్బెత్తుగా ఉండే ఈ కుకీస్ రుచి పసందుగా ఉంటుంది. పోషకాల ఖజానాగానూ పేరుంది. గోధుమపిండి, సాబుదానా, తేనె, వెన్న, పాల ఉత్పత్తులు రంగరించి వెజిటబుల్ ఆయిల్‌లో వేయించి చేస్తారు. ఎగ్ ఫ్రీ కావడంతో శాకాహారులూ లాగించేయొచ్చు. సాధారణంగా ముహర్రమ్ మొదటి పదిరోజులూ వీటి విక్రయాలు సాగుతాయి. ఈ దఫా నెలంతా విక్రయించడానికి బేకరీదారులు సిద్ధమ య్యారు. వీటి ధర రూ.400 నుంచి రూ.750 వరకు పలుకు తున్నది. ఇంకెందుకు ఆలస్యం దమ్ కీ రోట్‌ను మీరూ ఆస్వాదించేయండి.

# వారి కోసం నేర్చుకోవాల్సిందే !

కొందరు ప్రక్కవాళ్ల పిల్లలను చేర్చిన స్కూల్లోనే చేర్చలని చేర్చుతారు. ఆర్థికఇబ్బంది ఉన్నాకూడా వాడి సైకిల్ అలాంటినే తన పిల్లాడికి కొనిపెట్టాతారు. . ఇలా ఇతరులతో అన్నింటిలో పోలికకు పెద్దపీట వేయుండం మాత్రమే కాకుండా, మన పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడేలా అందించడానికి మనవద్ద నైపుణ్యాలున్నాయా లేదా కూడా పరిశీలించుకోవాలి. మనలో లేనివాటిని నేర్చుకోవడానకి వెనుకడుగు వేయకూడదు.



* సంరక్షణతో పాటూ పిల్లలకు కొన్నిరకాల నైపుణ్యాలనూ అందించాలి. అని భవిష్యత్తులో వాళ్ల సామర్థ్యాలను మెరుగుపరుచు కోవడానికి దోహదపడతాయి. వాళ్లకు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచడం తల్లిదండ్రుల బాధ్యత తరచూ వాళ్లతో మాట్లాడటం వారి అవసరాలను చెప్పించడం, స్కూల్ విశేషాలు, అనుభవాలు అడిగి తెలుసుకోవాలి. ఇతరులతో వాళ్ళు కలివిడిగా మెలుగుతున్నారో లేదో గుర్తించాలి. పిల్లలు ఇవన్నీ నేర్చుకోవాలంటే ముందుగా పెద్దవాళ్లలో ఈ నైపుణ్యాలన్నీ ఉండాలి. అవి లేనిపక్షంలో నేర్చుకోవాల్సిందే అమ్మానాన్నలు ఎదుటివారిని చిరునవ్వుతో పలకరించడం, భయం, మొహమాటం లేకుండా కొత్త విషయాలను తెలుసుకోవడానికి సంశయించకపోవడం వంటివన్నీ పిల్లలు గమనించి అనుసరిస్తారు.
* ఇతరులపట్ల ప్రవర్తించే తీరు, ఎదుటివారికిచ్చే గౌరవమర్యాదలు, వారి గురించి మాట్లాడేవిధానం, స్నేహపూర్వకమైన సంభాషణ నిజం చెప్పడం, బాధ్యతల నిర్వహణ వంటి వన్నీ పెద్దవాళ్లను చూసి పిల్లలు నేర్చుకుంటారు. ఇంటి నుంచే ఈ ప్రవర్తనా నైపుణ్యాలన్నీ పిల్లలకు అలవడాలంటే తల్లిదండ్రులు వీటన్నింటినీ సక్రమంగా పాటించాలి. పెద్దవాళ్లు నేర్చుకుని మరీ నడుచుకుంటేనే చిన్నారులు కూడా ఈ నైపుణ్యాలను పెంచుకుంటారు.
* ఏ సందర్భంలోనూ సహనాన్ని కోల్పోకుండా సమస్యను పరిష్కరించగలిగే నైపుణ్యం తల్లిదండ్రులకు ఉండాలి. అలాకాకుండా ప్రతి చిన్నదానికి ఒత్తిడికి గురి అవుతుంటే పిల్లలూ అదే అసహనాన్ని పెంచుకుంటారు. తాము నియమాలు పాటించకుండా, పిల్లలను మాత్రం నేర్చుకోమనడం సరైన విధానం కాదు.
* సృజనాత్మకంగా ఆలోచించడం, ఇతరులను ప్రేమించి పేదవారికి సాయం చేయడం. ప్రతి పనినీ అంకితభావంతో పూరిచేయడం వంటి అన్నీ తల్లిదండ్రులకు ఉండాల్సిందే. అప్పుడే పిల్లలూ వాటిని అనుసరిస్తారు. అందుకే చిన్నారులు ఎదుగుతున్నారంటే వాళ్ల కోసం పెద్దవాళ్లు ముందుగా తమ నైపుణ్యాలను పెంచుకోవాలి.

## రంగవల్లి





సుధా మంజరి
సామిత్రి
యుఎస్ఎ

19 చుక్కలు 5 వరసలు
సరి చుక్కలు





ఎం.హారతి
మంగళంపాడు గ్రా.
నెల్లూరు

13 చుక్కలు
13 వరసలు
సరంచుక్క

# 'శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్' ట్రైలర్ సక్సెస్ మీట్

వెన్నెల కిషోర్ టైటిల్ రోల్ పోషిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్. రైటర్ మోహన్ రచన, దర్శకత్వం వహించారు. ఈ చిత్రం డిసెంబర్ 25న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ సక్సెస్ రైడ్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. ప్రెస్ మీట్‌లో వంశీనందిపాటి మాట్లాడుతూ అందరికీ నమస్కారం. శ్రీకాకుళం షెర్లాక్ హోమ్స్ ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 3 మిలియన్ డిజిటల్ వ్యూస్‌ని క్రాస్ చేయడం సినిమాకి బిగ్ ఎచీవ్‌మెంట్. ట్రైలర్‌కి మంచి రివ్యూస్ వచ్చాయి. ఈ సినిమా అందరినీ ఇంప్రెస్ చేస్తుంది. ఈ సినిమాలో కథే హీరో. కథని నమ్మి ఈ



సినిమాతో ముందుకు వెళ్తున్నాను. ఇది సస్పెన్స్ థ్రిల్లర్. సినిమా కంప్లీట్ అయిన తర్వాత పార్ట్ 2 ఎప్పుడనే ఎక్సయిట్మెంట్‌ని క్రియేట్‌చేస్తుంది. స్క్రీన్ ప్లే మైండ్ బ్లోయింగ్‌గా వుంటుంది. స్క్రీన్‌ప్లేనే ఈ సినిమాకి బలం. అన్నారు. డైరెక్టర్ రైటర్ మోహన్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర నేపథ్యంలో జరిగే కథ ఇది. వెన్నెల కిషోర్‌తో పాటు సినిమాలో నటించిన అందరూ ఆ యాసని చాలా చక్కగా ప్రాక్టీస్ చేసి నేర్చుకున్నారు. చాలా జెన్యూన్‌గా చేసిన సినిమా ఇది. రాజీవ్‌గాంధీ హత్యకి గురైన రోజు జరిగే కథ ఇది. ఆయన విశాఖ పర్యటన ముగించుకుని శ్రీపెరంబుదూర్ వెళ్లారు. అక్కడ హత్యకి గురయ్యారు అన్నారు. నిర్మాత రామణారెడ్డి మాట్లాడుతూ మోహన్ చెప్పిన కథ చాలా నచ్చింది. కథని నమ్మి ఈ సినిమాని చేశాను. సినిమా తప్పకుండా ప్రేక్షకులని అలరిస్తుంది అన్నారు. యాక్టర్ అనీష్ కురివిల్లా మాట్లాడుతూ, ఇదివరకు కొన్ని పోలీసు పాత్రలుచేశాను. కానీ ఇందులో ఫిజికల్‌కామెడీ ఎలిమెంట్ వుండే రోల్‌చేశాను. ఈ క్రెడిట్ మోహన్‌కి దక్కుతుంది. వెన్నెల కిషోర్‌తో చాలా సీన్స్ ఉంటాయి. ఆయనతో కామెడీ చేయడం చాలా కొత్త ఎక్స్ పీరియన్స్. చాలా ఎంజాయ్ చేశాను అన్నారు.

# 'డెక్కన్ సర్కార్' నుంచి పోస్టర్, టీజర్

కళా ఆర్ట్స్ బ్యానర్‌పై కళా శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మూవీ దక్కన్ సర్కార్. తాజాగా ఈ సినిమా పోస్టర్, టీజర్ లాంచ్ కార్యక్రమం తెలుగు ఫిలిం ఛాంబర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డి, తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ పాల్గొని చిత్రయూనిట్‌ను అభినందించారు. తెలంగాణ ఉద్యమకారుడు గాదె ఇన్నారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలోని కష్టాలను ఈ సినిమాలో చూపించారు. ఉద్యమంలో పని చేసిన కళా శ్రీనివాస్ ఎన్నో వ్యయ, ప్రయాసలకోర్చి ఈ సినిమా తీశాడు. ఉద్యమాన్ని చూపిస్తున్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరు ఆదరించాలి. చిత్రయూనిట్‌ను అభినందిస్తున్నాను అని అన్నారు. తెలంగాణ ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, ఇలాంటి సినిమాలను మనమంతా ఆహ్వానించాలి. ఈ సినిమాలో నటీనటులు బాగా చేశారు. ఒక సినిమాతో ఎన్నో కుటుంబాలకు ఉపాధి దొరుకుతుంది. అందుకే ఈ సినిమాను హిట్ చేయాలని కోరుతున్నాను. ఈ సినిమా విడుదల విషయంలో నా మద్దతు ఉంటుంది అని అన్నారు. డైరెక్టర్ కళా శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి ఎంతో గొప్పది, ఇక్కడి ప్రకృతి ఎంతో బాగుంటుంది. తెలంగాణలో ప్రతి అంశంపై సినిమా తీయొచ్చు. తెలంగాణ సినిమాలు ఇంకా ఎన్నో రావాల్సి ఉంది. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమాన్ని తెరపై ఆవిష్కరించాము. నిజ జీవితంలో మంచి క్యారెక్టర్ ఉన్న వారినే సినిమాలో క్యారెక్టర్లుగా తీసుకున్నాను. పోరాటాలకు విరామం ఉండదనే కాన్సెప్టుతో ఈ సినిమా చేశాను. సాయిచందు, జై శ్రీను వంటి తెలంగాణ ఆణిముత్యాలను కోల్పోయాం. ఉద్యమ కళాకారులను, నా ఆత్మీయులను ఈ సందర్భంగా తలుచుకోవడం భావోద్వేగంగా ఉంది. డెక్కన్ సర్కార్ ప్రీరిలీజ్ ఈవెంట్ త్వరలో నిజామాబాద్‌లో భారీగా నిర్వహించబోతున్నాము. ఈ సినిమాను ఆదరించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాను. మా సినిమా పోస్టర్, టీజర్ లాంచ్ కార్య క్రమంకు వచ్చిన అతిథులకు, తెలంగాణ ఉద్యమకారులకు, మీడియా మిత్రులకు



పేరుపేరున కృతజ్ఞతలు అని అన్నారు. ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ సినిమా కోసం కళా శ్రీనివాస్ ఎంతో శ్రమించారు. సినిమాను తెరకెక్కించిన తీరు బాగుంది. సినిమాకు మన అందరి సహకారం అవసరం. చిన్న సినిమాను పెద్ద హిట్ చేయాలి అని అన్నారు. నటి హేమ మాట్లాడుతూ, డైరెక్టర్ కళా శ్రీని వాస్ ఎంతో కష్టపడి ఈ సినిమాను తెరకెక్కించారు. ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకు ఎదుర్కొని ఒక మంచి సినిమాను మనముందు ఉంచారు. ఈ సినిమాను మనమంతా ఆదరించాలి. డైరెక్టర్ కళా శ్రీనివాస్ తన ప్రతిభతో 12 సంవత్సరాల ఉద్యమాన్ని 2 గంటల్లో చూపించారని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కొనియడారు. తెలంగాణ ఆత్మను ఆవిష్కరించబోతున్న సినిమా అంటూ కీర్తించారు. కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వంతో పాటు ముఖ్య పాత్రలోనూ డైరెక్టర్ కళ శ్రీనివాస్ పాత్ర ప్రశంసించదగినదని అన్నారు.



# 'బరాబర్ ప్రేమిస్తా' టీజర్ రిలీజ్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా బరాబర్ ప్రేమిస్తా. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్ రిలీజ్ కార్యక్రమంలో ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ మాట్లాడుతూ, నా రీసెంట్ మూవీ రామ్‌నగర్ బన్నీ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అయ్యింది. నేను నా నెక్ట్స్ మూవీ ఎలా ఉండాలని అనుకున్నానో అలాంటి సినిమా బరాబర్ ప్రేమిస్తాతో మీ ముందుకు రాబోతోంది అన్నారు. యాక్టర్ అర్జున్ మహి మాట్లాడుతూ, 2018లో ఇష్టంగా సినిమాతో మీ ముందుకు వచ్చాను. డైరెక్టర్ సంపత్ ఆమూవీ రూపొందించారు. ఇదే ప్రొడక్షన్‌లో వచ్చింది. ఇష్టంగా సినిమా చాలా బాగుం దనే ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడు ఆరేళ్ల గ్యాప్ తర్వాత ఇదే టీమ్ బరాబర్ ప్రేమిస్తా సినిమాను చేస్తోంది అన్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్, హీరోయిన్ మేఘనా ముఖర్జీ మాట్లాడుతూ బరాబర్ ప్రేమిస్తా సినిమాతో హీరోయిన్‌గా మీకు పరిచయం కావడం సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సంపత్, ప్రొడ్యూసర్స్ చందు, చిన్ని, ఎవిఆర్‌కి థ్యాంక్స్. ఈ సినిమా మీ అందరి ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉంది. మాటీమ్ అంతా సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం. త్వరలోనే మిమ్మల్ని అలరించేందుకు థియేటర్స్ లోకి వస్తాం అన్నారు. నిర్మాత చిన్ని గాయత్రి మాట్లాడుతూ బరాబర్ ప్రేమిస్తా సినిమా టీజర్ లాంఛ్ చేసిన డైనమిక్ డైరెక్టర్ వినాయక్‌కి థ్యాంక్స్ చెబుతున్నాం.

# విబి ఎంటర్టైన్మెంట్స్ బుల్లితెర అవార్డులు

విష్ణు బొప్పన వీబీ ఎంటర్టైన్మెంట్స్ 2023-2024 సంవత్సరాలకు గాను, బుల్లి తెర అవార్డుని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లో ఘనంగా ఒక ఈవెంట్‌ని ఆర్గనైజ్ చేసి, సినీ రాజకీయ ప్రముఖుల సమక్షంలో అవార్డుల ప్రధానోత్సవం చేసారు. ఈ ఈవెంట్‌కి సమర్పకులు, వర్చ్యుసా లైఫ్ స్పేసెస్‌కి సంబంధించిన వైగండ్ల వెంకటేశ్వర్లు, వీవీకే హోసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కి సంబంధించిన విజయ్ కుమార్, ఐశ్వర్య సిల్క్స్ లక్ష్మి, మరియు అడ్వాకేట్ నాగేశ్వర్‌రావు పూజారి. ఈ ఈవెంట్‌కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు, దర్శకులు ఎస్ వీ కృష్ణ రెడ్డి, నిర్మాత కె అచ్చిరెడ్డి, నిర్మాత మరియు అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ. జేడీ లక్ష్మి నారాయణ, హీరో పూరి ఆకాష్, మరియు హీరోయిన్ అర్చన. ఈ ఈవెంట్‌లో సీనియర్ నటి శ్రీలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం అందించారు. అంతేకాకుండా టీవీ ఆర్టిస్ట్స్‌కి, సోషల్ మీడియా ఇన్ఫ్లుఎంసెర్స్‌కి, యూట్యూబర్స్‌కి కూడా అవార్డుని ప్రధానం చేశారు.

అంతేకాకుండా, పది మంది పేద కళాకారులకి ఆర్థిక సాయం కూడా అందించారు. లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు అందుకున్న శ్రీలక్ష్మి మాట్లాడుతూ, వీబీ ఎంటర్టైన్మెంట్స్ బుల్లితెర అవార్డు వారికి నా ధన్యవాదాలు. ఇన్నేళ్ళుగా సినిమాల్లో నటిస్తున్న నన్ను గుర్తించి నాకు ఈ అవార్డుని అందించారు. మొదటగా నేను మా గురువు జంధ్యాలకి ధన్యవాదాలు చెప్పుకోవాలి. ఆ తర్వాత నేను పని



చేసిన డైరెక్టర్స్ అందరికీ థాంక్స్. నా మీద ఎప్పటికప్పుడు విశేష ప్రజాధారణ చూపిస్తున్న ప్రేక్షకులందరికీ నా కృతజ్ఞతలు. మిమ్మల్ని ఇలాగే అలరిస్తూ ఉంటాను. మరొక్కసారి ఇక్కడున్న వారందరికీ వీబీ ఎంటర్టై న్మెంట్స్‌కి ధన్యవాదాలు అన్నారు. ఈ ఈవెంట్‌కి హాజరైన అతిథులందరికీ ఘనా స్వాగతం లభించింది. అందరికీ ఏ ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు నిర్వాహకులు. శ్రీలక్ష్మితో పాటు అవార్డ్స్ అందుకున్న వారు: మానస, వేద, బిగ్ బాస్ ఫేమ్ బేబక్క, 30 ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీరాజ్, దివ్య వాని, రీతూ చౌదరి, బులెట్ భాస్కర్, రామ సత్యనారాయణ, మా అసోషియేషన్ మెంబర్ మాణిక్యం, మాదాల రవి.



ఫరియా అబ్దుల్లా నయా లుక్

# ఏప్రిల్ 10న 'జాక్- కొంచెం క్రాక్'

సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ అంటూ యూత్, మాస్ ఆడియెన్స్‌లో క్రేజీ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం జాక్ కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పైసీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్. ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్దు జొన్నలగడ్డ సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. కీలక పాత్రలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ వంటి వారు కనిపించ నున్నారు. ఇప్ప టికే సినిమా షూటింగ్ 80శాతం పైగానే పూర్తయ్యింది. శరవేగంగా షూటింగ్ చేస్తున్న చిత్ర యూనిట్ తాజాగా ఓఅప్డేట్ ఇచ్చింది. ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు రిలీజ్ చేశారు. వచ్చేఏడాది ఏప్రిల్ 10న ఈ మూవీని గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు. సమ్మర్ కానుకగా రాబోతోన్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే పూర్తి కానుంది.



# 'డ్రింకర్ సాయి' లిరికల్ సాంగ్ అదుర్స్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా డ్రింకర్ సాయి. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ నెల 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు డ్రింకర్ సాయి సినిమా నుంచి ఫోర్త్ సింగిల్ అర్థం చేసుకోవు ఎందుకే.. లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. అర్థం చేసుకోవు ఎందుకే.. లిరికల్ సాంగ్‌ను శ్రీ వసంత్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందించారు. ప్రముఖ సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడారు. ఈ పాట ఎలా ఉందో చూస్తే అర్థం చేసుకోవు ఎందుకే, అర్థం చేసుకోవు ఎందుకే, ఎన్నెన్నో చెబుతున్నా, ఏవేవో చేస్తున్నా, అర్థం చేసుకోవు ఎందుకే, అర్థం చేసుకోవు ఎందుకే.. నా చిన్ని లోకం నువ్వేనని, నాకున్న ప్రాణం నీదేనని, నాకన్నా ఎక్కువగా నిన్నేప్రేమించానని, ప్రేమన్న మాటే నీతో తెలిసొచ్చిందని, అర్థం చేసుకోవు ఎందుకే అర్థం చేసుకోవు ఎందుకే అంటూ లవ్‌లోని పెయిన్‌ను తెలి పేలా సాగుతుందీ పాట. నటీ నటులు: ధర్మ, ఐశ్వర్య శర్మ, పోసాని కృష్ణమురళి, శ్రీకాంత్ అయ్యంగార్, సమీర్, ఎస్ఎస్ కాంచి, భద్రం, కిర్రాక్ సీత, రీతుచౌదరి, ఫన్ బకెట్ రాజేశ్, రాజ ప్రజ్వల్, తదితరులు, టెక్నికల్ టీమ్: కాస్ట్యూమ్ డిజైనర్స్: ఎస్ఎం రసూల్, జోగు బిందు శ్రీ, స్టిల్స్: రాజు వైజాగ్, వీఎఫ్ఎక్స్: సుమరామ్ రెడ్డి.ఎన్, ఆర్ట్: లావణ్య వేములపల్లి, కొరియోగ్రఫీ: భాను, మోయిన్, డీవోపీ: ప్రశాంత్ అంకిరెడ్డి ఎడిటింగ్: మార్తాండ్ కె వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్: లక్ష్మీ మురారి మ్యూజిక్: శ్రీ వసంత్, లిరిక్స్: చంద్రబోస్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా: (సురేష్‌శ్రీనివాస్) ప్రొడ్యూసర్స్: బసవ రాజు శ్రీనివాస్, ఇస్మాయిల్‌షేక్, బసవ రాజు లహరి ధర్.



# ఈ నెల 27న 'మ్యాక్స్' విడుదల

కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ కథా నాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ మ్యాక్స్. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మి శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్ కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్ టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కానుంది. యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా తెరకెక్కిన మ్యాక్స్‌లో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఆల్రెడీ విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. తెలుగులో సుదీప్ అభిమానులు, ప్రేక్షకులు సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు. నటీనటులు: కిచ్చా సుదీప్, వరలక్ష్మీ శరత్ కుమార్, సునీల్, సంయుక్త హార్నడ్, సుకృతి వాగల్, అనిరుధ్ భట్, తదితరులు టెక్నికల్‌టీమ్: సినిమా టోగ్రఫీ: శేఖర్ చంద్ర ఎడిటింగ్: ఎస్ఆర్ గణేష్ బాబు, డైలాగ్స్: అశ్లేషా, లిరిక్స్: గోసాల రాంబాబు మ్యూజిక్: అజనీష్ లోకనాథ్, బ్యానర్స్: వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్, నిర్మాత: కలైపులి ఎస్.థాను దర్శకత్వం: విజయ్ కార్తికేయ.



# హిచ్‌కాక్ ప్రేరణతోనే 'అన్వేషణ': వంశీ

నేను అన్వేషణ సినిమా తీయడానికి హిచ్‌కాక్ కూడా ఓ ప్రేరణ. ప్రముఖ నిర్మాత ఏడిద నాగేశ్వరరావు వీసీఆర్ కొన్నప్పుడు అందులో సైకో చూశా. హిచ్‌కాక్ తీసిన మొత్తం 53 సినిమాలు చూసిన వ్యక్తిని నేను. ఆ విషయం పులగం చిన్నారాయణకు తెలుసు. నా ఆఫీసులో ప్రతి గోడ మీద హిచ్‌కాక్ గుర్తులు ఉన్నాయి. సినిమాకు అవసరమైనవి మూడు స్క్రిప్ట్, స్క్రిప్ట్, స్క్రిప్ట్ అని చెప్పాడు హిచ్‌కాక్. ఆయన మీద పులగం చిన్నారాయణ, రవి పాడి గొప్ప పుస్తకం తీసుకొచ్చారు. ఇదొక అద్భుతం. రచయితలు ఇద్దరూ నాకు సన్నిహితులు. ఈ పుస్తకం తొలి ప్రతిని చూసి థ్రిల్ అయ్యాఖిఖి అని సుప్రసిద్ధ దర్శకులు వంశీ చెప్పారు. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్ల అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్ పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ ఐఆర్ఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చారు. ఇందులో 45 మంది దర్శకులు, ఏడు మంది రచయితలు, పది మంది జర్నలిస్టులు రాసిన మొత్తం 62 వ్యాసాలు ఇందులో ఉన్నాయి. హైదరాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సుప్రసిద్ధ దర్శకులు వంశీ ఆవిష్కరించి తొలి ప్రతిని దర్శకులు హారీష్ శంకర్‌కు, రెండో ప్రతిని సీనియర్ నటులు నాజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా దర్శకులు వంశీ మాట్లాడుతూ, నేను హిచ్‌కాక్‌ను విపరీతంగా ప్రేమిస్తాను. ఆయన మీద ఇటువంటి పుస్తకం వేయాలని ఆలోచన రావడం ఒక అద్భుతం. నాకు తెలిసి భారతీయ భాషల్లో ఎవరూ ఇటువంటి ప్రయత్నం చేయలేదు. పుస్తకం కూడా అద్భుతంగా వచ్చింది. ఈ విధంగా ఎవరూ చేయలేరు. ఇది మళ్ళీ రీ ప్రింట్‌కి రావాలి అని చెప్పారు. దర్శకులు హారీష్ శంకర్ మాట్లాడుతూ మనందరి దురదృష్టం ఏమిటంటే హిచ్‌కాక్ సినిమాలు చూశాం కానీ ఆయన్ను చూడ లేదు. మన అదృష్టం ఏమిటంటే వంశీ సినిమాలతో పాటు ఆయన్ను చూశాం. ఆయనతో టైమ్ స్పెండ్ చేస్తున్నాం. చాలా మంది వంశీ గారిని హిచ్‌కాక్‌తో పోలుస్తారు. ఆంధ్ర హిచ్‌కాక్ అంటారు. నా దృష్టిలో హాలీవుడ్‌లో ఉన్న వంశీ హిచ్‌కాక్. ఆయన నుంచి పుస్తకం తొలి ప్రతిని అందుకోవడం నా పూర్వజన్మ సుకృ తం. నేను కూడా ఈ పుస్తకంలో ఒక సినిమా గురించి రాశా. ఇక పుస్తకం రాసే వాళ్లు నిజంగా దేవుళ్ళు. దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి మాట్లాడుతూ మూకీ నుంచి మాటల సినిమా వరకు తనదైన ముద్ర వేసిన అతికొద్ది మంది దర్శకుల్లో హిచ్ కాక్ ఒకరు. విజువల్‌తో చెప్పలేనప్పుడు డైలాగ్ ఉపయోగించాలని ఆయన చెప్పారు. ఆయన వర్టిగో, సైకో, బ్లాక్ మెయిల్ సినిమాలు అద్భుతం. సౌండ్ ఎలా వాడాలో కూడా చెప్పిన




దర్శకుడు ఆయన. బర్డ్స్ సినిమాలో బ్యాగ్రౌండ్ స్కోర్ లేదు. సీనియర్ నటులు నాజర్ మాట్లాడుతూ సినిమా గురించి మన దగ్గర పెద్దగా పుస్తకాలు లేవు. నేను ఫిలిం స్కూల్‌లో చదివినప్పుడు ఒక బుక్ ఉండేది. అది మాకు బైబిల్. హిచ్‌కాక్‌ను ఫ్రెంచ్ క్రిటిక్ ట్రూఫో ఇంటర్వ్యూ చేశారు. అది బెస్ట్ బుక్. అనుకో కుండా నేను ఈ కార్యక్రమానికి వచ్చాను. చాలా సంతోషంగా ఉంది. హిచ్‌కాక్ మీద పులగం చిన్నారాయణ, రవి పాడి బుక్ తీసుకు రావడం ఇంకా సంతోషంగా ఉంది అని అన్నారు.

# ఓఆర్ఆర్‌లో టోల్‌టెండర్లపై విచారణ కోసం సిట్

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 17:** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 30 యేళ్ల లీజ్‌కు ఇచ్చిన ఓఆర్ఆర్ కాంట్రాక్ట్ టెండర్లపై



స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) ద్వారా విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచా రణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. గురువారం అసెంబ్లీలో రాష్ట్ర రుణాలు-ఆర్థిక వ్యవహారాలపై జరిగిన స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న హరీశ్ రావు తాము ఓఆర్ఆర్‌ను అమ్మివేశారంటూ కాంగ్రెస్ నేతల ప్రచారాన్ని తప్పు పట్టారు. స్పందించిన రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్య మంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మిం చారన్నారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. హైదరా బాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి అమ్మేసుకున్నారని ఆరోపించారు. ఇక దీనిపై హరీశ్‌రావు విచారణ కోరారని, ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు.

### టెండర్‌ను రద్దు చేయమంటే..: హరీశ్‌రావు

ఓఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.



ఘట్‌కేసర్ సామాజిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

### మళ్లీ ఫుడ్‌పాయిజన్ కేసు

# మల్కాజ్‌గిరి పాఠశాలలో 33 మంది బాలికలకు అస్వస్థత

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

**ఘట్‌కేసర్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ సంఘటనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. మేడ్చల్ జిల్లా నాగారంలోని మల్కాజ్‌గిరి మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం సాయంత్ర ం విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ జరిగింది. గురుకుల పాఠశాలలో ఉదయం అల్పాహారంగా బొండా, మధ్యాహ్నం కోడికూరతో భోజనం చేసిన విద్యార్థినులు సాయంత్రం వాంతులు, కడుపునొప్పి అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో 450 మంది విద్యార్థినులు ఉండగా 33 మంది విద్యార్థినులు ఆహారంలో ఇన్‌ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరారు. పాఠశాల టీచర్లు, వార్డెన్, సిబ్బంది అస్వస్థతకు గురైన 33 మందిని ఘట్‌కేసర్‌లోని కమ్యూనిటీ ఆసుపత్రికి తీసుకువచ్చి చికిత్స చేయిస్తున్నారు. వీరికి వైద్యులు చికిత్స చేయగా కొలుకున్న విద్యార్థినులను గురుకులకు పంపించివేశారు. 20 మంది విద్యార్థినులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. జిల్లా వైద్యాధికారులు విషయం తెలుసుకొని ఆసుపత్రికి చేరుకొని పరిస్థితిని అంచనా వేసి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులు ఆందోళన పడకూడదని తగిన చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు కొందరు నాయకులు ఆసుపత్రికి చేరుకోగా వార్డెన్‌తో వాగ్వివాదం జరిగింది. గురుకుల పాఠశాలలో నిర్లక్ష్యంగా వంట చేయడంతోనే విద్యార్థినులు ఫుడ్‌పాయిజన్‌తో ఆసుపత్రి పాలయ్యారని, వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

# రైతు కూలీల లెక్కల సేకరణలో ప్రభుత్వం

## 28న కుటుంబానికి రూ.6 వేల ఆర్థిక సాయం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు కూలీల వివరాలను ప్రభుత్వం సేకరిస్తోంది. అందుకు ఉపాధి హామీ పథకం జాబ్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటోంది. జాబ్ కార్డు ఉన్న వారిలో వ్యవసాయం భూమి లేని కూలీలు ఎంత మంది ఉన్నారోననే వివరాలను తీస్తోంది. వారందరికీ ఈ నెల 28న కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒక్కో ఫ్యామిలీకి రూ.6 వేల ఆర్థిక సాయం చేయనుంది. ఆరు గ్యారంటీల్లో భాగంగా ప్రతి ఏటా వ్యవసాయ కూలీలకు రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. పథకం ప్రారంభం సందర్భంగా ఇప్పుడు సగం డబ్బులు, తర్వాత మిగతా సగం ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల అకౌంట్లో వేయాలని సర్కారు నిర్ణయానికి వచ్చింది. ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీలు అందరికీ ఇప్పటికే పోస్టు ఆఫీసుల్లో ఖాతాలు ఉన్నాయి. ప్రభుత్వం అందించే సాయం కూడా నేరుగా వారి అకౌంట్‌లో జమ చేయాలనే ఆలోచనతో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద 51 లక్షల మందికి జాబ్ కార్డులు ఉన్నాయి. ఈ స్కీమ్లో ప్రతి ఏటా 100 రోజుల పాటు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తున్నది. అందులో 25 వేలు మంది మాత్రమే వంద రోజుల పాటు కూలీకి వెళ్తుండగా, 60 నుంచి 70 రోజుల పాటు కూలీ పనులు చేసిన లబ్ధిదారుల సంఖ్య 2.50 లక్షలు ఉన్నట్టు ఆఫీసర్లు గుర్తించారు. ఇందులో గుంట భూమిలేని కూలీలు ఎంత మంది ఉన్నారు? అర ఎకరం వరకు ల్యాండ్ ఉన్న కూలీల సంఖ్య ఎం? అని విడివిడిగా జాబితా తయారు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

# ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌లో మార్పులతోనే 317 వివాదాలకు శాశ్వత పరిష్కారం

## సమస్య పరిష్కారానికి సబ్ కమిటీ ఏర్పాటు చేశాం

## 32వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయి

## శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కేంద్రహోంశాఖ నుంచి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ లో మార్పులతోనే 317జీవో వివాదాలకు శాశ్వత పరిష్కారమని.. శాస్త్రీయంగా సమస్య పరిష్కారం జరిగేలా ప్రయత్నం చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో జీవో ఎంఎస్ నంబర్ 317ను జారీ చేసిన నేపథ్యంలో స్థానికత కోల్పోయిన వారికి న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏవీఎన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, ప్రొఫెసర్ కోదండరామ్ ప్రశ్నించగా.. అందుకు ముఖ్యమంత్రి తరపున దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధాన మిచ్చారు. కేంద్రహోంశాఖ నుంచి ప్రెసిడెన్షియల్ ఆర్డర్ లో మార్పులతోనే జీవో 317 వివాదాలకు శాశ్వత పరిష్కారమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడు జోన్లు, రెండు మల్టీ జోన్లతో అశాస్త్రీయంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెచ్చారని విమర్శించారు. దీంతో ఉద్యోగుల స్థానికత, సీనియార్టీలపై వివాదాలు రేగాయని, నాలుగు జిల్లాలకు కొత్త ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. 317జీవో రద్దు చేద్దామన్న మళ్లీ కొత్త సమస్యలొస్తాయన్న ఆందోళన ఉందన్నారు. 317జీవోను ఉద్యోగులు మరణ శాసనంగా భావించారన్నారు. రాష్ట్ర ఉద్యోగుల ఫౌజు సమస్యలతో పాటు సెంట్రల్ ఎంప్లాయిస్ ఫౌజు కేసులపై కూడా నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. 317జీవో బాధితులకు న్యాయం చేసేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే సబ్ కమిటీ ఏర్పాటు చేశారన్నారు. దరఖాస్తుల వడపోత తర్వాత ప్రస్తుతం 32వేలకు పైగా దరఖాస్తులు ఉన్నాయన్నారు. ఇప్పటికే 12 సార్లు సబ్ కమిటీ సమావేశమైందని, స్థానికత వివాదంగా మారిందని, అడ్వకేట్ జనరల్ తో ఐదు సార్లు భేటీ అయ్యామని మంత్రి తెలిపారు. శాస్త్రీయంగా సమస్య పరిష్కారం జరిగేలా ప్రయత్నం చేస్తున్నా మన్నారు. ఉద్యోగుల సర్వీస్, పదోన్నతుల పరిరక్షణకు గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 2018లో తీసుకొచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలులో ఉండేంత వరకు సమస్యలు



ఎదురవుతున్నాయని, వాటిని పరిష్కరించే ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొన్ని వెసులుబాటుతో 317జీవో కు సంబంధించి వివిధ శాఖల పరధిలోని కొన్ని వందల దరఖాస్తులు పరిష్కరించామని వెల్లడించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ 317జీవోతో కొన్ని లాభాలు కూడా ఉన్నాయని వివరిస్తూ అటువంటి వాటిని కొనసాగిస్తూ.. సమస్యలను పరిష్కరించాలని సూచించారు. 317జీవోపై శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, మంత్రి శ్రీధర్ బాబు మధ్య ఆసక్తికర చర్చ సాగింది. 317 జీవోను ఆనాడు విమర్శించిన ఎమ్మెల్సీ కోదండరాం ఇప్పుడు రెండుమూడు జిల్లాలకు ఎఫెక్టు అయ్యిందన్నారని, ఆనాడు తెలంగాణ అంతా బాధపడుతుందని మాట్లాడారని గుర్తు చేశారు.

# రేషన్ డీలర్లకు బీమాతో ధీమా

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ముగ్గురిపై పి.డి. యాక్ట్

### పౌర సరఫరాల మండల స్థాయి గోడౌన్‌ల వద్ద

### వెయింగ్ మిషన్‌లు, సప్లయ్ చైన్‌పై నిఘా

### సంక్రాంతి తరువాత అర్హులందరికీ తెల్లరేషన్ కార్డులు

### శాసనసభలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** పౌర సరఫరాల బియ్యన్నీ అక్రమంగా విక్రయించాలని చూస్తే చర్యలు కఠినంగా ఉంటాయని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. రేషన్ డీలర్లకు బీమాతో ధీమా కల్పిస్తామని వరాలు ప్రకటించారు. ప్రశ్నోత్తర్తరాల సమయంలో ఆయన సమాధానం చెబుతూ ఇప్పటివరకు చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న దొడ్డు రకం బియ్యాన్ని ప్రజలు వినియోగించుకోక పోవడంతో పక్కదారి పడుతున్న మాట వాస్తవమే నన్నారు. ఆ బియ్యం బ్లాక్ మార్కెటింగ్ ద్వారా పాలిషింగ్ చేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ తరహా నేరాలకు పాల్పడిన ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ముగ్గురు మీద పి.డి.యాక్ట్ కింద కేసులు నమోదు అయ్యాయన్నారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులందరికి సన్న బియ్యం పంపిణీ చేయాలన్న నిర్ణయం తీసుకుం దన్నారు. శాసనసభలో కునమనేని సాంబశివ రావు తదితరులు అడిగిన పలు ప్రశ్నలకు స్పం దిస్తూ చౌక ధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర సరుకుల పంపిణీ అంశంపై రాష్ట్ర క్యాబినెట్ ముందు పెట్టి చర్చిస్తామన్నారు.
సివిల్ సప్లైస్ మండల స్థాయి గోడౌన్ ల వద్ద ఇకపై వెయింగ్ మిషన్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. 50 కిలోల బియ్యం బస్తాలో తక్కువగా వస్తున్నాయన్న అంశంపై ఆయన మాట్లాడుతూ మొత్తం సప్లైస్ చైన్ మీద నిఘా పెట్టబోతున్నామన్నారు. అయితే గన్నీ బ్యాగ్ ల వెయిట్‌ను మిన హాయించుకుని బియ్యం పంపిణీ చేస్తున్నా మన్నారు. సంక్రాంతి తరువాత రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వారందరికి తెల్ల రేషన్ కార్డులు అందిస్తామని ఆయన సభకు తెలిపారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో కొత్తగా చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు దారులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ చేసే ప్రక్రియ కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిదన్నారు.
రాష్ట్రంలో 17,256 చౌకధరల దుకాణాలు ఉన్నాయని 4వేల తండాలు కొత్త గ్రామ పంచాయతీలుగా ప్రకటించారని అక్కడ కొత్తగా చౌకధరల దుకాణాలు ఏర్పాటు చేయ దానికి వీలును పరిశీలిస్తామని తెలిపారు. క్వింటాల్‌కు 140 రూపాయల చొప్పున చెల్లిస్తున్నామని తెలిపారు. చౌకధరల దుకాణాలడీలర్లకు నెలకు గ్రామీణ ప్రాంతాల వారికి 35వేల వేతనం, పట్టణ ప్రాంతంలో 40వేల వరకు వేతనం ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు.

# అటవీ, రెవెన్యూ సంయుక్త సర్వేకు ప్రయత్నం

### పోడు భూముల సమస్యల పరిష్కారానికి కృషి

### భవిష్యత్తులో 809 మంది సర్వేయర్ల నియామకానికి కసరత్తు: మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** అటవీ, రెవెన్యూ సరిహద్దు వివాదంతో సామాన్యులు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి సంయుక్త సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందని, రాబోయే రోజుల్లో 809 మంది సర్వేయర్లను నియామకానికి కసరత్తు చేస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిస్థితిపై ఎమ్మెల్యేలు పాయల శంకర్, ప్రశాంతరెడ్డి, గంగుల కమలాకర్, గిరిజనులు అటవీ అధికారుల మధ్య భూవివాదంపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోమన్ అడిగిన ప్రశ్నలకు రెవెన్యూ మంత్రి సమాధానం ఇచ్చారు.
ధరణిపై ఎలాంటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్, సిసిఎల్‌స్థాయి వరకు లేవని సభకు రెవెన్యూ మంత్రి సమాధానం ఇచ్చారు. 35 నియోజకవర్గాలలో అటవి,రెవెన్యూ సరిహద్దు వివాదాలు ఉన్నాయని తెలిపారు. పాయల్‌శంకర్ మాట్లాడుతూ ఆక్యుపేషన్ రైట్ ఆఫ్ సర్టిఫికెట్ కలెక్టర్ ఇచ్చాక కూడా పివోబిలో పేర్కొనడం తగదని తెలిపారు. 1970కి పూర్వం అటవీభూమి కాస్తు చేసుకొంటున్న వారికి యాజమాన్య హక్కులు కల్పించాలని ఆయన కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో అటవీశాఖ అధికారులు పోడుభూములు సాగుచేసుకొనేవారికి అన్ని హక్కులు ఉన్నా దాడులు చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇటీవల ఒక మహిళ లక్ష్మి ఆమెపేరు ఆత్మహత్యాయత్నంచేసుకొందని వేధింపు అటవీశాఖ నుంచి ఆపాలని ఆయన కోరారు. మహబూబ్‌బాద్ ఎమ్మెల్యే మురళీ మట్టేవాడ, నారాయణపూర్ సీతానగరం, గూడురు మండలంలో అబ్దుల్‌అజమ్మల్ పేరుతో భూములు ఉన్నాయని తెలిపారు.

# అసెంబ్లీ నిర్వహణపై ప్రతిపక్షాల అసహనం

### సభాధ్యక్షునిదే పూర్తి అధికారమన్న అధికారపక్షం

### అప్పుల స్వల్పకాలిక చర్చపై మాటల యుద్ధం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. అప్పులపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలాయి. సభ కార్య కలాపాలపై సభ్యులకు సమాచారం ఇవ్వ ట్లేదని విపక్షాలు అసహనం వ్యక్తం చేశాయి. సభలో మధ్యాహ్నం స్వల్పకాలిక చర్చగా అప్పుల విషయమై స్పీకర్ అనుమతితో డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్క గత ప్రభుత్వ హయంలో తెచ్చిన అప్పులు, వాటి నిమిత్తం తాము చెల్లిస్తున్న భారం, సంక్షేమ పథకాలకు నిధుల ఖర్చు చేస్తున్న తీరును గూర్చి సభకు వివరించే ప్రయత్నం చేశారు. అయితే దీనిపై విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఎజెండా ప్రకారం ప్రస్తావించిన అంశాలపై చర్చించాలని పట్టు పట్టాయి. ముందస్తు ఎటువంటి సమచారం లేకుండా అర్ధంతరంగా ఇతర అంశాలపై చర్చిస్తే తాము ఎలా ప్రిపేర్ కాగలమని ప్రశ్నించాయి. శాసనసభా రూలుకు ఇది విరుద్ధంగా ఉందని మండిపడ్డాయి. ఇది మంచి సంప్రదాయం కాదని, సభలో స్పీకర్‌కు తీసుకునే అధికారం ఉన్నా, సమాచారం ప్రతిక్షాలకు అందించాల్సి ఉందన్నాయి ఈ విషయమై అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వవాదం చోటు చేసుకుంది. శాసనసభ నడుపుతున్న తీరుపై విపక్షాలు ఆక్షేపిం చాయి. సమాచారం లేకుండా ఆర్థిక పరిస్థితిపై చర్చ పెట్టారని విమర్శిం చాయి. శాసనసభ నిబం ధనల ప్రకారం సభ నిర్వహించాలని ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ స్పీకర్ దృష్టికి తెచ్చారు. శాసనసభ నడిపే తీరు ఇది కాదని భారాస ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యాఖ్యానించారు. సభ్యులకు సమాచారం లేకుండా ఎలా మాట్లాడతారని భాజపా పక్షనేత మహేశ్వరరెడ్డి స్పీకరుకు ఫిర్యా దుచేశారు. ఈ క్రమంలో విపక్ష, అధికార సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి సభలో గందరగోళం నెలకొంది. విపక్ష సభ్యుల విమర్శలపై శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సభ నిర్వ హణలో కొంత సమాచార లోపం జరిగిందని అంగీకరించారు. అయితే దీనికే స్పీకర్ సారీ చెబుతారా? అని మండిపడ్డారు. స్పీకర్ కార్యాలయం తీసుకునే నిర్ణయాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండాల్సిం దేనని స్పష్టం చేశారు. విపక్షాల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పాటి సమాచార లోపానికి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కల్పించుకొని హరీష్ చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

# కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్





**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** అంబేద్కర్‌ని అవమాన పరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అమిత్ షా మీద ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ మీద మాట్లాడిన అమిత్ షా పై తెలంగాణ వ్యాప్తంగా దళిత సంఘాలు పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఏముందో కిషన్ రెడ్డి,బండి సంజయ్ చెప్పాలన్నారు. అలాగే సభలో అమిత్ షా అంబేద్కర్ మీద ఆరోపణలు చేసే బిఆర్ఎస్ ఎందుకు మాట్లాడడం లేదని మంత్రి ప్రశ్నించారు. రాజ్యసభలో ఈ విషయంపై ఎంపిలకు ఏం చెప్పారో స్పష్టం చేయాలన్నారు. బిఆర్ఎస్ –బిజెపి దోస్తీ వల్లే వీరు స్పందించడం లేదని మండిపడ్డారు. బీజేపీకి స్వాతంత్ర్య నిర్మాణం లో రాజ్యాంగ నిర్మాణంలో పాత్ర లేదని ఇంగ్లీష్ వాళ్ళకి తావేదారులుగా పని చేసిన పార్టీ బిజెపి అని విమర్శించారు.

### ఆయన వ్యాఖ్యలు బిజెపి అహంకారానికి నిదర్శనం

### పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్



బిఆర్.అంబేద్కరే తమకు దేవుడని..కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు బిజెపి అహంకారానికి నిదర్శనమని పిసిసి ఛీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నా రు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పై వ్యాఖ్యలతో దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లేనన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగంగానే ఇందతా జరుగుతుందన్నారు. మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చే స్తూ రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోందన్నారు. మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యిందని అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్‌షా వెంటనే క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున నిరస నలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం తపించే కాంగ్రెస్ లక్షల, కోట్లు సార్లు అయినా డా.అంబేద్కర్ పేరు తలుస్తునే ఉంటుందన్నారు.. స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ, నెహ్రూలను విమర్శిస్తున్న బిజెపి ఇప్పుడు అంబేద్కర్ వెంటబడ్డారని అమిత్‌షాపై చర్యలు తీసుకునేంతవరకూ కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని మహేష్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

### ఎన్టీఆర్ ఘాట్‌పై రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపినాథ్, మాధవరం కృష్ణారావు

సెక్రటేరియట్ పక్కనే ఉన్న ఎన్టీఆర్ ఘాట్ ను తొలగిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావులు అన్నారు. ఈమేరకు గురువారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ ను బతికుండగా వేధించిన కాంగ్రెస్ నేతలు ఆయన చనిపోయాక కూడా వదలడం లేదని మండిపడ్డారు. ట్యాంక్ బండ్‌ను నాడు అభివృద్ధి చేస్తానంటే ఎన్టీఆర్ ను కాంగ్రెస్ నేతలు అడ్డుకున్నారని అయినా ఎన్టీఆర్ కుర్చీ వేసుకుని మరీ ట్యాంక్ బండ్‌ను నిర్మించారన్నారు. హైదరాబాద్ అభివృద్ధిపై ఎన్టీఆర్‌ది చెరగని ముద్రఅని ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్డు ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారన్నారు. ఎన్టీఆర్ ఘాట్ జోలికి వస్తే ఊరుకునేది లేదని .ఈ ప్రభుత్వం ఎన్ టి ఆర్, కేసీఆర్ మార్క్ లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నందని వారు మీ ప్రయత్నాలు సఫలం కావని విమర్శించారు.

### అంబేద్కర్ స్ఫూర్తితోనే మోడీ ప్రయాణం

### బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్


అంబేద్కర్ స్ఫూర్తితో మోడీ ముందుకు వెళ్తున్నారని ఏదో విధంగా అమిత్‌షా మాటలు రచ్చ చేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని బిజెపి ఎమ్మెల్యే పాయల్‌శంకర్ విమర్శించారు. గురువారం అసెంబ్లీ మీడియా పాయింటన వద్ద ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని రెండు సార్లు ఓడించిందన్నారు. ఫేక్ వీడియోలు వైరల్ చేస్తూ అమిత్ షా మాటలు వక్రీకరిస్తున్నారని అంబేద్కర్‌ను బిజెపి దేవునితో సమానంగా చూస్తుందన్నారు. కాంగ్రెస్ నేతలే అంబేద్కర్ విగ్రహం దగ్గరికి చెప్పులతో వెళ్లి అపవిత్రం చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక, బీజేపీకి మంచి పేరు వస్తుందని ఇలా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ గారిని ఎలా అవమనిచిందో ప్రజలకు తెలుసని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

# వచ్చే యేడాది నుంచి కొడంగల్ మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు

### ఎన్ఎంసి నిబంధనలకు అనుగుణంగా ఫ్యాకల్టీని నియమించాం

### శాసనమండలిలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఆ రాష్ట్రంలో వచ్చే ఏడాది నుంచి కొడంగల్ మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు తీసుకోనున్నట్టు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ శాసనమండలిలో ప్రకటించారు. రాష్ట్రంలోని 8 మెడికల్ కాలేజీలకి నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతి ఇవ్వలేదన్న మాట వాస్తవమా? అని సభ్యుడు ఎంఎస్ ప్రభాకర్ రావు గురువారం శాసనమండలి సమావేశాల సమయంలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ సమాధానమిచ్చారు. 8 మెడికల్ కాలేజీలకి అక్టోబర్ 15న ఎన్ఎంసీ నుంచి లెటర్ ఆఫ్ పర్మిషన్(ఎల్‌వోపీ) ఆమోదంతో కాలేజీలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న కొడంగల్‌లో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి కొడంగల్ కాలేజీలో అడ్మిషన్లు ప్రారంభిస్తామన్నారు. మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్, పారామెడికల్ కాలేజీలు కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ఈ ఏడాది 8 కొత్త మెడికల్ కాలేజీలను ప్రారంభించామని మంత్రి గుర్తు చేశారు. ఒక్కో కాలేజీలో 50 సీట్లు అందుబాటులోకి వచ్చాయన్నారు. అన్ని కాలేజీల్లో ఎన్ఎంసీ నిబంధనలకు అనుగుణంగా ఫాకల్టీని నియమించామన్నారు. అన్ని హాస్పిటల్స్‌లో కలిపి 2500లకు పైగా దయాగ్నస్టిక్స్ యంత్రాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఈ యంత్రాల మెయింటనన్స్, రిపేర్లకు స్పెషల్ సెల్స్ ఏర్పాటు చేశామన్నారు. అవసరాన్ని బట్టి అవసరమైన చోట ఎంఆర్ఐ స్కానింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. యంత్రాలు నడిపేందుకు అవసరమైన హెచ్ఆర్‌ను కూడా రిక్రూట్ చేస్తామన్నారు. కేన్సర్ స్క్రీనింగ్ కోసం మొబైల్ స్క్రీనింగ్ సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి వెల్లడించారు. అలాగే, రీజనల్ కేన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామని ఆయన వెల్లడించారు.
ప్రభుత్వ హాస్పిటళ్లకు ప్రజలే యజమానులు అని మంత్రి వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌తో పాటు, జిల్లాల్లోనూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడానికి



ప్రయత్నిస్తున్నామన్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే హైదరాబాద్‌లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న కొంతమంది సీనియర్ డాక్టర్లను జిల్లాలకు ట్రాన్స్ ఫర్ చేశామన్నారు. రాబోయే రోజుల్లో 90 శాతం ట్రీట్‌మెంట్ జిల్లాల్లోనే అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనరసింహ మండలిలో తెలిపారు.

# తొలిసారి ఖోఖో ప్రపంచ కప్

## జనవరి 13 నుండి 19 వరకూ భారత్‌లో మ్యాచ్‌లు

## పాల్గొంటున్న 24 దేశాల పురుష, మహిళ జట్లు



**ఢిల్లీ:** తొలిసారిగా ఖోఖో ప్రపంచ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్ వేదిక జరగబోతున్న ఈ ఖోఖో ప్రపంచ లీగ్ పోటీలు జరగనున్నాయి. వచ్చే నెలలో జరిగే ప్రప్రథమ ఖో ఖో ప్రపంచ కప్ షెడ్యూలును ఖరారు చేశారు. జనవరి 13వ తేదీ నుండి 19వ తేదీ వరకూ జరగనున్నాయి. ఇందులో భాగంగా 13 నుంచి 16వ తేదీవరకు లీగ్ దశ మ్యాచ్లు జరుగుతాయి. 17వ తేదీన నాలుగు క్వార్టర్ ఫైనల్స్ పోటీలు నిర్వహిస్తారు. మరుసటి రోజే అంటే 18వ తేదీన సెమీఫైనల్స్, ఇరు విభాగాల్లో 19న జరిగే ఫైనల్స్‌తో ఈ ఖోఖో టోర్నీ ముగియనుంది. ఈ పోటీల్లో 24 దేశాలకు చెందిన మహిళ, పురుష జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 21 పురుషుల జట్లు, 20 మహిళా జట్లు బరిలోకి దిగుతాయి. భారత్ ఆతిథ్యమిచ్చే ఈ గ్రామీణ క్రీడ మెగా ఈవెంట్లో పురుషుల విభాగంలో చిరకాల ప్రత్యర్థుల మధ్య జనవరి 13న జరిగే తొలి మ్యాచ్‌లో ప్రపంచ కప్పు తెరలేవ నుంది. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య జరిగేపోటీకి ముందుగా అట్టహాసంగా ప్రారంబోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంతో పాటు, గ్రేటర్ నోయిడాలోని ఇండోర్ స్టేడియంలో మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఈ టోర్నీ కోసం జవహర్‌లాల్ స్టేడియంలో ప్రస్తుతం భారత పురుషులు, మహిళా జట్ల ప్రాబబుల్స్‌కు శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఇందులో నుండి తుది జట్లను త్వరలోనే ప్రకప్రటిస్తామని భారత ఖోఖో సమాఖ్య (కేకేఎఫ్ఐ) అధ్యక్షుడు సుధాన్షు మిట్టల్ చెప్పారు. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ ఈ మెగా ఈవెంట్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్య వహరిస్తున్నట్లు చెప్పారు. ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్ నిర్వహణ నిమిత్తం 615 మంది ప్లేయర్లు, 125 మంది సహాయ సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.




## టి20 సిరీస్ బంగ్లా సొంతం

### వెస్టిండీస్‌పై 2-0 ఆధిక్యం

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను బంగ్లాదేశ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 20 పరుగుల తేడాతో కైవసం చేసుకుంది. రెండో టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 129 పరుగులు చేసింది. బంగ్లా ఇన్నింగ్స్‌లో షమీమ్ హుస్సేన్ (17 బంతుల్లో 35 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. షమీమ్ మెరుపు ఇన్నింగ్స్ ఆడకపోయుంటే బంగ్లాదేశ్ ఈ మాత్రం స్కోరైనా చేయలేకపోయేది. మెహిదీ హసన్ మిరాజ్ 26 పరుగులు, జాకిర్ అలీ 21 పరుగులు, మహిదీ హసన్ 11 పరుగులు, స్యా సర్కార్




11 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు విండీస్ బౌలర్లలో మోటీ 2 వికెట్లు, అకీల్ హోసేన్, రోస్టన్ ఛేజ్, అల్జరీ జోసెఫ్, ఓబెడ్ మెక్‌కాయ్ తలో వికెట్‌ను పడగొట్టారు. ఇక 130 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిం డీస్, బంగ్లాదేశ్ బౌలర్లు మూకుమ్మడిగా రాణించడంతో 18.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది. తస్కిన్ అహ్మద్ 3 వికెట్లు, మెహిదిహసన్, తంజిమ్ హసన్ సకీబ్, రిషద్ హుసేన్‌తలో 2 వికెట్లు, హసన్ మహమూద్ ఓ వికెట్ తీసి విండీస్ను దెబ్బకొట్టారు. కాగా విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (32), అకీల్ హుసేన్ (31), జాన్సన్ ఛార్లెస్ (14) మాత్రమే త్ర రెండంకెల స్కోర్లు చేశారు. బంగ్లాదేశ్‌కు వెస్టిండీస్‌తో ఆరేళ్ల తర్వాత తొలి సిరీస్ విజయం ఇది. బంగ్లాదేశ్ చివరిసారి 2018లో వెస్టిండీస్‌పై టీ20 సిరీస్ విక్టరీ సాధించింది. బంగ్లాదేశ్ వెస్టిండీస్‌ను వారి సొంత గడ్డపై చిత్తు చేయడం విశేషం.

# దిగ్గజాలు గుడ్ బై



## భారత్ క్రికెటర్ల షాకింగ్

## రోహిత్, కోహ్లీ, జడేజాల రిటైర్మెంట్

**ఢిల్లీ:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వంటి దిగ్గజాలు ఈ ఏడాది టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర క్రికెటర్లు 2024లో తమ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికారు. విరాట్, రోహిత్, జడేజా మినహా మిగతా క్రికెటర్లందరూ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ తన టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు విరామం ఇచ్చాడు. భారత్‌ను టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపిన రోహిత్ టెస్టు, వన్డే క్రికెట్‌లో కొనసాగుతున్నాడు. 159 టీ20 మ్యాచ్‌లు ఆడి 4231 పరుగులు చేశాడు. ఇక రోహిత్‌తో పాటు, విరాట్ కోహ్లి టీ20 ప్రపంచ కప్ గెలిచిన వెంటనే రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను టీ20 ఇంటర్నేషనల్ నుంచి మాత్రమే రిటైరయ్యాడు. కోహ్లీ ఇప్పటికీ టెస్ట్, వన్డే క్రికెట్ ఆడుతున్నాడు. అతడు 125 టీ20 మ్యాచుల్లో 4188 పరుగులు చేశాడు. రోహిత్, విరాట్‌ల జాబితాలో భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా చేరాడు. జడేజా టీ20 ప్రపంచ ఛాంపియన్ అయిన తర్వాత టీ20 అంతర్జాతీయ క్రికెట్ నుంచి కూడా రిటైర్ అయ్యాడు. అయితే టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్ ప్రకటించలేదు. జడేజా భారత్ తరపున 74 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే భారత్ తరపున 9 టీ20లు, 73 వన్డేలు ఆడిన కేదార్ జాదవ్ ఈ ఏడాది జూన్‌లో రిటైర్మెంట్ ప్రకటించాడు. సోషల్ మీడియా ద్వారా అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిం చాడు. భారత్ తరపున మూడు వన్డేలు, మూడు టీ20 ఇంటర్నే షనల్ మ్యాచ్‌లు ఆడిన సిద్ధార్థ్ కౌల్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. నవంబర్ 28న అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెం ట్ ప్రకటించిన సిద్ధార్థ్ ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పనిచేస్తున్నాడు. 2011లో భారత్ తరపున టెస్టుల్లో అరంగేట్రం చేసిన వరుణ్ ఆరోన్ ఫిబ్రవరి 2024లో రెడ్ బాల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను తన సోషల్ మీడియా పోస్ట్‌లో నేను 2008 నుంచి రెడ్ బాల్ క్రికెట్ ఆడుతున్నాను. నేను వేగంగా బౌలింగ్ చేయడం వల్ల చాలా గాయాలయ్యాయి. ఈ ఫార్మాట్‌లో వేగంగా బౌలింగ్ చేయడానికి నా శరీరం నన్ను అనుమతించదని ఇప్పుడు నేను అర్థం చేసుకున్నాను. అందుకే, నేను క్రికెట్‌కు దూరం గా ఉండాలని నిర్ణయించుకున్నాను అని వెల్లడించాడు. బ్యాటింగ్ తోనే కాకుండా వికెట్ కీపింగ్‌తోనూ అభిమానుల మనసు గెలుచు కున్న దినేష్ కార్తీక్, ఈ ఏడాది జూన్ 1న తన 39వ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. కార్తీక్ కూడా ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతను ఇప్పుడు వ్యాఖ్యతగా కనిపిస్తున్నాడు. భారత్ తరపున టెస్టులు, వన్డేలు ఆడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ వృద్ధిమాన్ సాహా కూడా ఈ ఏడాది క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్ల నుంచి రిటైర్మెంట్ ప్రకటించాడు. నవం బర్ 2024లో తాను క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు చెప్పాడు. అతను 40 టెస్టులు, 9 వన్డేలు ఆడాడు. కాగా ఐపీఎల్‌లో 93 మ్యాచ్‌లు ఆడిన సౌరభ్ తివారీ.. టీమిండియా తరపున 3 వన్డేలు ఆడాడు. సౌరభ్ ఈ ఏడాది ప్రారంభంలో తన అంతర్జాతీయ క్రికెట్‌కు స్వస్తి పలికాడు. ప్రస్తుతం లంక టీ10 సూపర్ లీగ్‌లో నువారా ఎలియా కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. భారత స్టార్ క్రికెటర్ శిఖర్ ధావన్ ఈ ఏడాది ఆగస్టులో క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అతను అంతర్జాతీయ, దేశీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ధావన్ భారత్ తరపున 167 వన్డేలు, 34 టెస్టులు, 18 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు ఆడాడు.




## కబడ్డీ లీగ్‌లో ప్లే ఆఫ్స్‌కు యూపీ, పట్నా

**ఢిల్లీ:** ప్రొకబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో యూపీ యోధాస్, పట్నా పైరేట్స్ జట్లు ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లాయి. లీగ్‌లో భాగంగా పుణేలో జరుగుతున్న మ్యాచ్‌ల్లో పట్నా పైరేట్స్ 41-37 పాయింట్ల తేడాతో తెలుగు టైటాన్స్‌పై విజయం సాధించింది. తద్వారా 20 మ్యాచ్లో 13 విజయాలు, 6 పరాజయాలు, ఒక టైతో 73 పాయింట్లు ఖాతాలో వేసుకున్న పైరేట్స్ పట్టికలో రెండో స్థానానికి చేరింది. మరోవైపు 21 మ్యాచ్‌ల్లో 11 విజయాలు, 10 పరాజయాలతో 61 పాయింట్లతో ఉన్న తెలుగు టైటాన్స్ పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. కీలక పోరులో పట్నా పైరేట్స్ తరపున దేవాంక్ 14 పాయింట్లతో విజృంభించగా, దీపక్, అంకిత్ చెరో ఆరు పాయింట్లతో అతడికి అండగా నిలిచారు. మరోవైపు ఇతర జట్ల ఫలితాల ఆధారంగా యూపీ యోధాస్ కూడా ప్లే ఆఫ్స్‌లోకి అడుగు పెట్టింది. యోధాస్ బరిలోకి దిగకపోయినా, లీగ్‌లో 20 మ్యాచ్‌లు ఆడి 11 విజయాలు, 6 పరాజయాలు, 3 టైలతో 69 పాయింట్లు ఖాతాలో వేసుకొనిపట్టికలో నాలుగో స్థానానికి చేరిప్లే ఆఫ్స్ బెర్తు ఖరారుచేసుకుంది. కాగా మరో మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ జట్టు 31 పాయింట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తలైవాస్ 60-29 పాయింట్ల తేడాతో బెంగాల్ వారియర్స్‌ను మట్టికరిపించింది. తలైవాస్ తరఫున మోయిన్, హిమాన్షు చెరో 13 పాయింట్లతో చెలరేగారు. ఈ ఇద్దరూ సూపర్ రెయిడ్లతో విజృంభించడంతో తలైవాస్ ఏకపక్ష విజయం సాధించింది.



## తొలి వన్డేలో పాక్ బోణీ

### దక్షిణాఫ్రికాపై 3 వికెట్ల తేడాతో విజయం

**ఢిల్లీ:** తొలి వన్డే దక్షిణాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో పాకిస్థాన్ బోణీ కొట్టింది. పార్ల్‌లో జరిగిన తొలి వన్డేలో పాకిస్థాన్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. సఫారీలు నిర్దేశించిన 240 పరుగుల లక్ష్యఛేదనలో పాక్ 49.3 ఓవర్లలో 2427 స్కోరు చేసింది. మొదట దక్షిణాఫ్రికా 9 వికెట్లకు 239 పరుగులు చేసింది. క్లాసెన్ 86 పరుగులతో అర్థ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలువగా, స్పిన్నర్లు సల్మాన్ అఘా (4/32), అబ్రార్ అహ్మద్ (2/32) ఆ జట్టును దెబ్బ కొట్టారు. అనంతరం ఓపెనర్ సయిమ్ ఆయూబ్ (109; 119 బతుల్లో 10 4, 3 6) శతకానికి, సల్మాన్ అఘా (82 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ తోడవడంతో లక్ష్యాన్ని పాక్ 49.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి ఛేదించింది. సఫారీ బౌలర్లలో బార్ట్మన్ (2/37), రబాడ (2/48) రాణించారు.

# జీవితకాల కనిష్టానికి రూపాయి



**ముంబై, డిసెంబరు 19:** మన దేశ కరెన్సీ రూపాయి విలువ భారీగా పడిపోయింది. అమెరికా డాలరుతో పోలిస్తే రూపాయి విలువ 85 స్థాయిని దాటింది. ఈ మార్కును దాటడం ఇదే తొలిసా కావడం విశేషం. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించినప్పటికీ, 2025లో వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తామని పేర్కొనడం మన రూపాయితో పాటు, వర్ధమాన దేశాల కరెన్సీలపై ఒత్తిడి పెంచింది. ఈ క్రమంలోనే బుధవారం నాటికి 84.94గా ఉన్న రూపాయి మారకం విలువ గురువారం 85.06 వద్ద ఆల్‌టైమ్ కనిష్ట స్థాయికి చేరింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, దేశీయ పరిమాణాల కారణంగా గత కొంతకాలంగా రూపాయి ఒత్తిడిని ఎదుర్కొంటోంది. దేశీయంగా వృద్ధి నెమ్మదించడం, వాణిజ్య లోటు పెరగడం, దేశీయంగా పెట్టుబడులు సన్నగిల్లడం వంటి కారణాలతో రూపాయి విలువ క్షీణించింది. అదే సమయంలో అమెరికా డాలరు మరింత బలపడడం, అక్కడ బాండ్ రాబడులు పెరగడం కూడా మరో కారణం. తాజాగా వడ్డీ రేట్ల కోత విషయంలో దూకుడు ఉండకపోవచ్చన్న ఫెడ్ చీఫ్ జెరోమ్ పావెల్ వ్యాఖ్యలు రూపాయి విలువ పతనానికి దారితీసింది. రూపాయితో పాటు కొరియన్ వోన్, మలేసియన్ రిగింట్స్, ఇండోనేషియా రూపాయి విలువలు కూడా స్వల్పంగా పతనమయ్యాయి. రూపాయి విలువ పతనమైతే ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదం డ్రులపై భారత పడుతుంది. ఇక్కడి నుంచి నగదును డాలర్లలోకి మారిస్తే, మరిన్ని ఎక్కువ రూపాయలు వెచ్చిం చాల్సి ఉంటుంది. మనం దిగుమతి చేసుకునే చమురుకు కూడా డాలర్ల లోనే చెల్లింపులు చేస్తుంటాం. దీనివల్ల ఖజానాపై భారం పడుతుంది. అయితే దేశీయ ఐటి, ఫార్మా కంపెనీలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తుంటాయి. వాటికి డాలర్లలో చెల్లింపులు జరుగుతుంటాయి. తద్వారా రూపాయి విలువ పతనంతో ఆ కంపెనీలకు లాభం చేకూరుతుంది.

## ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై,డిసెంబరు 19:** ఇన్వెంటరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. వాస్తవానికి ఈ కంపెనీని ప్రముఖ ఇన్వెస్టర్ రేఖాఝున్‌ఝున్ వాలా నేతృత్వంలో నిర్వహించ బడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గురువారం మెయిన్ కేటగిరీలో వచ్చిన కంపెనీ షేర్లు ఎన్ఎస్ఈలో ఇష్యూ ధర కంటే 43 శాతం ప్రీమియం ధర రూ.1,900 వద్ద జాబితాను నమోదు చేయగా, బీఎస్ఈలో స్టాక్ 39.65శాతం ప్రీమియం రేటు రూ.1,856 వద్ద ప్రయాణాన్ని మొదలుపెట్టాయి. ఇష్యూ పెట్టుబడిదారుల నుంచి భారీగా డిమాండ్ చూడటంతో మొత్తంగా 52.68 రెట్లు బిడ్స్ అందుకుంది. ప్రధానంగా క్వాలిఫైడ్ ఇన్వె స్టర్ల కేటగిరీ అత్యధికంగా 80.64 రెట్లు సబ్ స్క్రిప్షన్ అందుకుంది. మెయిన్ కేటగిరీలో వస్తున్న ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.2,497.92 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో వచ్చింది. ఇక్కడ గమనించా ల్సిన విషయం ఏమిటంటే ఇది పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ కింద వస్తున్న ఐపీవో కింద కంపెనీ 1.88 కోట్ల ఈక్విటీ షేర్లు ఓఎఫ్ఎస్ సేల్ కోసం ఉంచింది. సాధారణ ఇన్వెస్టర్ల కోసం కంపెనీ ఐపీవో డిసెం బర్ 12 నుంచి డిసెంబర్ 16 వరకు అందుబాటులో ఉంచబడింది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపీవో షేర్ ప్రైస్‌బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.1265-1329 మధ్య ప్రకటించింది. అలాగే కనీస పెట్టుబడి కోసం లాట్ పరిమాణాన్ని 11 షేర్లుగా ఉంచింది. దీని వల్ల రిటైల్ పెట్టుబడి దారులు ఐపీవోలో పాల్గొనటానికి కనీసం రూ.14,619 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. ఇదేక్రమంలో కంపెనీ రిటైల్‌ఇన్వెస్టర్ల కేటగిరీకి 10శాతం, నాన్ ఇన్స్టిట్యూష నల్ ఇన్వెస్టర్లకు 15శాతం కేటాయించగా, మిగిలిన వాటా లను క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోసం రిజర్వు చేసింది. ఇక కంపెనీ ప్రమోటర్ల విషయానికి వస్తే, సచిన్ గుప్తా, రేఖా ఝున్ ఝున్ వాలా, ఆర్యమాన్ ఝున్ ఝున్ వాలా ట్రస్ట్, ఆర్యవీర్ ఝున్ ఝున్ వాలా ట్రస్ట్, నిషా ఝున్ ఝున్ వాలా ట్రస్ట్ కంపెనీకి ప్రమోటర్లుగా ఉన్నారు. 2006లో స్థాపించబడిన కంపెనీ హెల్త్ కేర్ రంగంలోని సంస్థలకు అడ్మినిస్ట్రేషన్ వర్క్ నిర్వహణ సేవలను అందిస్తోంది.







## ఎస్ఎంఇ ఐపిఒ రూల్స్ మరింత కఠినం

**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐపీవోల కోలాహలం నిరంతరాయంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధానంగా ఎస్ఎమ్ఇ ఐపీవోల కోలాహలం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ క్రమంలోనే మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి వీటి ఐపీవోల విషయంలో ఆంక్షల ను మరింత కఠినతరం చేస్తూ పెట్టుబడిదారుల సంరక్షణకు అధిక ప్రాధాన్యత అందిస్తోంది. గతంలోనూ ఎస్ఎమ్ఈఐపీవోలతో అప్ర మత్తంగా ఉండాలని సెబి ఇన్వెస్టర్లను అలర్ట్ చేసిన సంగతి తెలిసిందే. కొన్ని రోజులుగా మార్కెట్లో జాబితాకివస్తున్న ఎస్ఎమ్ఈ ఐపీవోలు ఇన్వెస్టర్లకు తొలిరోజునే భారీ లాభాలను ఆర్జించిపెడుతున్న సంగతితెలిసిందే. అయితే ఈ కేటగిరీ ఐపీవోలు అధిక వాల్యుయేషన్లను కలిగి ఉంటున్నాయని కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇలాంటిసందర్భంలో మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి ఎస్ఎమ్ఇ ఐపీవోలకోసం నియంత్రణఫ్రేమ్‌వర్క్‌ను కఠినతరం చేసింది. ప్రధానంగా ప్రమోటర్ సంస్థలకు రుణాల తిరిగి చెల్లించడానికి కంపెనీలు నిధులను ఐపీవోల ద్వారా సమీకరించకుండా నిరోధించేటప్పుడు గత మూడేళ్లలో కనీసం రెండు సంవ త్సరాల్లో నిర్వ హణ లాభాలను కలిగి ఉన్నసంస్థలను మాత్రమే అనుమతి ఇవ్వాలని తాజాగా నిబంధనల్లో మార్పులు చేసింది. ప్రస్తుతంతెస్తున్న మార్పులు ఎస్ఎమ్ఈ ఇష్యూల కోసం ఫ్రేమ్‌వర్క్‌ను బలోపేతం చేయటంతో పాటు మంచి ట్రాక్ రికార్డు కలిగిన స్మాల్‌అండ్ మీడియం స్కేల్ కంపెనీలు ప్రజల నుంచి వ్యాపారానికి అవసరమైన నిధులను సమీకరించుకుని స్టాక్‌మార్కెట్లో జాబితా కావటానికి అవకాశం కల్పించనుంది. తద్వారా పెట్టుబడిదారుల ప్రయోజనాలను పరిరక్షించాలని సెబి యోచిస్తోంది. ఇదే క్రమంలో తాజాగా తెచ్చిన ఎస్ఎమ్ఈల లాభదాయకత నిబంధనలను పరిశీలిస్తే, కంపెనీల నిర్వహణ లాభం ఐపీవో ముసాయిదా దరఖాస్తుకు ముందు మూడు ఆర్థిక సంవత్సరాల్లో కనీసం రెండింటిలో రూ.కోటి కలిగి ఉండాలని సెబి వెల్లడించింది. ఇదే క్రమంలో కొత్త రూల్స్ ప్రకారం ఇకపై ఎస్ఎమ్ఈలు తమ ఐపీవోలో ఆఫర్ ఫర్ సేల్ కింద మెత్తం ఇష్యూలో కేవలం 20 శాతం వరకు మాత్రమే డబ్బును రైజ్ చేయటానికి వీలు కల్పించబడింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.